VISALANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

విజయవాడ] 31-12-1963 • మంగళవారం [సంపుటి 13 సంచిక 274

*** 6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నం. [illegible]

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

చైనా పర్యటనకు మొరాకో రాజు సమ్మతి

రాబత్ డిసెంబరు 30

చైనా రావలసినదిగా చౌ-ఎన్-లై అహ్వానాన్ని మొరాకో రాజు హస్సేన్ అంగీకరించారని నేడు ఇక్కడ వెల్లడి అయింది

మొరాకోలో చౌ-ఎన్-లై మూడురోజుల పర్యటన సమాప్తమయింది. కాసాబ్లాంకా ప్యాక్టరీలను రేపు ఆయన చూస్తారు

మొరాకో రాజు చైనా ఎప్పుడు వెళ్ళేది తేదీ ఇంకా నిర్ణయించలేదు.

మానుకోట తాలూకా గొల్లగూడెంలో పోలీసుల దౌర్జన్యాలు; దుష్కృత్యాలు

గ్రామ జీవితం స్తంభించిపోయిన దుస్థితి

మానుకోట, డిసెంబరు 30

కాంగ్రెసువాదుల ఉత్సాహ, ప్రోత్సాహాలతో మానుకోట తాలూకాలోని గొల్లగూడెం గ్రామంలో పోలీసులు సాగిస్తున్న దుశ్చర్యలకు గ్రామ జీవితం స్తంభించి పోయినట్లు ఆందోళనకరమయిన వార్తలు వస్తున్నాయి

మానుకోట తాలూకా గొల్లగూడెంలో కాంగ్రెసుమహా ప్రేరేపణమీద బరు నెలల నుండి పోలీసు (రిజర్వు) క్యాంపు ఉంటోంది. పోలీసుల దుశ్చర్యలు రజాకారు రోజుల చర్యలను తెస్తున్నవి కొన్ని ఘటుక చర్యలు మాత్రమే తెలుపుతున్నాం

15 రోజుల క్రింద పంచాయితి అధ్యక్షుడైన శ్రీ ఏలూరు వీరయ్య బజారునపోతుంటే క్యాంపుకు తీసుకెళ్లి దెబ్బలు కొట్టారు.

ఇండ్లలో తొరబడి దాడులూ రజాకులచేత ఇతర వృత్తులవారిచేత వెట్టి చేయించుకొనుచున్నారు.

వ్యవసాయపనులకుపోవు. రైతు కూలీలను నిష్కారణంగా కొడుతున్నారు

చేదొడ్డ జనవయ్య అనేవాడు పరిశుప్పు కూడుటకు పోతుంటే ఎట్టుకొని రాత్రిపూట క్యాంపులోనికి కొట్టారు. క్యాంపులో పెట్టిన వారిచేత బస్కీలు తీయించుచున్నారు ముష్టితో జేంపై రాయించుచున్నారు.

పోయి సత్యం అనే పిల్లగాడు ఎద్దు సుకోలుకొనిపోతుంటె క్యాంపుకు తీసికెళ్ళి పడేసి కొట్టారు.

వసుపులేటి లింగయ్య, మేదర మెట్ల పుల్లయ్య అనేవాడు కాపలాతుపోతుంటే తీసికెళ్ళి తన్నారు

మన్నె లింగయ్యను కొట్టారు.

ఇండ్లలో తొరబడి స్త్రీలనుకూడా హింసిస్తూ [illegible] క్యాంపులో వెట్టిచేయించుకొంటున్నారు

కుమ్మరి కన్నయ్య అనే 70 సంవత్సరముల ముదుసలిని పోలీసులు తుపాకి మడమతో దాడి మోదితే ఆయన మందంపై దాపులబుక్కల్లో పున్నారు.

27-12-63 తేదీ రాత్రి పోటు వాస్కరయ్య తోపవెంట పోతుంటే ఉత్త పుణ్యానికి పట్టుకొని కొట్టారు

28-12-63 తేదీ రాత్రి సమ్మయ్య జనేశారు. ముగురు కానిస్టేబుల్సు రజాకుల ఇండ్లలో తొరబడ్డారు. పగవారు ఇండ్లలో లేరు. పప్పులేటి సీతమ్మ అక్కమ్మ కొనల్య అనేవారిని బలాత్కరించబూనుకొన్నారు. ఆ సందర్భలో ఏలూరుదాసు కోదయ్య ఇదెమిటని వారిస్తే అతన్నికొట్టారు మర్నాడు దసవయ్యను కొట్టి పైగా కేసు కూడా పెట్టారు దోర్నకల్ కాంగ్రెసు నాయకుడైన గంధి సత్యం బంపాటు దేవయ్యను నాయకత్వం విలుపుటకు కాంగ్రెస్‌వారి పక్షాన ఈక్యాంపు పెట్టామనీ, ప్రజల్ని లొంగదీయుటకుఏమయినా చేస్తామని చెప్పుచున్నారు.

వ్యవసాయ పనులలో ప్రతిష్టంభన ఏర్పడినది

గ్రామమంతా భీతత్వంగా ఉంది

ఈమధ్య గొల్లగూడెం స్థానిక కాంగ్రెసు జాయకులు నున్నా లచ్చయ్య, బొజ్జా వీరయ్య అనేవారు ఎంచాయతీ అధ్యక్షులైన ఏలూరి వీరయ్య గడ్డివాములు తగులపెట్టగా రుజువై 27-12-63 తేదీన మానుకోట కోర్టులో 6నెలలు శిక్షపడింది

ఇసంపల్లిలో లూటీ: దోపిడి

అమ్మిన భూమిని లాక్కునేందుకు ప్రయత్నం

మానుకోట, డిసెంబరు 28

మానుకోట తాలూకాలోని ఇసంపల్లి మానుకోట తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని జమీందారీ గ్రామం. ఆయన దామరుగు శ్రీనివాసరావు అనే రైతుకు 6 సంవత్సరముల క్రిందట సుమారు 40 వేల రూపాయలకు భూమి అమ్మారు తెలంగాణా అంతటా జరిగినట్లుగానే సాదాకాగితాలపై చిత్రదస్తావేజులు జరిగినవి

ఈ 6 సంవత్సరములనుండి శ్రీనివాసరావు ఆ భూమి అనుభవించుచున్నారు ఎంతో పెట్టుబడిపెట్టి అభివృద్ధి చేశారు. ఆయన జీవితాధారమే దీనిపైవున్నది.

సాదా కాగితాలపై వ్రాసుకున్ని భూములకు రిజిస్టరు ఫీజు తీసుకొని పట్టాలు చేయుటకు గెజెటులో బిల్లు ప్రకటించబడింది అమ్మినభూమి కాజేయుదురుద్దేశ్యంతో తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారెడ్డి జితేంద్రరెడ్డి ఆయనఅన్న శ్రీరామరెడ్డి (ఈయన ఇల్లందు తాలూకాలో గాదె పాడు కౌలుదార్ల వేదభళ్ళకై ఎంతో ప్రాంపాకాండ సాగించిన వాడు) కలిసి కుట్ర చేశారు ఏప్రానెవం పెట్టి 15-1-63 తేదీన శ్రీనివాసరావు ఇంటికి పోలీసులు ఎమారు 20 పుట్ల ధాన్యం లూటీ చేయించారు. మిరపతోట మేపించినారనంచేశారు. గడ్డివాములు లూటీ చేశారు. కంచెలు మేపించారు. సుమారు 10 వేల రూపాయల ఆస్తి లూటీ చేశారు లోగడ తాము అమ్మిన 40 వేల రూపాయల భూమిని తిరిగి ఇంకొకరికి అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు

ఈజితేందర్ రెడ్డిగారి బావ వరంగల్‌జిల్లా యస్ పి గా వుండటంవల్ల ఈయన దీమాగా ఎస్టేటైనా తలపులుబుల్నాయి అధికార హోదాలో యస్ పి. సహాయ సహకారాలు కూడా పుంటున్నవి ప్రజలలో విపరీత ఆందోళన ఏర్పడింది

శ్రీమతి ఇందిర స్వదేశాగమనం

బొంబాయి డిశంబరు 30

ఆఫ్రికా దేశాలలో మూడు వారాలపాటు పర్యటించిన శ్రీమతి ఇందిరా గాంధీ విదేశాంగ శాఖ ఉపమంత్రి దినేష్ సింగ్ నేడు భారతదేశం చేరుకున్నారు

జాంజిబార్, కిన్యా స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరైన వీరిరువురు అనేక ఆఫ్రికా దేశాలలో పర్యటించారు

కాంకార్డ్ విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరపాత్రికేయులతోముచ్చటిస్తూ మహత్తరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలనే కోరిక పట్టుదల ఆఫ్రికా దేశాలలో వ్యక్తమౌతూ వుందని భారతదేశంపట్ల వారు స్నేహభావాన్ని కలిగి ఉన్నారని తెలియజేసింది.

కీన్యా ప్రధాని కుమార్తె భారత్ రాక

న్యూఢిల్లీ డిసెంబరు 30

కీన్యాప్రధాని జోమో కెన్యాట్టా కుమార్తె కుమారి మార్గరెట్ కెన్యాట్టా నేడు ఇక్కడికి చేరింది. ఈమె ఇక్కడ జరిగే అఖిలభారత మహిళా సభకు హాజరౌతూ వుంది

ఈ మహాసభ ముగిసిన తదుపరి అమె భారతదేశంలో రెండువారాలు పర్యటిస్తుంది.

విమానాశ్రయంలో ఈమెకు అనేక సంస్థల తరపున ఘనస్వాగత మిచ్చారు అనేక మంది పార్లమెంటు సభ్యులు శ్రీమతి ఇందిరా గాంధి అమెకు పుష్పమాలలతో అలంకరించారు

సైప్రస్‌లో శాంతి స్థాపనకు శాండిస్ పథకం

నికోషియా డిసెంబరు 30

కామన్‌వెల్తు వ్యవహారాలమంత్రి డంకన్ శాండిస్ అధ్యక్షతన సైప్రస్‌లోని గ్రీక్ టర్కీ జాతీయుల ప్రతినిధులు సమావేశమై శాంతిపునర్ధరణకై చర్చలు జరిపారు

7 సూత్రాల 'శాంతి' పథకాన్ని తాను ఈ సమావేశంలో ఏర్పడిన కమిటీముందు పెట్టినట్టు శాండిస్ పత్రికా విలేకరులకు తెలియజేశారు

శాండిస్ శాంతి పథకంలోని అంశాలు

నికోషియాలో గ్రీకు టర్కీవారి ఉభయుల ప్రాంతాలలో బ్రిటిష్ గస్తీ సైనికులు తిరిగేందుకు పూర్తి స్వేచ్ఛ ఉండాలి

దనిపోయిన టర్కీవారిని తొలగించేందుకు సన్నాహాలు జరగాలి

ఉభయ పక్షాల కైదీలను విడుదల చేయాలి

ఉభయ పక్షాల ప్రతినిధులు ఈ ప్రతిపాదనలను సాధ్యమయినంత త్వరలో చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారని శాండిస్ అన్నారు

నల్లగొండ జిల్లాలో 3500 సత్యాగ్రహులు

జిల్లా కమ్యూనిస్టుసమితి నిర్ణయం

నల్లగొండ డిసెంబరు 30

నల్లగొండజిల్లాలో అదనపుపిస్తు వ్యతిరేక సత్యాగ్రహంలో 3500 మంది సత్యాగ్రహులు పాల్గొనవలెనని జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది

నల్లగొండజిల్లా సమితి సమావేశం ఈ నెల 23 24 25 తేదీలలో జిల్లా కార్యాలయములో జరిగింది శ్రీయుతులు దిగి సత్తిరెడ్డి నారాయణరావు రాఘవరెడ్డిగార్లతో కూడిన అధ్యక్షవర్గం సమావేశాన్ని నిర్వహించింది. అదనపు భూమి శిస్తు చట్టం రద్దు, బంజరుభూముల పంపకసమస్యపై జిల్లాలోని అన్ని బ్లాకులందు 3500 మంది సత్యాగ్రహంలో పాల్గొనడానికి జిల్లా సమితి నిర్ణయించింది ఒక్క దేవరకొండ తాలూకానుండి 1000 మంది, తుపనగిరి రామన్నపేట నల్లగొండ సూర్యాపేటతాలూకాల నుండి 500 మంది చొప్పున హుజూరునగరం మిర్యాలగూడెం రెండు తాలూకాల నుండి మొత్తం 500 మంది సత్యాగ్రహం గావించుటకు జిల్లా సమితి నిర్ణయించింది

జనవరినుండి 1-15 తేదీల మధ్య జిల్లాలోని అన్ని బ్లాకులందుగల ముఖ్య కేంద్రాలందు బహిరంగ సభలు ఈ రోజు పంపుటకు జరుపుటకు సత్యాగ్రహుల పేర్లను నమోదు చేయించి ప్రమాణ పత్రాలపై సత్యాగ్రహంచేత సంతకాలు చేయించి సత్యాగ్రహుల లిస్టులు తయారు చేయవలెనని నిర్ణయాలు తీసుకోబడినవి

ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు ప్రదేశ్ సమితి గావించిన తీర్మానాలపై నివేదికను ఇచ్చారు

సత్వరనౌకాదళ విన్యాసాలను గర్హించుచూ సమాధాన తీర్మానాలు గావించబడింది.

తాడిపత్రి తాలూకాలో 30మందిసత్యాగ్రహులు

తాడిపత్రి డిసెంబరు 30

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకాలో 30 మంది సత్యాగ్రహులుగా తమ పేర్లను నమోదుచేయించారు

తాడిపత్రి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం చీమలవాగుపల్లెలో డిసెంబరు 23 న జరిగింది 40 మంది సభ్యులు, సానుభూతిపరులు హాజరైనారు ఈ సమావేశానికి కాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి కె అనివారాయణరెడ్డి ఎం ఎల్ ఏ హాజరైనారు

అదనపు శిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహ పోరాటావశ్యకతను ప్రజలను ఐక్యపరచి సమీకరించవలసిన అవసరాన్ని నాయకులు నొక్కిచెప్పారు.

యాడికి హైస్కూలులో విద్యార్థులపై జరిగిన దుర్ఘటనను గురించి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి వెంగమనాయుడు జోక్యం చేసుకొని విద్యార్థులకు సహాయపడినందుకు అభినందిస్తూ ఆయనపై తాడిపత్రి సమితి అధ్యక్షులు శ్రీ వి కె ఓబిరెడ్డి తలపెట్టిన హత్యాప్రయత్నాన్ని ఖండిస్తూ ఈసమావేశం తీర్మానించింది

ఈ సమావేశంలో పార్టీనిధికిగాను హాజరైన సభ్యులలో 17 మంది రు 540 లు వాగ్దానాలు చేసినారు. ఇందులో రు 150 లు నగదుగా వచ్చింది.

సత్యాగ్రహంలో పాల్గొనడానికి 30 మంది పార్టీ సభ్యులు తమ పేర్లనిచ్చారు

పూనా, డిసెంబరు 29

భారతీయ జాతీయ కాంగ్రెసుకు 1964 వ సంవత్సర అధ్యక్షులుగా ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన డా విశ్వేశ్వరప్రసాద్ నే ఎన్నుకున్నారు

కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన [illegible] ఎన్నికయ్యారు

కైరాన్‌పై బహిరంగ విచారణ

దాస్ కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబరు 30

పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తు సాగిస్తున్న దాస్ కమిషన్ యీ విషయంలో బహిరంగ విచారణ సాగిస్తుందని తెలియచేశారు.

ఈ విచారణలో ప్రజలలో ఉద్రిక్తతకలగడంగానీ ప్రజా వాతావరణంలో మార్పు రావడంగానీ సంభవించి కమిషన్ విచారణకు భంగం కలిగించే పక్షంలో తన నిర్ణయాన్ని గురించి పునరాలోచిస్తానని శ్రీ దాస్ తెలియజేశారు.

గుడివాడలో హోమియో వైద్యకళాశాల భవనాలు

శ్రీమతి సుశీలానయ్యర్‌చే ప్రారంభం

గుడివాడ డిసెంబరు 30

హోమియోపతిలో పోస్టుగ్రాడ్యుయేట్సు శిక్షణపొందితే మంచిదనీ ఆంధ్రప్రభుత్వం ఈ కోర్సును ప్రారంభిస్తే బాగుంటుందనీ కేంద్ర ఆరోగ్యశాఖమంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ నేటి ఉదయం ఇచ్చట హోమియోపతి వైద్యకళాశాలభవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు

ఈ ఉత్సవసభకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు యం. కుటుంబరావు అతిథులను పరిచయం చేశారు

కళాశాల కమిటీ అధ్యక్షులు రాష్ట్ర మద్య నిషేధశాఖామంత్రి శ్రీ యం ఆర్ అప్పారావు స్వాగతం చెప్పారు

కాంబోడియాపై సామ్రాజ్యవాదుల కుట్రలకు సిహనౌక్ తీవ్ర నిరసన: ఇదే కొనసాగితే తాను చైనాతో పొత్తుకై ప్రయత్నిస్తానని హెచ్చరిక

పొనోమెన్ డిసెంబరు 29

కాంబోడియా తాటస్థ్యానికి హామీ ఇవ్వాలన్న తన ప్రతిపాదనను నిరాకరిస్తే కొన్నిదేశాలతో ముఖ్యంగా ప్రజాచైనాతో పొత్తుకై కాంబోడియా సంప్రదింపులు జరుపుతుందని కాంబోడియా దేశాధిపతి సిహనౌక్ 16 వ జాతీయ కాంగ్రెసు ప్రారంభోపన్యాసం చేస్తూ అన్నారు

కాంబోడియా తాటస్థ్యానికి గ్యారంటీ లేని పక్షంలో ప్రస్తుత తటస్థ విధానాన్ని విడనాడటం మినహా మరొక గత్యంతరం లేదని ఆయన అన్నారు అప్పటికి కొన్ని దేశాలతో ముఖ్యంగా చైనాతో పొత్తుకై కాంబోడియా సంప్రదింపులు జరుపుతుందని అన్నారు

కాంబోడియా తటస్థ పథకాన్ని పశ్చిమ దేశాలు గౌరవిస్తున్నాయని, కాంబోడియాను ఆక్రమించాలనేదే వారి ఉద్దేశమని సిహనౌక్ అన్నారు

అమెరికా సహాయాన్ని కాంబోడియా నిరాకరించటం సామ్రాజ్యవాదులకు బాధపెట్టిని, ఆనిధిగా విచ్ఛిన్న కార్యకలాపాలను జరిపే అవకాశం సామ్రాజ్యవాదులకు లేకుండా పోయిందని ఆయన అన్నారు

అమెరికా సహాయం మత్తుమందులాంటిదని కాంబోడియా ప్రజలకు పరిపాలనకు మత్తెక్కించి దేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పురోగమనాన్ని ఆటంక పరచటమే వారి లక్ష్యమని సిహనౌక్ ఉద్ఘాటించాడు

ఆర్థికసహాయం ముసుగుక్రింద కాంబోడియా ప్రజలపైన పరతులను రుద్దటానికి కాంబోడియాను విచ్ఛిన్నం చేయటానికి ఎత్తిన దేశాలు నిరంతరం దుష్టనన్నాగాలను పన్నుతున్నారని ఆయన ఖండించాడు

నిజమైన స్వతంత్ర తటస్థదేశంగా ఉండాలనే కాంబోడియా కాంక్షిస్తుంది

దేశం అనేక చిక్కులను ఎదుర్కొంటున్నప్పటికీ [illegible] రించడం కాంబోడియాకు అత్యంతావశ్యకం అని ఆయనఅన్నారు

కాశ్మీర్ కాల్పులపై ప్రభుత్వ ప్రకటన

శ్రీనగర్ డిసెంబరు 29

కాశ్మీర్‌లో పోలీసు కాల్పులకు తావీతినిన సంఘటనలపై కాశ్మీర్ ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఈ ప్రకటనలో ఇలా వుంది

మహమ్మద్ ప్రవక్త కేశం మాయ మవడంతో దానిని గురించి దర్యాప్తు చేయడానికి పోలీసులు వెంటనే ఆ ప్రదేశానికి వెళ్ళి దర్యాప్తు సాగించారు ఈ పవిత్ర బోధాన్ని కనుగొనడం కోసం ప్రభుత్వ యంత్రాంగమంతా కేంద్రీకరిచిన బదిలీ ఈ దొంగతనాన్ని గురించి తెలుసుకున్న ప్రజలు దుఃఖితులై శాంతియుతంగా ప్రదర్శనలు ప్రార్థనలు జరిపారు

నిన్నటి దినం కాశ్మీర్ లోయలో అనేక ప్రాంతాల్లో ప్రదర్శనలు జరిగాయి కాశ్మీరులో జరిగిన ప్రదర్శనాలలో కొంతమంది స్వలాభపరులు ప్రవేశించి శాంతియుతంగా ప్రదర్శనలు చేస్తున్న ప్రజలలో హింసాయుత చర్యలను రెచ్చగొట్టారు.

వీరు కాశ్మీర్ రేడియో స్టేషన్ను ప్రభుత్వ భవనాలను జీవిత భీమా కంపెనీని పోలీసు స్టేషన్ను రెండు సినిమా హాళ్ళను రెసిడెన్సు రోడ్డులో హోటల్ భవనాలను తగులబెట్టారు దానిని ఆర్పడానికి వెళ్ళిన ఫైర్ ఇంజన్లను ఎక్కడికి అటకాయించారు. ఫైర్ ఇంజన్లను తగులబెట్టారు దీనివల్ల ప్రభుత్వ ఆస్తికి ప్రయివేటు ఆస్తికి కూడ విపరీతమైన నష్టం వాటిల్లింది

పోలీసు స్టేషనులోఉన్న పోలీసులను తగలబడుతున్న భవనంనుండి బయటికి రానీయకుండా వీరు అటకాయించి వారిని సజీవదహనం చేసేందుకు ప్రయత్నించారు వీరిని చెదిరిపోవలసినదిగా పోలీసులు హెచ్చరించినప్పటికీ ప్రజలు రాళ్ళు విసరడం పాగించారు గత్యంతరం లేక పోలీసులు ఆత్మరక్షణకు కాల్పులు సాగించారు. తరువాత వీరు రేడియోస్టేషన్‌పై పునాళ్ళి దానిని తగులబెట్టడానికి ప్రయత్నించారు సమయానికి పోలీసులువచ్చి ఈ ఎత్తుకు అడుపూ పెట్టగలిగారు

బర్మ బోధాలూ త్వరలోనే విజయ మొందుతాయి

యావత్ ప్రపంచంలోని కష్టజీవుల ప్రమోజనాలతో ఆఫ్రికా ఆసియా దక్షిణ అమెరికాలలో కూలనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల ప్రమోజనాలు బాతిక్కంగా మేళవించాయి

"కూలనంగా స్వాతంత్ర్యం పొందినదేశాలు మొట్ట మొదటగా తమస్వాతంత్ర్యాన్ని పటిష్టం చేసుకోవాలి వలస విధానాన్ని మొదలుకంటా పెకెలించాలి స్వతంత్ర జాతీయ ఆర్థిక విధానాన్ని నిర్మించుకోవాలి అని ఆసంయుక్త ప్రకటనలో ఉంది.

ఆర్థిక వ్యవస్థలో గుత్త ధోరణులపై అసమ్మతి

అవసరమని రాజస్థాన్, పంజాబ్ కాంగ్రెసు పార్టీల తీర్మానాలు

జయపూర్ డిసెంబరు 29

"పారిశ్రామిక సంస్థలపైన ఉత్పత్తి వాణిజ్య వ్యాపార విధానాల యాజమాన్యంపైన గరిష్ట పరిమితిని విధించాలని రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం "ప్రజాస్వామ్యం - సోషలిజం" అని జయపూర్ ఎ ఐ సి సి తీర్మానంపై తన అభిప్రాయాలను తెలియచేస్తూ సూచించింది

దేశంలో తల ఎత్తుతున్న గుత్తన్యాపార ధోరణులను అరికట్టడానికి ఇటువంటి పరిమితి అవసరమని వారు అభిప్రాయపడ్డారు జయపూర్‌లో అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఆమోదించిన తీర్మానంలోనే 'సంస్థానాధీశులతో సహా సమాజంలోని అన్నివర్గాలవారి ఆదాయాలపై గరిష్టపరిమితి వుండాలి అన్న అభిప్రాయం వ్యక్తమయిందని రాజస్థాన్ కాంగ్రెసు కార్యవర్గం తెలియచేసింది

ప్రస్తుతం మనదేశంలో జరుగుతున్న ఆర్థికాభివృద్ధి ఆదాయాలమధ్య వ్యత్యాసాలను పెంచడానికి తోడ్పడరాదని సంపద ఉత్పత్తి సాధనాలు కొద్దిమంది చేతులలోనే పోగుపడిపోరాదని జయపూర్ సమావేశంలో అభిప్రాయ పడ్డారు సమాజంలోని సంస్థానాధిపతులలోసహా అన్నివర్గాలప్రజల ఆదాయాలపై ఒక గరిష్ట పరిమితి వుండవలెనని దీని అర్థం ఉత్పత్తి రంగంలోను పారిశ్రామిక యాజమాన్యంలోను గుత్త ధోరణులు బలపడరాదని కూడా అతీర్మానం సూచిస్తున్నది

పంజాబు కాంగ్రెస్ తీర్మానం

వ్యక్తి ఆస్తిపై గరిష్ట పరిమితిని ఏర్పించాలని బ్యాంకులను ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని సాధారణ భీమాను పత్రికలను జాతీయం చేయాలని పౌరులందరు తమ వ్యక్తిగత ఆస్తులనుగురించి ప్రకటించాలని సిఫారసుచేస్తూ కాంగ్రెసు శాసనసభాపార్టీ చండీగఢ్‌లో నేడు సర్వసభ్యసమావేశంలో తీర్మానించింది.

ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానాన్ని భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెసు మహాసభలో ఎంతాలు ప్రతినిధులు ప్రవేశపెడతారు

"దీర్ఘకాలంగావున్న ఈ తీర్మానంలో ప్రభుత్వం ప్రజలకు ఆహారం బట్టలు గృహవసతికి గ్యారంటీ ఇవ్వాలని ఉచిత విద్యను వైద్య సదుపాయాన్ని నిరుద్యోగభృతిని వార్ధక్యభృతిని ప్రభుత్వం ప్రవేశపెట్టాలనికూడా కూడా ఉదయపూర్‌లో అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఆమోదించిన తీర్మానంలోనే అన్నివర్గాలవారి ఆదాయాలపై గరిష్టపరిమితి వుండాలి అన్న అభిప్రాయం వ్యక్తమయిందని రాజస్థాన్ కాంగ్రెసు కార్యవర్గం తెలియచేసింది

భూమిశిస్తును రద్దుచేయాలని వ్యవసాయ ఉత్పత్తిదారులకు న్యాయమైన ధరలకు హామీ ఇవ్వాలనికూడా వారు కోరారు.

ఢాకాలో రెండు వైద్య కళాశాలల మూసివేత

ఢాకా డిసెంబరు 29

ఢాకా పట్టణంలోని రెండు వైద్య కళాశాలలను తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు మూసివేసింది. ఇప్పుడు జరుగుతున్న డాక్టర్ల సమ్మె పరిణామ ఏర్పడ్డ విద్యార్థి క్రమశిక్షణారాహిత్యంవలన ఈ చర్య తీసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలియచేస్తున్నది

బీహారుప్రభుత్వంచే భూమిశిస్తు సర్ ఛార్జి బిల్లు ఉపసంహరణ?

పాట్నా డిసెంబరు 29

బీహారులో భూమి శిస్తు సర్‌ఛార్జీ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొనబోతూన్నట్లు తెలుస్తోంది.

వ్యవసాయదారులపై అదనంగా శిస్తు విధించేందుకు తగిన పరిస్థితులు బీహార్‌లో లేవని ప్లానింగ్ కమీషన్‌కు తెలియజేసినట్లు తెలుస్తూంది

అదనపు భూమిశిస్తును 2రు శాతానికి పెంచాలని మొట్టమొదటగా గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది ప్రతిపక్షాలన్నీ కొంతమంది కాంగ్రెసువాదులూ ఈ ప్రతిపాదనను ఎదుర్కొటంతో అది ఉపసంహరించబడింది.

గత శాసనసభ సమావేశంలో భూమిశిస్తుపై 12 శాతం సర్చార్జిని విధించాలనే ప్రతిపాదనను ప్రవేశపెట్టారు ప్లానింగ్ కమీషన్ ఒత్తిడివల్ల ఈ కొత్త బిల్లును ప్రవేశపెట్టారని అధికారవర్గాల ద్వారా తెలుస్తూంది.

ఈ నూతన బిల్లుకు కాంగ్రెసులోని ఒక వర్గంతోసహా ప్రతిపక్షాలన్నీ తమ తీవ్రవ్యతిరేకతను వెలిబుచ్చాయి ఈ భూమి శిస్తుపై సర్‌ఛార్జీ బిల్లుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాపిత ఆందోళను చేస్తుంది ఈ బిల్లును ఉపసంహరించుకోని పక్షంలో సత్యాగ్రహాన్నిప్రారంభిస్తానని పి ఎస్ పి హెచ్చరించింది.

అణ్వాస్త్ర పరీక్షల పాక్షిక నిషేధానికి హర్షం

సోవియట్ - ఆల్జీరియా ప్రభుత్వాల సంయుక్త ప్రకటన

ఆల్జీర్స్ డిశంబరు 29

మాస్కోలో జరిగిన అణ్వాస్త్రపరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందానికి, గత మేనెలలో అడిస్ అబాబాలో జరిగిన ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశం తీసుకొన్న నిర్ణయాలకు ముఖ్యంగా ఆఫ్రికాను అణ్వాస్త్ర రహిత మండలం చేయాలనే ప్రతిపాదనకు సోవియట్ యూనియన్, ఆల్జీరియా దేశాలు తమ సంయుక్త ప్రకటనలో హర్షమోదాలను తెలిపాయి

సోవియట్ యూనియన్‌లో ఆల్జీరియా ఉన్నతాధికార ప్రతినిధివర్గం తన పర్యటన ముగించుకొని ఆల్జీరియావెళ్ళిన సందర్భంలో ఈ సంయుక్త ప్రకటన వెలువడింది

ఉభయదేశాల మధ్య సాంకేతిక ఆర్థిక సహకార ఒప్పందంపై ఎంతకాలం జరిగాయి ఆల్జీరియాకు అనుకూలమైన పరతులతో సోవియట్ యూనియన్ దీర్ఘకాలిక రుణాన్ని మంజూరుచేసింది

అంతర్జాతీయ వ్యవహారాలను గురించి ఆ ప్రకటన ఇలా తెలిపింది

భౌగోళిక సమగ్రత గౌరవించటం ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకొనకుండా ఉండటం సాధారణ సమగ్ర నిరాయుధీకరణ ప్రాంతీయతగా శాంతియుత విధానాలు సంప్రదింపులద్వారా అంతర్జాతీయ వివాదాలు పరిష్కరించుటకు గతులోవచ్చిన ఇప్పుడు ఎంతో ఉభయదేశాల ధృఢంగా కృషి చేస్తాయి

ఇప్పటికీ అణచబడియున్న ప్రజాజాతీయ ఎమోషన ఉద్యమాలను సోవియట్ యూనియన్ ఆల్జీరియా బలపరచుటకు కృతనిశ్చయమై ఉన్నాయి అంగోలా మొజాంబిక్ పోర్చుగీసు గినియా దక్షిణ రొడీషియా తదితర దేశాల ప్రజల పోరాటాలకు సోవియట్ యూనియన్ ఆల్జీరియా మద్దతు ఇస్తాయి

రాష్ట్రపతికి శ్రీ గోపాలన్ మెమొరాండం

న్యూఢిల్లీ డిసెంబరు 29

కేరళ శాసనసభ ఆమోదించిన కేరళ భూసంస్కరణ బిల్లుకు ఆమోదం తెలియచేయవద్దని రాష్ట్రపతిని అధ్యక్షుడు శ్రీ ఎ కె గోపాలన్ నిన్న ఒక మెమొరాండం సమర్పించారు

అంతకు ముందు శాసనసభ ఆమోదించిన కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లుతో సాగుదారులైన కౌలుదార్లకు పేద ప్రజలకు కలిగించిన కొన్ని సదుపాయాలను ఈ కొత్తబిల్లు రూపు మాపుతున్నదని ఆ మెమొరాండంలో తెలియచేశారు.

కేరళ శాసనసభ ఆమోదించిన ఈ చట్టంలోని కొన్ని భాగాలు వ్యతిరేక అంశాలు రాష్ట్రపతి దృష్టికి తీసుకురావటానికి దీనిలో రాష్ట్రపతి కోర్కెం కలిగించుకొని యీ బిల్లు అమలుజరపకుండా ఎర్పాటు తీసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఉద్దేశించబడింది

ఈ కర్షక నియమ సంరక్షణ సమితిలో కేరళ కర్షక సంఘం పాదర్ వడక్కన్ అభిమానించే కర్షక తొజిలాలిపార్టీ లోహియా సోషలిస్టుపార్టీకి సన్నిహితంగా వుండే కిసాన్ సంఘాలు ఉన్నాయి

బూటకపు భూసంస్కరణలకు వ్యతిరేకంగా కేరళలో పెద్దయెత్తున ఆందోళన

ప్రారంభమౌతుందని శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

త్రిచూర్ డిసెంబరు 29

కేరళ శాసనసభ ఈ మధ్యనే ఆమోదించిన భూసంస్కరణల చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని రైతాంగం పెద్ద యెత్తున ఆందోళన ప్రారంభిస్తుందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ ఉద్ఘాటించాడు

జనవరి 6 వ తేదీనుండి న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవనముందు నిరవధికంగా సత్యాగ్రహం ప్రారంభించడానికి ముగురు రైతు నాయకులు బయలుదేరి వెళ్ళనున్నారు

ఈ సందర్భంలో సీఎంపీ నాయకులు ఇప్పుడు కేరళ కర్షకనియమ సంరక్షణ సమితి ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నంబూద్రిపాద్ పై విధంగా ఉద్ఘాటించారు.

కేరళ శాసనసభ ఆమోదించిన ఈ చట్టంలోని రైతాంగ వ్యతిరేక అంశాలు రాష్ట్రపతి కోర్కెం కలిగించుకొని యీ బిల్లు అమలుజరపకుండా ఎర్పాటు తీసుకోవడానికి తగిన సత్యాగ్రహం ఉద్దేశించబడింది

ఈ సభలో స

విశాలాంధ్ర

సత్యాగ్రహం - ప్రభుత్వ వైఖరి

అదనపు భూమి శిస్తును రద్దు చేయాలనీ, బంజర్లను పంచాలనీ అఖిలపక్ష కార్యాచరణ సంఘం తలపెట్టిన సత్యాగ్రహంపై మొన్న పత్రికా గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడించిన భావాలు చాలా విచిత్రంగా ఉన్నాయి ఆ ధోరణి చూస్తే ఆంధ్రదేశంలోని అశేష రైతాంగాన్ని వ్యవసాయ కార్మికులను ఆందోళన పరుస్తున్న ఈ సమస్యల లోతుపాతుల్నిగాని, వీటిని ప్రజానుకూలంగా పరిష్కరించవలసిన ఆవశ్యకతనుగాని ఆయన ఇసుమంత కూడా గుర్తించినట్టు కన్పడటంలేదు

అందుకనే సత్యాగ్రహోద్యమాన్ని ఎదుర్కోడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందనీ, మంత్రులు, కాంగ్రెసు శాసన సభ్యులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్ళి బహిరంగ సభలు పెట్టి అదనపు పన్నులు విధించవలసి వచ్చిన పరిస్థితులను గురించి అతి ఓర్పుగా వివరిస్తారనీ ఆయన ప్రకటించారు

ఆవివరించేవిధాన మేమిటోకూడా ఆయన మాటల్లోనే స్పష్టమవుతున్నది పన్నులు పెంచకుండా ఉండాలంటే ప్రజాభీష్టాల్లో కోత కోయడం సులభమేననీ, కానికామూ, తమ పార్టీ, తమ ప్రభుత్వమూ అందుకు విముఖమనీ ప్రజలకు చెబుతారట!

ప్రతిపక్షాలకు ఎప్పుడూ ఏదోఒక ఆందోళన ఉండాలి కాబట్టి, మంచి అదనుగా ఉందని పన్నుల వ్యతిరేక ఆందోళన మొదలుపెట్టారనీ, దీనికి ప్రజలు చెవి ఒగ్గకూడదనీ విమర్శిస్తారట!!

ఎన్నిసార్లు నిలవేసి అడిగినా ప్రతిపక్షాలు సరియైన ప్రత్యామ్నాయ వనరులు చూపెట్టడంలేదనీ, వారు చెప్పినట్లు దుబారా తగ్గించామనీ, తద్వారా కొన్ని లక్షలు మాత్రమే మిగిలాయనీ, ప్రణాళికలకు కావలసిన కోట్లు ఎక్కడనుండి వస్తాయనీ, అందుకనే అదనపు పన్నులు విధించవలసి వచ్చిందనీ, వీటిని ప్రజలు భరించితీరాలనీ బోధిస్తారట!!!

ఇదీ వారి ధోరణి.

ఇవన్నీ పట్టి చేలవమైన వాదనలనీ, తాము ఏపేటా విధిస్తున్న పన్నులను సమర్థించుకొంటూ ప్రతి కాంగ్రెసుమంత్రీ పాడే పాత పాటేనని ఆంధ్ర ప్రజానీకానికి తెలియనిది కాదు

ఉన్నవనరులన్నీ సద్వినియోగం చేసి మార్గాంతరం లేక ప్రణాళికల కోసం కొత్త పన్నులు చేయవలసి వచ్చిందంటే అర్థముందే దేమో గాని, ఆపేమీ చేయకుండా ప్రణాళికకూ-పన్నులకూ పోటీపెట్టి ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తే మాత్రం శృంగభంగం తప్పదని హెచ్చరిస్తున్నాం

ఆచరణలో సంపూర్ణంగా విఫలమైన మద్యపాననిషేధ చట్టాన్ని రద్దు చేయమని, ఆంధ్ర దేశం ఎప్పటినుంచో ఆందోళన చేస్తోంది నిన్నగాక మొన్న ఆంధ్ర ప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పార్టీలో అత్యధిక సంఖ్యాకులు కూడా ఈ చట్టాన్ని రద్దుచేయమని తమ అభిప్రాయం వెల్లడించారు ఉత్తర ప్రదేశ్‌లోనూ మహారాష్ట్రలోనూ కాంగ్రెసు మంత్రివర్గాలే దీన్ని రద్దు చేయాలని ఆలోచిస్తున్నాయి ఎన్‌టి పాటిల్ వంటి పెక్కుమంది కొమ్ములు తిరిగిన కాంగ్రెసు నాయకులు సైతం ఇది దండుగ మారి చట్టమని ఖండిస్తున్నారు ఈ చట్టాన్ని రద్దుచేస్తే ప్రభుత్వానికి పదికోట్లు రాబడి వచ్చే రాచబాట ఏర్పడుతుందని, ప్రజలపై అదనపు పన్నులు విధించవలసిన అవసరం ఉండదనీ ప్రతిపక్షాలు పదే పదే ప్రత్యామ్నాయమార్గం సూచిస్తున్నాయి ఐనా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి భాండనంగాను, మొండిగాను ఈ కోర్కెను ఎందుకెదురించవలసి వస్తోందో జవాబు చెప్పగలరా అని ప్రశ్నిస్తున్నాం

నిజాం నవాబుకిచ్చే రాజభరణమూ జమీందార్లకిచ్చే నష్టపరిహారమూ వాయిదా వేయమని ప్రతిపక్షాలు ప్రతిసారీ సూచిస్తున్నాయి ప్రభుత్వం ఎందుకు వాయిదా వేయదు?

మన రాష్ట్రంలో ఎత్తైనా బకాయిలు రు 5కోట్లు అమ్మకంఎన్నుబకాయిలు రు 3½ కోట్లు, పంపుసెట్లు ఆయిలింజన్లు, ట్రాక్టర్లు వగైరాలకూ, పరిశ్రమలకూ ఇచ్చిన అప్పుల తాలూకు బకాయిలు రు4½ కోట్లు వసూలు కావలసి వుంది ప్రభుత్వం వీటిని ఎందుకు వసూలు చేయదు?

ప్రభుత్వం కంట్రాక్టుకిస్తున్న వర్క్సులో కంట్రాక్టర్లు - ఇంజనీర్లు తలిసి సగానికి సగం దిగమ్రుంగుకుంటున్నట్లు బహిరంగమైన విషయం వీటిని ఎందుకు అదుపులో పెట్టదు?

ఇలా మన రాష్ట్రానికి సంబంధించినవే ఎన్నో పేర్కొనవచ్చు ఇవేమీ అమలుపర్చకుండా కన్నీళ్లు తుడవడానికి ఒకటో అరో దుబారా తగ్గించి ప్రతిపక్షాలు ప్రత్యామ్నాయ మార్గంసూచించడంలేదని అభాండం వేస్తే ప్రజల్ని నమ్మించడం దుస్తరమని ముఖ్యమంత్రి గమనించాలి

ఇక కేంద్రం సంగతి చెప్పవలసిన పనే లేదు ఆడిట్ జనరల్ అంచనాలప్రకారం దాదాపు మూడు వందల కోట్ల రూపాయలు ఆదాయపు పన్ను బకాయి వసూలు కావలసి వుంది అది ఎందుకు వసూలు చేయడంలేదు?

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అంచనా ప్రకారం దేశంలో మూడువేల కోట్లరూపాయలు దొంగ డబ్బు (బ్లాక్ మనీ) చలామణీ అవుతోంది దాన్ని ఎందుకని బయటకు లాగరు?

బ్యాంకుల్ని జాతీయం చేసినా, విదేశీ పెట్టుబడుల్ని, ఎగుమతి - దిగుమతి వ్యాపారాల్ని జాతీయం చేసినా ప్రభుత్వానికి ఏటా వందల కోట్ల పెట్టుబడి లభ్యమవుతుంది ఎందుకని జాతీయంచేయదు?

ఇలా ఎన్నయినా ప్రత్యామ్నాయ మార్గాలు - వనరులు ఏకరువు పెట్టవచ్చు ఇవేమీ అమలు పర్చకుండా విపరీతమైన ప్రత్యక్ష, పరోక్ష పన్నులతో ప్రజానీకాన్ని కుంగదీస్తూ, కల్లబొల్లి కబుర్లు చెప్పి వంచించగలమనుకోవడం కేవలం దుర్భ్రమ మాత్రమే కాగలదు

ఉత్తర ప్రదేశ్‌లోను, మధ్య ప్రదేశ్‌లోను సాటి కాంగ్రెసుమంత్రి వర్గాలు అదనపు భూమిశిస్తు ప్రతిపాదనల్ని ఉపసంహరించుకున్నాయే! అలాగే బీహారు ప్రభుత్వం కూడా భూమిశిస్తు సర్‌చార్జీని ఉపసంహరించుకునే ఆలోచనలో ఉన్నట్లు తాజావార్తలనుబట్టి తెలుస్తున్నదే! కాగా, ఆంధ్రదేశంలో తన మంత్రివర్గం ఎందుకు మొండికేస్తున్నదోకూడా ముఖ్యమంత్రి జవాబు చెప్పాలి

ఈ వాస్తవాలను, ప్రజల సాధక బాధకాలను గమనించకుండా ప్రతిపక్షాలపై విరుచుకుపడి ఆత్మవంచన చేసుకుంటూ ప్రజల్ని కూడా వంచించాలని చూడటం కేవలం సాహసమవుతుంది

బంజర్ల విషయంలోకూడా అంతే పడావుగా పడివున్న బంజర్లను భూమిలేని పేదవాళ్ళకు పంచిపెట్టి అధికాహారోత్పత్తికి దోహదం చేయమని కమ్యూనిస్టుపార్టీ, తదితర ప్రతిపక్షాలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆందోళన సాగిస్తుంటే ప్రభుత్వానికి దుర్గ్రహం ఎందుకో బోధపడకుండా వుంది భూతరపు భూసంస్కరణలలో భూస్వామ్య విధానానికి గొడుగులు పట్టింది చాలక ఎన్నో ఏళ్లుగా పోడు గొట్టి సాగు చేసుకుంటున్న బంజర్లనుండి ఎందరినో సాగుదార్లను తొలగించారు వేలాది ఎకరాలు రాజకీయ బాధితులకు కట్టబెట్టారు సాగుదార్లను తరిమివేస్తూ వేలాది ఎకరాల లంకభూముల్ని వేలం వేసి అమ్మ జూస్తున్నారు వీటన్నిటినీ ముఖ్యమంత్రి గాని, ఆయన పార్టీగాని, ప్రభుత్వంగాని ప్రజలముందుకు వచ్చి ఎలా సమర్థించుకో గలుగుతుందనిప్రశ్నిస్తున్నాం

అదనపు పన్నులు బంజర్ల సమస్య ఆంధ్రదేశంలో ప్రజానీకాన్ని వేధిస్తున్న అతిముఖ్యమైన అంశాలు ప్రజాందోళనను పెడచెవిని పెడుతూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ధోరణిని చేబట్టడం వల్లనే సత్యాగ్రహ పోరాటంద్వారా ప్రత్యక్ష ప్రతిఘటనకు ప్రజానీకం సన్నద్ధమవుతున్నది ఈ సత్యం గమనించి చిత్తశుద్ధిగా ప్రజలకోర్కెలు తీర్చడానికి ప్రయత్నించకుండా, కుయుక్తులతోనూ, కుతంత్రాల తోనూ ప్రజల్ని మభ్య పెట్ట వచ్చునను కుంటే పెరితనమవుతుందని హెచ్చరిస్తున్నాం

సప్తమ నౌకాదళ సంచార విస్తరణపై భారత కమ్యూనిస్టుపార్టీ తీవ్రఖండన

భారత ప్రభుత్వం ఖచ్చితమైన నిరసన తెలియబర్చకుండా దేశాన్ని అప్రతిష్ఠ పాల్జేసిందని విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 25

అమెరికా తన సప్తమ నౌకాదళ కార్యరంగాన్ని హిందూ మహాసముద్రంలోకి విస్తరింపచేస్తూ తీసుకొన్న నిర్ణయాన్ని ఖండిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శివర్గం డిసెంబరు 22 వ తేదీన ఈ దిగువ ప్రకటన చేసింది ఈ ప్రకటన క్లుప్తంగా ఇది వరకే ఇచ్చాము ఇప్పుడు పూర్తి పాఠాన్ని ఇస్తున్నాము - విసం

ఆ ప్రకటన సారాంశం ఇలా ఉంది:

అమెరికా సప్తమ నౌకాదళపు సంచార క్రమాన్ని హిందూమహాసముద్రంలోకి విస్తృతంచేస్తూ అమెరికా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ఖండిస్తుంది ఈ ప్రాంత దేశాల జాతీయ స్వాతంత్ర్యాన్ని కాంక్షించే ప్రజలంతా ఈ దుష్ట ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నారు.

హిందూమహాసముద్రంలోకి సప్తమ నౌకాదళాన్ని తీసుకురావడమంటే ఆ మహా సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఆసియా - ఆఫ్రికా రాజ్యాలను ప్రచ్ఛన్న యుద్ధపు భయానక లక్ష్యాలు కనబడని వెడెరించడమేనన్నమాట ఈ ప్రాంతానికి సంపుటున్నవిమాన వాహక నౌకలలోను డిస్ట్రాయర్లలోనూ అణ్వస్త్రాలను అమర్చారన్న సంగతి గ్రహిస్తే అమెరికాచేసిన ఈ నిర్ణయయొక్క తీవ్రత అర్థం అవుతుంది

సప్తమ నౌకాదళం హిందూ మహాసముద్రంలోకి రావడం ఆ ప్రాంత దేశాలన్నింటి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు బాల ప్రమాదకరం. ఈ ఏడవ నౌకాదళం చరిత్ర అంతా వట్టి దురాక్రమణపూరితమే. పసిఫిక్ మహాసముద్రాన్ని ఆనుకొనిఉన్న ఆసియా దేశాలలో కలగచేసుకోవడానికి, ప్రజలమీద ఒత్తిడి తేవడానికి అది ఒక సనిముట్టుగా వినియోగపడింది

అపఖ్యాతికరమైన ఈ సప్తమ నౌకాదళాన్ని ఉపయోగించి, ఉపయోగిస్తామని బెదిరించి తైవాన్ దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాంలలోవున్న తొత్తు ప్రభుత్వాలను అమెరికా నిలబెడుతున్నది ఈ ప్రాంతం అంతటా జపాన్‌లోని ఒకినావలో మాదిరిగా అమెరికా నౌకా కేంద్రాలను స్థాపించడానికి ధృఢపరచడానికి ప్రయత్నిస్తున్నారు ఇండోనీషియా లావోస్‌లలో మాదిరి తటస్థ స్వతంత్ర ప్రభుత్వాలను కూలద్రోసేందుకు ప్రయత్నించే సామ్రాజ్యవాద అనుకూల అభివృద్ధినిరోధక శక్తులకు ఆయుధాలు నరవరా చేయడానికి, సాయం ఇవ్వడానికి ఇది ఉపయోగించ బడుతుంది సామ్రాజ్యవాద దురాక్రమణకూ అగ్ర వ్యవహరించే ప్రాంత ప్రజల అంతరంగ వ్యవహారాలలో కలగుపులుపోడానికి సప్తమ నౌకాదళానికి పెట్టిన పేరు.

దుష్టపన్నాగం

హిందూ మహాసముద్రంలోకి దాని కార్యరంగాన్ని విస్తరింపచేయాలనే నిర్ణయం ఆ ప్రాంతంలోని ప్రజలా ప్రభుత్వాలా వాంఛలను దిక్కరించడమే హిందూమహా సముద్రంలో శాశ్వతంగా అమెరికా సైనిక కేంద్రాలను నెలకొల్పాలనీ, అక్కడనుంచి ఆ సముద్రాన్ని ఆనుకొనివున్న స్వతంత్ర దేశాలమీద ఒత్తిడి తీసుకురాగలమని ఆలోచనతో ఆ నిర్ణయం చేశారు ఆసియా-ఆఫ్రికాదేశాలలో సామ్రాజ్యవాద వ్యతిరేకత పొంగిపొర్లుతూంది దురాక్రమణకోసం ఏర్పడిన సైనికకూటాల లోనికి అంతకంతకెక్కువ సంఖ్యలో రాజ్యాలను దూర్చాలని అమెరికా చేస్తున్న కుట్రలను సామ్రాజ్యవాద వ్యతిరేకోద్యమం తగ్గనపరుస్తూంది. దానిని అడ్డగించడానికై ఈ నిర్ణయం తీసుకొన్నారు నూతనంగా విమోచితమైన ఆఫ్రికాదేశాల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జాతి ద్వేషులయిన దక్షిణాఫ్రికా పాలకులను బలపరిచేటందుకే హిందూమహాసముద్రంలోకి సప్తమ నౌకాదళాన్ని తెస్తున్నారు

అమెరికను సామ్రాజ్యవాదుల ఈ కొత్త ఎత్తును కనుగలిగి కలిసిట్టే వుండాలని భారత కమ్యూనిస్టుపార్టీ దేశాభిమానంగల భారతీయ వర్గాలందరికీ విజ్ఞప్తి చేస్తూంది మనదేశం అనుసరిస్తున్న తటస్థవిదానంమీద దెబ్బతీయడం సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రంలోకి రావడంలో ఒక వుద్దేశం.

మన విదేశాంగ విధానాన్ని విచ్ఛిన్నం చేయడానికి అమెరికా ప్రభుత్వం తన దుష్టప్రయత్నాలను విరమించుకొనలేదు తన సైనిక ఒప్పందాలలోనికి తన 'ఛత్రఛాయల లోనికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో మనసులాగలవారి ప్రయత్నం భారతదేశం లోపలనే వున్న మితవాద అభివృద్ధినిరోధకవరం సహకారంతో సాగుతున్న ఈ ప్రయత్నాలు ఒక సంవత్సరంపైగా చైనా దురాక్రమణనాటినుండి కొత్తగా ఉచ్చదశకు చేరుకున్నాయి వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం ద్వారాను సంయుక్త వైమానిక విన్యాసాలు ఆకాశగొడుగుపథకపు అనుమానాస్పదమైన ప్రతిపాదనద్వారాను ఢిల్లీ ప్రాభెట్టు విషయంలో జరిగినట్లు ఆర్థిక సహాయంపేరుతో వత్తిడులు, కుతంత్రాల ద్వారాను అమెరికా సామ్రాజ్యవాదులు మన తటస్థవిధానాన్ని మార్చించడానికి అభివృద్ధి కాముక ప్రజలముందు భారతదేశాన్ని అపకీర్తి పాలుచేయడానికి తీవ్రంగా కృషిచేశారు

ఇందులో సామ్రాజ్యవాదులు మితవాద అభివృద్ధినిరోధకులు సఖలమవుతుంది భారతీయ దేశభక్తుల బక్కెర వారి కాగడా కత వారి నిరసనలు నిరోధించాయి వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని రద్దుచేశారు బొకారోపై జరుగుతున్న వత్తిడులనుతట్టుకున్నారు కాశ్మీర్ సమస్యపై కొనసాగుతున్న వత్తిడులకు లొంగిపోలేదు

హిందూ మహా సముద్రం లోనికి సప్తమ నౌకాదళ సంచారంపై, తీసుకున్న క్రొత్తచర్యను, భారత సార్వభౌమాధికారానికి, స్వతంత్రానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదుల కుట్రలను దృష్టిలో వుంచుకొని గమనించి, భారతీయ సార్వభౌమాధికారానికి, మన తటస్థ విధానానికి బాల ప్రమాదకరమైన కొత్తచర్యగా దీనిని వ్యతిరేకించవలసి వుంటుంది

దురాక్రమణనుండి, భారతదేశాన్ని ఈ దేశ గౌరవానికి అవమాన హేతువు మన శత్రువులు మనను అపహాస్యం చేయడానికి వ్యతిరేక ప్రచారం సాగించడానికి దారితీసింది సామ్రాజ్యవాదుల యుద్ధసంధులలో భాగస్వామి కానట్టి ఏ స్వతంత్ర దేశం తన రక్షణను పరిశీలించి చూడటానికి విదేశ సామ్రాజ్యవాద సైనికాధిపతికి అనుమతి ఇస్తుంది?

మన జాతీయ ఉద్యమం వెళ్ళగొట్టిన బ్రిటిష్ వారికిహారు అమెరికా సైన్యాధిపతులతో మనది తిరిగి వలస సైన్యం గా తయారయిందా భారతీయప్రజలుప్రశ్నించడం సబబు.

విజ్ఞప్తి

అమెరికానుండి ఏర్పడిన కొత్త ప్రమాదానికి వ్యతిరేకంగా ఇతర స్వతంత్ర - తటస్థ ఆఫ్రికా ఆసియా దేశాలతోబాటు కలసి భారత ప్రభుత్వం నిరసన తెలియచేయాలి హిందూ మహాసముద్రంలోనికి సప్తమ నౌకాదళాన్ని విస్తరించరాదని కోరవలెను

యుద్ధానికి మారణానికి పేరొందిన సామ్రాజ్యవాద నౌకాదళం హిందూ మహాసముద్రంలోకి రాకూడదని అమెరికా ప్రభుత్వాన్ని కోరేందుకు తీవ్రమయిన ఉద్యమాన్ని ప్రారంభించవలసినదిగా తన సభ్యులందరికీ కార్యకర్తలకు సానుభూతి పరులందరికీ మన స్వాతంత్ర్యాన్ని పవిత్రంగా భావించే అన్ని పార్టీలకు చెందిన అందరు భారతీయులకు శాంతి తటస్థ విధానాలను బలపరిచే వారికి భారత కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తున్నది

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి సిన్హా ఇరవై రెండు నుండి సైబీరియా పర్యటనకు బయలుదేరుతున్నారు.

నెల్లూరు జిల్లానుండి తిరిగి బియ్యం ఎగుమతికి అనుమతి

ఫలితంగాజిల్లాలోనిఆహారపరిస్థితితారుమారైందని దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి విమర్శ

నెల్లూరు డిసెంబరు 30

నెల్లూరుజిల్లానుండి బియ్యం ఎగుమతికి ప్రభుత్వం అనుమతించిన ఫలితంగా జిల్లాలో ఆహార పరిస్థితి తారుమారైందనీ యిప్పటికే రేరుబియ్యం 71 నయాపైసలకు అమ్ముతున్నారనీ, అందువల్ల క్రొత్త పంట చేతికి వచ్చేవరకు ఈ నిషేధాన్ని, బచ్చితంగా అమలు జరపాలనీ కోరుతూ దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి తీర్మానించింది

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి నెల్లూరులో యీనెల 24 25 26 తేదీలలో శ్రీ గనుపాటి రామచంద్రయ్యగారి అధ్యక్షతన సమావేశమయింది పార్టీ నిర్మాణ సమస్యలు చర్చించబడినవి

అణ్వాయుధాలతో సన్నద్ధమయిన అమెరికా సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రంలో ప్రవేశించడమంటే యీ ప్రాంతంలోని ఆఫ్రికా ఆసియా దేశాలన్నింటి సార్వభౌమాధికారానికి ప్రమాదం తెచ్చిపెట్టడమూ ప్రచ్ఛన్న యుద్ధోద్రిక్తతను యీ ప్రాంతానికి విస్తరింప జేయడమూ కాగలదు అందుచే ప్రమాదకరమైన యీ నిర్ణయాన్ని అమెరికా ప్రభుత్వం మార్చుకునేటట్లు భారత ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలనీ వివిధ ప్రజా సంస్థలు ప్రజలు తమ తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించాలనీ తీర్మానించారు

ఆహారపరిస్థితిపై చేసినతీర్మానంలో ఇలా వుంది:

చౌకడిపోలకొరకు నెల్లూరు పట్టణంలోనూ జిల్లాలోనూ జరిగిన ప్రజాందోళన ఫలితంగా ప్రభుత్వం నెలూరుపట్టణంలోనూ ఇతర ప్రాంతాలలోనూ చౌకడిపోలు యేర్పరచుటకూ ఆ డిపోలలో నెల్లూరు బియ్యంకూడ సరసమైన దరలకు అమ్మించుటకూ నెల్లూరు జిల్లానుండి మద్రాసులాంటి ప్రాంతాలకు బియ్యం రవాణా అవడాన్ని ఆపుచేయుటకూ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు జిల్లాలోని ప్రజానీకం కొంతవరకు సంతృప్తి పడ్డారు కాని చౌకడిపోలు యేర్పరచి ఇతర ప్రాంతాలకు పోయే బియ్యం రవాణాను ఆపుచేసిన కొద్ది రోజులకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆహారశాఖ మంత్రి మరల తమ విర్ణయాలను మార్చుకుంటున్నట్లు బియ్యం రవాణా నిషేధాన్ని యెత్తివేస్తున్నట్లు ముందు నే ప్రకటనల మీద ప్రకటనలు చేయడంతో జిల్లాలో పరిస్థితి అంతా తారుమారై పోతున్నది చౌకడిపోలను పుద్దేశించి సరఫరా అయిన బియ్యంతో సహా వ్యాపారస్థులు బియ్యాన్ని దాచేవర్యలకు దోహదం చేస్తున్నది బియ్యం ధర కిలో 71 నయాపైసకు అమ్ముతున్నారు స్త్రీలు పురుషులు గంటల తరబడి చౌకడిపోల వద్ద నిలబడి బియ్యం కోసం యిబ్బంది పాలవుతున్నారు ప్రభుత్వం యొక్క అసమర్థత, అవకతవక విధానాలే వీటన్నిటికీ మూలకారణం అందుచే ప్రభుత్వం తన యీ అవకతవక విధానాన్ని మార్చుకొని క్రొత్తపంట అంతా వచ్చేవరకు యీ నిషేధపుత్తర్వును అచ్చిరగా అమలు జరపాలనీ రూపాయికి రెండు శేర్లు చొప్పున యివ్వాలనీ, ఒక్కొక్క డిపోలో 8 కర్రలు యేమాత్రం చాలవుగాన వచ్చినవారందరికీ బియ్యం యివ్వడం దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి ప్రభుత్వాన్ని కోరుతున్నది (వి వి)

ఆంధ్ర యూనివర్శిటీ ఎం.బి.బి.ఎస్ ఫలితాలు

వాల్తేరు డిసెంబరు 26

1963 డిసెంబరులో జరిగిన ఒకటవ ఎం బి బి ఎస్ పరీక్షలలో (పాత కొత్త నిబంధనలు) దిగువ సంఖ్యలవారు ఉత్తీర్ణులయ్యారు.

నూతన నిబంధనలు

భాగం - 2

143 45 47 49 50 52 నుండి 62 64 నుండి 72 74 నుండి 78 80 నుండి 84 86 87 88 90 91 95 96 97 98 201 నుండి 11 18 14 16 16 17 19 20 22 24 25 26 28 నుండి 33 35 36 39 నుండి 47 49 50 51 52 54 55 56 57 58 59 61 62 64 నుండి 69 71 73 74 75 76 77 80 81 84 87 90 91 92 93 98 300 01 04 06 07 08 11 నుండి 14 16 నుండి 31 34 35 36 38 నుండి 41 43 45 47 50 51 52 54 నుండి 68 70 71 72 74 నుండి 77 82 88 నుండి 96 98 99 400 02 04 నుండి 07 11 12 13 16 17 19 20 22 23 25 26 28 నుండి 32 34 38 నుండి 43 46 48

పాత నిబంధనలు

భాగం 1

722 మాత్రం.

ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు

హైద్రాబాద్ డిసెంబరు 30

చిత్తూరు జిల్లాలోని వాయలంపాడు నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా మాజీ వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిని కిల్వకుత్తి నియోజకవర్గంనుండి శ్రీమతి శాంతాబాయిను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సూచించినట్టు తెలుస్తుంది.

సర్వోదయ సమ్మేళన సమాప్తి

సర్వోదయపురి, డిసెంబరు 29

ఇక్కడ మూడురోజులుగా జరుగుతున్న 15 వ సర్వోదయ సమ్మేళనం నేటిసాయంత్రం ఆచార్య వినోభాభావే ప్రసంగంతో ముగిసింది ఈ ప్రసంగం వినడానికి దాదాపు లక్షమందికి పైగా ప్రజలు హాజరయ్యారు.

వలస విధానానికి, జాతివివక్షకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు సాయం అందించాలి

జయపూర్‌లో జరిగిన ఆసియా - ఆఫ్రికా సౌహార్ద మహాసభ తీర్మానం

వలస విధానానికి, జాతి వివక్షకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలకు నైతిక, భౌతిక సహాయాలను అందజేయడం కోసం, అందుకు దేశ వ్యాప్త ప్రచారాన్ని సాగించడంకోసం ఒక ప్రత్యేక కమిటీని ఇటీవల జయపూర్‌లో జరిగిన భారతఆసియా-ఆఫ్రికాసౌహార్ద సంఘ మహాసభలో ఏర్పరచారు ఈకమిటీకి శ్రీమతి అరుణా అసఫ్ అలీని అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు.

బ్రాందుంగ్ మహాసభ జరగడానికి కొద్ది రోజులు ముందుగానే భారతదేశంలో ఆఫ్రికా-ఆసియా సౌహార్ద ఉద్యమం ఉద్భవించింది ఢిల్లీలో 1955లో జరిగిన ఆసియారాజ్యాల మహాసభలో ఇట్టి సౌహార్దకు ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని నిర్ణయం జరిగింది

ఆనాడు నాటిన బీజమే ఈ నాడు పెద్ద యెత్తున పాగే ఆసియా-ఆఫ్రికా సౌహార్ద ఉద్యమంగా రూపొందింది

జయపూర్‌లో డిసెంబరు 17-19 తేదీలలో జరిగిన భారతీయ ఆసియా-ఆఫ్రికా సౌహార్ద సంఘ నాల్గవ మహాసభ భవిష్యత్తులో మన దేశంలో ఎంత ప్రముఖస్థానం అక్రమించనున్నదో వ్యక్తంచేసింది.

అసలు ఈ ఉద్యమానికి నాంది ప్రస్తావన చేసింది భారతదేశంలో ఏర్పడిన సౌహార్ద సంఘమే మొదట ఆసియా-ఆఫ్రికా సౌహార్ద మహాసభను భారతీయ సంఘమే ఆహ్వానించి జరిపింది. మొట్టమొదట ఏర్పడిన జాతీయ సంఘం కూడా ఇదే ఈ సౌహార్ద సంఘ అంతర్జాతీయ మహాసభలో భారతదేశ సంఘం చాలా ప్రముఖపాత్ర వహించింది కూడా,

కాని ఆసియా - ఆఫ్రికా దేశాల కీలక సమస్యల విషయంలో ప్రభుత్వ స్థాయిలో తరచు లోపాలు జరుగుతూండటంవలన ఈ ఉద్యమంలో మనదేశ ప్రతిష్ఠ కొంత బలహీనపడుతూవచ్చింది అయితే అధికార స్థాయిలో జరుగుతూ వచ్చిన ఈ లోపాలవల్ల కలిగినష్టాలను ఆసియా - ఆఫ్రికా భారతీయ సంఘం చాలావరకు భర్తీ చేయడానికి ప్రయత్నించుతూనే వచ్చింది

భారతదేశ వ్యతిరేక ప్రచారానికి విరుగుడు

ఆసియా - ఆఫ్రికాలలో గత సంవత్సరంతా భారతీయ వ్యతిరేక ప్రచారం పెద్ద యెత్తున సాగింది భారతదేశంయొక్క బచ్చితమైన సామ్రాజ్యవ్యతిరేక వైఖరి ఈ రెండు ఖండాలలోని మన మిత్రుల దృష్టిలో తరచు దిగజారిపోతూ వచ్చింది

భారతదేశంలోని అభివృద్ధి నిరోధక వర్గాల విష ప్రచారంలో శాంతికాముక సామ్రాజ్య వ్యతిరేక భారతదేశవాణి అడుగుపడి వినపడకుండా పోయింది

ఈ దశలో భారతీయ ఆసియా-ఆఫ్రికా సౌహార్ద సంఘం చాలా వీరోచితంగాను సాహసోపేతంగాను తన పాత్రను నిర్వహించింది. అది గావించిన పనులన కృషి ముఖ్యంగా మోషీ సభలోను, ఆ తరువాత నికోసియా మహాసభలోను నిర్వహించిన పాత్ర భారత దేశానికి విశిష్టమైన దాని తొలి నాటి పటుత్వాన్నిచేకూర్చ గల్గింది.

గత సంవత్సరం ఎదుర్కొన్న కష్టతర సమస్యలలో భారతీయ ఆసియా-ఆఫ్రికా సంఘం పరిపక్వత పొందింది ఈ పరిపక్వతే జయపూర్ మహాసభలో సువ్యక్తమైంది మహాసభకు 1000 మంది పైగా ప్రతినిధులు హాజరయ్యారు ఎక్కువమంది రాజస్థాన్‌నుండి వచ్చినప్పటికీ ఢిల్లీనుండి 50 మంది, ఇతర రాష్ట్రాలనుండికూడా పలువురు ప్రతినిధులు హాజరయ్యారు

ఇతర దేశాలనుండి కూడా ప్రముఖులైనవారు అనేకమంది రావడాన్ని బట్టి ఈ మహాసభ ఎంత ఆసక్తిదాయకంగా ఎందుబడిందో స్పష్టమవుతుంది మహాసభను భారతదేశంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి అహమ్మద్ హసన్ ఎస్-పెకి ప్రారంభించారు కైరో ప్రధాన కార్యాలయంగా కలిగిన ఈ ఆసియా-ఆఫ్రికా సౌహార్ద ఉద్యమ ప్రాముఖ్యతను అయన స్పష్టంచేశారు సోవియట్‌యూనియన్‌నుండి చాలా ఉన్నతస్థాయి కల్గిన ప్రతినిధివర్గం వచ్చింది. సింహళంనుండి వ్యక్తంకేసింది

ప్రధాని నెహ్రూనుండి సందేశాన్ని అందుకున్న మొట్టమొదటి మహాసభ ఈ జయపూర్ మహాసభయే ఆ సందేశం కూడా ఏదో లాంఛనప్రాయమైనది కాదు కూడా

విశాల ప్రాతినిధ్యం

రాజస్థాన్‌నుండి చాల హెచ్చు సంఖ్య గల్గిన ప్రతినిధివర్గం సభలో పాల్గొంది. అందులో అనేక మంది శాసన సభ్యులు కాంగ్రెస్ వాదులు, కమ్యూనిస్టులు ప్రజా సంఘాల నాయకులు ఇండిపెండెంట్లు ట్రేడ్ యూనియనిస్టులు, యువకులు విద్యార్థులు ప్రజాకవి మంత్రి శ్రీ మదురదాసి మధుర్ (రాజస్థాన్‌లోని సౌహార్ద సంఘ అధ్యక్షులు) రాజస్థాన్ శాసనసభ స్పీకరు శ్రీరామ్ నివాస్ మీర్దా డిప్యూటీ స్పీకరు శ్రీ నారాయణ్ సింగ్ మనూరా (అహ్వాన సంఘాధ్యక్షులు) మున్నగువారున్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ప్రతినిధుల గౌరవార్థం విందు చేశారు ఈ విధంగా ఆయన ఆయన సహచరులు మహాసభతో తదాత్మ్యం కనుబరచారు

పార్లమెంటు సభ్యులు పార్లమెంటు మాజీ సభ్యులు గియానీ గురుముఖ్‌సింగ్ అర్జున అరోరా చతుర్ నారాయణ మాళవీయ మహేశ్ దత్తామిశ్రా ఇంకా అనేకమంది రచయితలు న్యాయవాదులు డాక్టర్లు టీచర్లు సాంఘిక సేవకులు మహాసభలో చురుకుగా పాల్గొన్నారు

ఉన్నతస్థాయి చర్చలు

భారతదేశంలో ఆసియా-ఆ

గోష్ఠి:

సామాజిక-మాతృత్వబాధ్యతలకు మధ్య సృష్టించబడిన వైరుధ్యం

స్త్రీల పరిపూర్ణ వికాసానికి కల్గించుతున్న అవరోధం

స్త్రీలు వహించవలసిన మాతృత్వ బాధ్యత పవిత్రమయినది, మహోన్నత మయినదిన్నీ కాని ఈ బాధ్యతను నిర్వహించడమే ఆమెకు ఒక అనర్హతగా తరతరాలనుండి సమాజంలో కల్పించారు ఆమె మేధాశక్తి పురుషులకు ఎందునా తీసిపోనప్పటికీ, ఆమె పరిపూర్ణ వికాసానికి అవకాశాలు ఇవ్వక సామాజిక బాధ్యతల నిర్వహణలో అనర్హురాలిగా చేశారు ప్రకృతిరీత్యా స్త్రీ పురుషులకు గల భేదం, మానవ సమాజాభ్యుదయ కృషిలో ఆమె భాగస్వామ్యానికి అడ్డు రాకూడదనీ ఆమె పరిపూర్ణ మేధో వికాసానికి ఎట్టి అవరోధాలూ ఉండరాదనీ ఈ వ్యాసంలో శ్రీమతి ఉషా అమిన్ తెలియజేస్తున్నారు స్త్రీ, పురుషుల మధ్య అసమానత్వం పూర్తిగా తొలగాలంటే, మానవుల మధ్య అసమానత్వాన్ని చూపే సమాజ విధానాన్ని మార్చడంకూడా అవసరమని సూచించారు 'సెమినార్ పద్ధతిన జరిపిన గోష్ఠిలో భాగంగా ఈ వ్యాసం ప్రచురించబడింది (మొదటి వ్యాసాన్ని గత రెండువారాలుగా మహిళాభ్యుదయంలో ప్రకటించాం)

బాలాకాలంనాటి కథ ఒకటి నాకు జ్ఞాపకం వస్తుంది. వివరాలు చెప్పలేనుకాని విషయం ఇది:

జగద్గురు శంకరాచార్యుల వారిని ఒకసారి తాత్విక చింతనగల ఒక స్త్రీ సందర్శించడానికి వచ్చింది. ధ్యానంలో నిమగ్నుడై ఉన్న శంకరాచార్యులవారు తన సహజ వాత్సల్యంతో ఒక స్త్రీతో మాట్లాడేకంటే ఎక్కువ ఉపయోగకరమైన పనులు నాకు ఉన్నాయి అని సమాధానం చెపారు. దానికి ఆస్త్రీ ఇలా తిరుగు సమాధానం చెపింది:

ఈ విశ్వంలో భగవంతుడు కాక పురుషులు వేరే ఉన్నారన్న సంగతి నాకు తెలియదని మీ స్వాములవారితో చెప్పండి ఆ భగవంతునితో పోల్చుకుంటే మనందరం స్త్రీలం కామా"

శంకరాచార్యులవారు చిరునవ్వునవ్వి 'సరే: అమెను నా ఎదుటకి తీసుకురండి అని అనుచరులకు చెప్పారట.

జగద్గురు శంకరాచార్య కి చ శతాబ్దంలోని మాట స్త్రీ పురుషులిద్దరూ సమానులేననబడుతూ శ్రేష్ఠిసారిగా లిఖిత పూర్వకంగా అంగీకరించిన కేందర్భాలలో ఇది ఒకటై ఉండాలి

స్త్రీ పురుష సమానత్వ సమస్య గురించి చర్చ ప్రారంభించేముందు నేను ఏప్రతిపదికపై దీనిని ప్రారంభించు తాను? వివరిస్తాను సమానత్వం అంటే ఏమిటి? ఈ మాటను కొంత సర్వసామాన్యంగా వాడేస్తున్నామంటే అసలు దీని అర్థమే పోయిందని విస్తుంది కేదా దీనికి అనేక అర్థాలు ఏర్పడ్డాయని చెప్పవచ్చు రచయితగా అతను నీతో సమానుడు అని అంటే దాని అర్థం రెండు సమానాంతర త్రిభుజాకారాల రెండు భుజాలు ఒకదానితో ఒకటి సమానం అనేసమానత్వమా? అందుచే స్త్రీ పురుషుల సమానత్వం అంటే అట్టి సమానత్వం ఒకదానితో ఒకటి సమాంతరంగా ఉండే సమానత్వం అని ఎవరూ అనరు వాస్తవానికి స్త్రీపురుషులు ఒకేరకమైన లక్షణాలు కల్గినవారుకారు వారి మధ్య తేడాలు లేకపోలేదు

తేడాలు ఏమిటి?

అయితే స్త్రీ పురుషుల మధ్య ఉన్న తేడా మీమిటి? దీనికి చెప్పే సమాధానం నీకాకి బాలా స్వల్పమైనది ఇరుపురిమధ్య ఉన్న భేదం లైంగికభేదం ఈ మాట అనుదేస్తు దాటిన ఏ పిల్లలైనా చెబుతారు ఇది పైకి చాలా చిన్నవిషయమే అనిపిస్తుంది కాని అందులో అత్యంత ప్రాముఖ్యమైన విషయం ఇమిడి ఉంది లైంగికభేదంలో ఉన్న భిన్న లక్షణాలు అందరకు తెలిసినవే మొట్టమొదట భేదం స్త్రీలకు ఋతుకాలం కలగడం అనుదు రోజులు ఋతుస్రావం స్త్రీకి ఉంటుంది నీవు స్త్రీ వైతే అందులోని సంగతి సందర్భాలు ఏమిటో నీకు తెలిసి ఉంటాయి ఇక అబ్బాయి విషయంగా స్త్రీ మాతృత్వం వస్తుంది లేదా కూడాబోతుంది ఇదంతా కొండ తవ్వి ఎలుకను బట్టినట్టు స్త్రీలు కానే సంగతిని ఏదో పెద్ద విషయంగా ఎవరికి తెలియని నేను చెబుతున్నట్లు ఎవరైనా హేళనగానవ్వవచ్చు. 9నెలలు మోసేపని! అందులో గొప్ప చెప్పుకునేది ఏముంది? ఏమిటా పనత? అని అనవచ్చు లేక మరో మాటకూడా ఇదే సమయంలో బహుశా అనవచ్చు అవును, అందుకే శారీరకంగా స్త్రీ పురుషులు సమానులు కారు వ్యక్తిగానే ఆ అసమానత్వం ఉంది అని

మాతృత్వ బాధ్యత

మాతృత్వంకంటే గొప్ప అనుభవం ఏమీ లేదు అని నేను అంటే ఏదో పాతకాలపు మాట చెబుతున్నట్టుగా కనుపడవచ్చు ఎట్లర్ వెల్సన్ క్యాంపులో తొమ్మిదినెలలు నిర్బంధంలో ఉండడం ఒక చిన్నసాపమీద సముద్ర మధ్యలో ప్రయాణంచేయడం ఎంత విపరీత నివత్కర విషయాలో మరో రూపంలో ఈ తొమ్మిది నెలలు గర్భధారణ సమయం కూడా స్త్రీకి అంత ఆనద సమయం వైనందున జీవితంలో ఈ గర్భధారణ గురించి అతనూ మనం నట్టింటికొచ్చు కాని అందులో ఎన్ని అడ్డుగోలు అందోళనలు ఆ వేదనలు ఆశా నిరాశలు ప్రేమ మృత్యువుల నీడలు - ఎన్నెన్నో కుమ్మిరిగానే సమయం మాతృత్వ సమయంలో స్త్రీ జీవితమంతా మారిపోతుంది కొత్త అలవాట్లు కొత్త ఆలోచనలు, కొత్త ఆరోచనలు, హానికర్తోద్గాలు, జీవితలక్ష్యాలు కల్గిఉంటారని చెప్పదలిచాను

మేధాశక్తి, సామర్థ్యాలు

అయితే సరే, స్త్రీ పురుషుల లక్షణాలు వేర్వేరు అని ఒప్పుకోర తప్పదు ఇక ఇద్దరి మధ్య సమానత్వం అంటే అర్థం ఏమిటి? వివిధ రంగాలలోలాగే విజయాలు నాదించడంలో మానవ కృషిలో స్త్రీ పురుషులిద్దరూ సమాన సామర్థ్యాలను నైపుణ్యాన్ని తెలివితేటల్ని ప్రదర్శించగలరు. ఈ విషయమై వాదోపవాదాలకు దిగనక్కరలేదు వాదాలవలన ఏమీ తేలదు స్త్రీ పురుషులు సమానమైన తెలివితేటలు కలవారేనని అనేక విషయాలద్వారా నేడు రుజువు అయిపోతూంది అయితే ఇక్కడకూడ వాదనకు తావు లేకపోలేదు పై భాగరవ్ న్యూటన్ ఐన్‌స్టీ మున్నగు మహాశాస్త్రజ్ఞుల పేర్లు దాంటే రామ్‌బ్రాండ్ బెథోవన్, శంకర బుద్ధ క్రైస్త్ మహమ్మద్ మున్నగు మహాతత్వజ్ఞుల ప్రవక్తల పేర్లు చెప్పి స్త్రీలలో ఇంత గొప్పవారు ఏరీ అని అడుగవచ్చు.

దీనికి సమాధానం చెప్పాలంటే స్త్రీ పురుషులకు వీర్యడుతూవచ్చిన సాంఘిక అవకాశాలు ప్రేరణలు, వత్తిడులు ఇతర భౌతిక పరిస్థితులు అనాదిగా వాలాభిన్నంగా ఉంటూ వచ్చాయిన్న విషయం గ్రహించాలి అయితే ఇది చెప్పుకున్నంత మాత్రాన సంతృప్తికర మైన సమాధానం కాజాలదు

సమాజంలో అసమానతలు

అందుచేత మానవులందరూ సమానులే అన్న దృష్టితోనే సమానత్వం గురించి మాట్లాడవలసివుంటుందని నాభావం ఈ సమానత్వాన్ని అంగీకరి చితే అపురూపమానవులందరికి సమానవకాశాలు యివ్వవలసిందేనన్న నిశ్చయానికి రాగలము అంటే స్త్రీ పురుషులిరువురికి సహజ అవకాశాలు యివ్వడానికి దారి తీస్తుంది

అయితే స్త్రీలను పురుషులు తమతో సమానంగా ఎందుకు చూడాలి? అన్న ప్రశ్న ఏర్పడుతుంది ఒక రకంగా చెప్పాలంటే వేలాది సంవత్సరాలుగా ఈ భావం నరనరాన జీర్ణించుకొనిపోయింది తనకు తెలియకుండానే తాను అధికుణ్ణనే భావం మగవానికి ఏర్పడిపోయింది పురుషులు వేటకు బాలసంరక్షణకు రావడానికి పోతే ఇట్టి పొయ్యి రాజేసే బాధ్యత స్త్రీకి ఏర్పడినప్పటినుండీ బహుశా ప్రారంభం అయి ఉండవచ్చు దీనిని పోగొట్టడం ఎల్లాగో నేను ఇప్పుడు చెప్పలేను విద్యార్జన ఇందుకు ఒక మంచి విరుగుడు కావచ్చు అయితే ఇది హేళనాద ప్రాతిపదికన మాత్రమే ఎనిచేసేవాదన అవుతుంది నిత్యం మనం తుంటే సమాజంలో ఎన్నెన్నో ప్రపంచం ఒక్కమాటలో అది స్త్రీకి పునర్జన్మ నికి లోనయ్యే విధంగా దీనిని సద్వినియోగం చేయగలవు

అయితే, అంతకంటేఇంకాలోతైన కారణం ఉంది మానవులలోనే సమానత్వంఅంగీకరింద లేవిస్థితి ఇకా కొనసాగుతున్నది పురుషులలోనే ఎదటివాడు తనతో సమానుడని అంగీకరించాల్సి వచ్చేటప్పటికి అందుకు తయారుకాడు ఇతరులెంత మంచివారో నేనూఅంతే' అంటాడుగాని నేనెంత మంచివాడినో ఇతరులు కూడా అంతేనన్న మాట అనడు ఇంతవులస్సి సమానమే అయితే అందులో ఎక్కువ సమానత్వంగల్గినజంతువులుకూడాఉండవచ్చు ఇది రెండువేల ఏళ్ళ క్రితమూ నిజమే ఇప్పుడూ నిజమే:

అంతేకాదు స్త్రీలలో స్త్రీలకు తాము సమాన మనేభావం ఎదో ఉండదు ఇది ఏర్పడటం మరీ కష్టమైన విషయం

స్త్రీలలో రావలసిన మానసిక వికాసం

స్త్రీ పురుషులు సమానులేనని ఈ భూప్రపంచంలో ఉన్న పురుషులందరు అంగీకరించినప్పటికీ అందుకు అంగీకరించని స్త్రీలు ఇంకా ఉంటారు దానిని వ్యతిరేకిస్తారు. ఇందుకు కారణంకనుక్కోవడం కష్టమైన విషయంగాదు తాను ఒక వ్యక్తిని అని స్త్రీ భావించుకుని మామూలు సంఘ సంప్రదాయాలన్నిటిని త్రోసివేసినప్పుడు ఇతర స్త్రీలు తనను నూతన ప్రమాణాలవ్యవస్థ్యా అంచనా వేయాలనీ, ఆ విధంగా ఎందాలని ఆ స్త్రీ కోరుకుంటుంది. కానివిద్యావతియైపాత సంప్రదాయాలను వదులుకున్న స్త్రీని సంఘంలో వెలివేసినట్లుగా చూడటం ఇంకా జరుగుతున్నది స్త్రీ పురుషులు సమానులేన్న భావాన్ని అంగీకరి చజేయడానికి సులువైన మార్గం వేరే ఏదీలేదు మానసత్వంకోసం చివరికంటా స్త్రీలు పోరాడవలసిందే కుటుంబ పరిస్థితులవలన ఆర్థిక చిక్కులవలన అవకాశాలు లేనివారి స్థితి ఏమిటో స్త్రీల పరిస్థితికూడా అంతే పురుషులు వదే యిబ్బందులన్నీ స్త్రీలు వదాలి ఎక్కువమంది స్త్రీలు పురుషుని అధీనంలో ఉండటానికే యిష్టపడతారు పరాధీన జీవితంలో సౌఖ్యం ఉందనివాడు నమ్ముతూ ఉండవచ్చు వివాహంచేసేసరికి స్త్రీ పురుషులిర్వురూబండికి రెండు చక్రాలలాంటివారనీ జీవిత భాగస్వాములనీ ఉభయులు సమానులేననీ అంటారు కాని ఈ హక్కులను ఉపయోగిస్తే అమలు జరిపితే పేచీ వస్తుంది అమలుజరపకుండా ఉంటే సమానత్వం అనేదానిని మాటలలో మాత్రమే అంగీకరిస్తారు.

తాను ఏవిధంగా అభివృద్ధి చెందాలో తన భావాలను ఏవిధంగా వ్యక్తీకరించాలో ప్రతి స్త్రీకి అవకాశం, స్వేచ్ఛ ఉండాలి అందుకు సాంఘికమైన ప్రతిబంధకాలు అవరోధాలూ ఏమీ ఉండ కూడదు ప్రతి స్త్రీకి తనకు యిష్టమైన ఉద్యోగం చేసుకోడానికి స్వేచ్ఛ ఉండాలి ఎందుకు? అన్న ప్రశ్న ఉండకూడదు ఒక గృహిణిగా జీవితం ఎంచుకోవడంకంటే ఒక వాణిజ్యసంస్థ కార్యాలయంలో పైస్థాయిగా చేయడం స్త్రీలకు ఎక్కువ విముక్తి దాయకమని మీరు అనుకుంటారా? వంటయింట్లో బానిసకంటే పైపనేస్తూ ఉండటం రక్షువ బాధకరం, అని అనుకుంటున్నారా? పొయ్యిదగ్గరకుకూచోవడానికి పైపనేస్తూ కూచోడానికున్న తేడా చాలా ఎక్కువే నవనలో సందేహం ఏమీలేదు రెండింటి వాతావరణంలో చాలా తేడావుంది. అయితే బానిసీ బానిసీయే కష్టం కష్టమే బానే అందులో ఏది కావాలి అనే స్వేచ్ఛమాత్రం ముందు స్త్రీకి అవసరం స్త్రీ పురుషులకు సమానత్వం యీ విషయంలో ముందు అవసరం.

నడక వల్లా, కొండలెక్కడం వల్లా కల్గేమంచి ఆరోగ్యం

శ్రమతో కూడిన పనులు చేసే వారికి, ఒకసారి కూర్చుండి పనిచేసేవారికి శరీర వ్యాయామం, కండరాల కదలిక ఉండటం అత్యవసరం.

పెద్దవాండ్ల బరువులో 44 ప్రతిశత కండరాలది కండరాలకు ఎల్లప్పుడూ చైతన్యవంతమైన శక్తిన లేనట్లయితే వీటికి తగిన ద్రవ్యరత ఉండదు శరీరకష్టం చెయ్యకపోతే లేక శరీర వ్యాయామాలు చెయ్యకపోతే మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోలేము ఆరోగ్యం దెబ్బ తిన్నప్పుడు మనస్సుకూడా సరిగ్గాపనిచెయ్యదు రోగాలకు తట్టుకొనేశక్తి సన్నగిలి అకాల వార్ధక్యంకూడా సంప్రాప్తమవుతుంది.

సోవియట్ దేశ ఆరోగ్య స్థావరాలలో వైద్య చికిత్సలతోపాటు శారీరక వ్యాయామాలక్రింద సంచారం అంటే కాలినడక ఆరోహణ పర్వతాలు మొదలైనవి ఎక్కటం సూచింపబడుతున్నాయి

సాధనకు కొన్ని సూచనలు

ఆరోహణకు లేక కొండలు ఎక్కటానికి వెళ్ళేటప్పుడు ఈ క్రింది నియమాలను పాటించాలి:

1. వేసవిలో ఆరోహణం ఉదయాహారానికి ముందుగా ఉదయంకానీ మధ్యాహ్న భోజనానికి 3 లేక 4 గంటల ముందుగా జరపాలి ఎండ తీక్షణంగా ఉన్నప్పుడు ఈ సాధన చెయ్యకూడదు

ఎత్తులను ఎక్కేటప్పుడు తేలికైన దుస్తులను ధరించాలి బోళ్ల మడమలు ఎత్తుగా ఉండకూడదు అవి వదులుగా ఉండాలి

3 ప్రతివ్యక్తి ఎత్తును ఎక్కేటప్పుడు ఎంతవేగంతో నడవాలో అవి వ్యక్తి దేహదృఢతిని బట్టి ఉంటుంది ఊపిరి పీల్చుకోవడం, విడిచిపెట్టడం గాఢంగా జరుగుతుండాలి

పైకెక్కేటప్పుడు నిదానంగా ఒక క్రమాన ఎక్కాలి మెట్లదారిన ఎనిరాదు పైకెక్కుతూ గాలిని ముక్కులో పీల్చాలి ముక్కులో ఎడిచి పెట్టాలి నోటితో ఊపిరి తీసుకోవటం అంటకు చిహ్నం అయివుంటే సమయంలో విశ్రాంతి తీసుకోవాలి

4 వైద్య సంబంధమైన చికిత్సలలో ఆరోహణ జరుపుతున్నప్పుడు 50 లేక 100 మెట్లు పోయిన తరువాత విశ్రాంతి తీసుకొని ముక్కుతో ఊపిరి పీల్చుకొని విడిచిపెట్టుతుండాలి పూర్తి దూరం ఎక్కిన తరువాత బెంచీమీద కూర్చుని విశ్రాంతి పొందాలి ఈ విధంగా విశ్రాంతి తీసుకొనలేమ్యేముందు ఊపిరి పీల్చుతూ విడిచిపెడుతూ నడుముమీద చేతులు కొంతసేపుండాలి మోచేతులను వెనుకకూ ముందుకూ పోనిస్తూ కూడా ఊపిరి పీల్చుకొని విడిచిపెడుతుండాలి

5 పైకెక్కుతూ మార్గమధ్యంలో మంచినీళ్ల త్రాగకూడదు మంచినీటిని పుక్కిలించి ఉమ్మవచ్చు లేదా పావుగ్లాసు నీళ్ళను తాగితే దప్పిక పోతుంది

6 నడకగాని ఆరోహణగానీ ఉల్లాసంగా కానసాగించాలి అలసట వచ్చినప్పుడు ఆపి వెయ్యాలి

ఈ చికిత్సలో వ్యక్తి (1) ఎంతదూరం నడవాలి (2) ఎక్కేటప్పుడు ఎన్ని డిగ్రీల కోణంలో ఎక్కాలి (3) ఎంత వేగంతో నిమషానికి ఎన్ని అడుగులు వేస్తూ నడవాలి (4) విరామం ఎప్పుడు ఎంతసేపు తీసుకోవాలి అన్న విషయాలు డాక్టరును అడిగి తెలుసుకోవాలి

అవయవాలు లోపం లేకుండా నని చేస్తున్నప్పుడు, రక్తప్రసరణ సరిగా వున్నప్పుడు రక్తప్రసరణ కొద్దిగా మందంగా ఉన్నప్పుడూ హృదయానికి సంబంధించిన కండరాల పని సక్రమంగా లేనప్పుడు ఎత్తులను ఎక్కేటప్పుడు కోణం 5 డిగ్రీల నుండి 10 డిగ్రీల మధ్య ఉండాలి

ఊపిరితిత్తుల జబ్బులనుకుదర్చడానికి క్షయ పుట్టుపం మొదలైన వ్యాధులను కుదర్చటానికి నాడీవ్యాధులనిదానానికి పాదాలకు సంబంధించిన కీళ్ళ నొప్పుల నివారణకూ వాయు సంచారం, ఆరోహణంను సూచించవచ్చు.

సామర్లకోటలో యువజనోత్సవాలు

సామర్లకోట, డిసెంబరు 23

తూర్పుగోదావరిజిల్లా సామర్లకోట పట్టణ యువజనసంఘం ఆధ్వర్యమున జనవరి 13 వ తేదీనుండి 17 వ తేదీవరకు లేబరు యూనియన్ ఆఫీసు ఆవరణలో యువజనోత్సవాలను జరుపుటకు నిశ్చయించబడినది

రుసుములు చెడుగుడు (ఆటుగుడు) రు 2/- లు త్రాడులాగుట (పేడుగుడు) రు 1/- లు వరుగు (½ మైలు) 50 నయాపైసలు అంగసౌష్టవం 50 నయాపైసలు వెయిట్ లిఫ్టింగ్ 50 నయాపైసలు కుస్తీ రు 1/- లు. నాటిక రు 3/- లు ఏకపాత్రాభినయం రు 1/- లు. చిత్రవేషం 50 నయాపైసలు.

పోటీలలో పాల్గొనువారు 10-1-84 వ తేదీవరకు యువజనసంఘ కార్యదర్శికి లేదిచు యూనియన్ ఆఫీసులో రుసుములు చెల్లించవలెను

వరకట్న దురాచారంపట్ల విద్యార్థుల నిరసన

రాజమండ్రి సభలో పలువురి ప్రసంగాలు: ప్రమాణ పత్రాలపై సంతకాలు

రాజమండ్రి ప్రభుత్వ బేసిక్ విద్యాలయంలో డిసెంబరు 20 వ తేదీన హితకారిణీ సమాజం మానేజరు శ్రీ అంకరాజు శంకరరావు గారి అధ్యక్షతన వరకట్నానికి వ్యతిరేక సభ జరిగింది. శ్రీ సత్తిరాజు నరసింహమూర్తి యమ్ ఎ బి ఇడి సభను ప్రారంభిస్తూ విద్యార్థులు ముందుకువచ్చి కట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకొని సంఘసేవచేయుట ప్రారంభించవలెనని ఉద్బోధించారు

తరువాత శ్రీ పి జి కె మూర్తి యీ విధంగా ప్రసంగించాడు

50 సంవత్సరాలకు పూర్వం మన సంఘంలో వరకట్నాల వద్దతిలేదు జీవితం అనే నొకనునడవుకొనుటకు ధర్మధరణ చేయుటకు స్త్రీ పురుషులిద్దరూ అవసరం. ఇద్దరూకలిస్తేనేకాని మానవజాతి అభివృద్ధి పొందదు సంఘాన్ని క్రమశిక్షణలో పెట్టుటకే వివాహవ్యవస్థ నిర్మించింది. మనలో వివాహం అంటే రెండుకుటుంబాలకు అంటుకట్టుట అన్న మాట, పవిత్రమైన వివాహవ్యవస్థను గురించి చాలా సాహిత్యం ఉంది. దానిని విద్యార్థులు చదివి వారి విజ్ఞానం పెంపొందింపజేసుకోవాలి నీతో సమానమైన నీ సోదరి వివయంలో ఈ దురాచారం చాలా హేయమైనది స్త్రీజాతి ఆర్థిక స్తోమతును మనం పెంచాలి మలబారుదేశంలో ఆడపిల్ల లందరకూ సమాన భాగం పంచిపెడ్తారు మనలోకూడ ఆ మార్పు రావాలి అన్న వసరాలదీనట్లు ఆడపిల్లకు ముప్పైపిల్లు వచ్చాక పెళ్ళిచేస్తే అమె ఏమి సుఖపడుతుంది? ఆడపిల్ల లలో నిస్పృహ బయలుదేరుటవల్ల దుష్ఫలితాలు సంఘంలో వస్తున్నాయి ఈ ధనంవల్ల మానవునిలో నీతి నశిస్తోంది. కారల్ మార్క్సు ఒకచోట వ్రాస్తూ నాకు మనుషుల సృష్టించిన ప్రధమవ్యక్తి మహాపాపి'యని వర్ణించాడు కావున దబ్బుకు బోటుయివ్వకుండా ప్రేమయే ప్రధానముగా పెట్టుకొని విద్యార్థులు ఆదర్శంగా కట్నం లేకుండా వివాహము చేసికొన్నచో ఈ దురాచారము తప్పక అంతరించగలదు

తరువాత సెకండరీగ్రేడ్ విద్యార్థుణి యీ క్రింది విధంగా మాట్లాడింది శ్రీ యమ్ యమ్ కనకదండి: వివాహం చేసుకోవడమంటే వంగాన్ని బలవరచుకోవడ మన్నమాట కట్నానికిగాక మన విద్యార్థులు కన్య ఆరోగ్యానికి, ఆమె సాంప్రదాయానికి మాత్రమే ప్రాధాన్యమివ్వాలి

శ్రీ పెమ్మరాజు నారాయణమూర్తి చదువులో పైమెట్టుకు వెళ్ళికోలంది వేలమీద కట్నం పెంచేస్తున్నారు దీనివల్ల ఆడదానికి ఎంత అన్యాయము చేస్తున్నామో తెలిసికోవాలి ఆడపిల్లలను కన్నతల్లి దండ్రులేగాక మగపిల్లల తండ్రులుకూడ యీ కార్యక్రమంలో సహకరించాలి

శ్రీ యమ్ వి గోపాలాచారి: కట్నాలకు ఆశపడుటవల్ల చాలా కొంపలు నాశనమగుచున్నవి వరకట్నాలను వెంటనే నిషేధించకపోతే సంఘంలో అవినీతికూడా కలుగుతుంది

శ్రీ కె సూర్యనారాయణమూర్తి: విద్యార్థి కట్నం తీసుకొనుటకు ఒప్పుకొంటే వదువు పక్షమువారికి అమ్ముడుపోవుచున్నాడన్నమాట కావున మనకు స్వేచ్ఛ ఎక్కడ నుంది వస్తుంది?

శ్రీ రీ సూర్యనారాయణమూర్తి: "వివాహం అంటే ఒక సువిశాలమైన ప్రపంచాన్ని సృష్టించడానికి దోహదం చేయడమన్నమాట కావున పెద్దలూ పిన్నలూ అందరూ యీ వరకట్న విధానానికి స్వస్తి చెప్పాలి"

కె రామన భాస్కరమంత్రి: 'పెద్దలలో కొంతమంది గడ్డలున్నారు వరకట్నాలు తీసికొన్నవారిమీద కొన్ని కేసులుకూడ పెట్టవలసిన సమయం వచ్చింది కావున ఈ విషయంలో అందరూ తప్పక ప్రవర్తించేయాలి"

శ్రీ పి. చంద్రరావు: కట్నం తీసుకుంటే భార్యలు మనమీద పెత్తనం చెలాయిస్తారు కావున కట్నాలు తీసుకోవటం వెంటనే మానివేయాలి"

శ్రీ ఎ వి సుబ్బారావు: 'మన విద్యార్థులు మన తలిదండ్రులు వెంటనే యీ విషయంలో ఆదరణకు పూనుకోవాలి"

శ్రీ టి కృష్ణమూర్తి: "తల్లిదండ్రులీ విషయంలో వరులకు స్వేచ్ఛనివ్వాలి

శ్రీ యం వెంకటేశ్వరరావు బేసిక్ విద్యార్థులకున్న విద్యార్థి వరకట్నమును ముట్టరాదు.

తరువాత శ్రీ ధూళిపాళ రామకవి యీ విధంగా ప్రసంగించిరి: కన్యాదాత సంతుష్టి పడి వివాహము చేసినచో, వరునికి జయము కలుగును 'ఆత్మా వై పుత్ర నామాసి' అని చెప్పబడివుంది అంటే తానే పుత్రునిరూపంలో భార్య గర్భమ నుండి జన్మిస్తాడు కావున వివాహమునకు డబ్బుతో ముడిపెట్టక వరకట్న నిరాకరణ చేయండి"

తరువాత వారు రచించిన కన్యా విలాపం నుండి పద్యములను చదివి వినిపించిరి

తరువాత శ్రీ పేదిచెర్ల గోపాలకృష్ణమూర్తి యీ విధంగా ప్రసంగించిరి మీ బేసిక్ విద్యార్థులకు గాంధేయ విధానము పరిచయమై ఉండును మీరు ఉపాధ్యాయులు కాబోవుచున్నారు. కావున మీరు ఆదర్శవంతమైన జీవితము గడిపినచో విద్యార్థులలోను, సంఘములోను మార్పును మీరు తీసికొనిరాగలరు వరకట్న దురాచారము యొక్క దుష్ఫలితములను నేను వివరించి చెప్పనక్కర లేదు వరునికి వివాహముచేయక ఎంత కాలము ఆపివేయుదు మో అంతకాలము యిటు కన్య వివాహము కాక నిలచిపోవుచున్నది అదియుగాక రత్నము కొరకు మనము అన్వేషింపవలెను కాని రత్నము మనలను అన్వేషించదుకదా! అని కాళిదాస మహాకవి రఘువంశములో పేర్కొని ఉన్నారు కావున కన్యా రత్నముకు పూర్వమువలె వరుని పక్షమువారే అన్వేషింపవలెను కన్యా దాత వడేపాట్లుచూస్తేమనలో ఎంత సభ్యత ఉన్నదో తేలిపోవుచున్నది కావున మనలో కొన్ని సాంఘిక కట్టుబాట్లు నిర్వర్తించి కట్నం తీసుకొన్నవారు పాపకృత్యము చేసినట్లుగా సంఘంలో భావన ఏర్పడాలి వరకట్నములను తీసికొన్న వివాహములకు వెళ్లకుండ మానివేయవలెను సంఘంలో ఇట్టి దురాచారమును బహిరంగంగా ఎదుర్కొనుట ప్రారంభించగోర్తాను

తరువాత సభాధ్యక్షులు ఈ విధంగా ప్రసంగించిరి

మనము స్వతంత్ర భారత పౌరులమని గుర్తు చుకోవాలి, మన సంఘంలో ఉన్నా యిట్టి దురాచారాల్ని పెంచనే రూపుమాపకపోతే జాతి సిగనించి పోతుంది. ఈ దురాచారాన్నిచూస్తే మనం అసలు మానవులమేనా? అని అనుమానం వస్తుంది. కావున మార్పు చేయవలసినవారు మీబోటి యువకులు. వీరేశలింగంగారు సంఘ సంస్కరణచేసినపుడు విద్యార్థులే వారికి అండగా ఉండేవారు వారు తిరస్కార వివాహాలు మాన్పించి. వితంతు వివాహాలు చేయి చారంటే విద్యార్థులే వారికి వాడి గార్డుగా ఉండేవారు. వారివలె కొంతమంది వ్యక్తులు ఉత్సాహంతో పనిచేస్తే యీ దురాచారం త్వరలో తొలగిపోగలదు

ప్రమాణపత్రములపై యీ క్రింది విద్యార్థులు సంతకాలు చేశారు. (1) యం వేణుగోపాలాచార్యులు (అనపర్తి) (2) కూకుమూరి విజ్రాజు (నిడదవోలు) (3) కె మెకట నుబ్బారావు (పెద్దాపురం) (4) బోతుల చంద్రరావు (పి పాలెం) (5) కె కృష్ణమూరారి (కృష్ణంపాలెం) (6) గద్దె సత్యనారాయణ మూర్తిదొరి (మానేపల్లి) (7) సి. హెచ్ బాబిరాజు (మండపేట) (8) షేక్ అబ్దుల్ సత్తార్ (చిరగాడపల్లి అమలాపురం తాలూకా) (9) పి. వి. పరపి హరిరావు.

శ్రీ గరికిపాటి ప్రకీరయ్యగారి మృతి

దాచేపల్లి, డిసెంబరు 21

గుంటూరు జిల్లా దాచేపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ గరికిపాటి పకీరయ్య అకస్మాత్తుగా ఈ నెల 24 న దనిబోయినారు. వారు 1942 నుంచి పార్టీ సానుభూతి పరులుగా, పార్టీ సత్యంకన్న మిన్నగా విశ్వాసముతో దీక్షతో పార్టీ కార్యక్రమాలలో పనిచేశారు గ్రామములో రజకులను రెచ్చగొట్టినా తమకులమును వ్యతిరేకించి పేదప్రజలకు అన్యాయము జరుగుటం దని పార్టీ నిర్ణయాలను తు చ తప్పనిసరిగా నెరవేర్చినవారు. శ్రీ పకీరయ్య కుటుంబానికి దాచేపల్లి గ్రామ కమ్యూనిస్టు కమిటీ తన సానుభూతి తెలిపింది.

జనవరి 1 వ తేదీ సాయంకాలం 5 గంటలకు విజయవాడ ఏలూరురోడ్డు ఎద, రామమందిరానికెదురుగావున్న మూర్తి స్టుడియో ఆవరణలో శ్రీ కాంత్ అర్ట్ థియేటర్సు తృతీయ వార్షికోత్సవం జరుగుతుంది. శ్రీ కందుకూరి రామభద్రరావు అధ్యక్షత వహిస్తారు

జానకీపురంలో ఆటల పోటీలు

సమితి అధ్యక్షునిచే బహుమతీ ప్రదానం

వైరా డిసెంబరు 26

ఖమ్మంజిల్లా వైరా బ్లాకులోని జానకీపురం గ్రామంలో యీనెల 22 నుండి 26 వరకు మధిర తిరువూరు, నందిగామ తాలూకాలకు సంబంధించిన ఆటలపోటీలు జరిగినవి. ఆయా ప్రాంతాలనుండి 20 చెడుగుడుల జట్టులు 10 బ్యాడ్‌మింటన్ టీములు పోటీలలో పాల్గొన్నవి. గురజాడ యూత్ క్లబ్బువాడు నిర్వహించిన యీ పోటీలలో చెడుగుడువిన్నర్సుగా వైరాటీము, రన్నర్సుగా తల్లాపలేము బ్యాడ్‌మింటన్ విన్నర్సుగా (పైపు) కంభంపాడు టీము, రన్నర్సుగాతల్లాపలేము బ్యాడ్‌మింటన్ (డబుల్సు) విన్నర్సుగా పినపాక టీము రన్నర్సుగా మధిరటీము గెలుపొందినవి ఈ సందర్భంగా ఆఖరు రోజున జరిగిన బహిరంగసభకు శ్రీపాటిబండ్లరామపతిరావుగారుఅధ్యక్షత వహించారు పోటీలలో గెలుపొందిన వారికి వైరా సంస్థాతీసమితి అధ్యక్షులు శ్రీచింతనిప్పునరసయ్య బహుమతులు పంచారు చెడుగుడుఆటలో ప్రత్యేక నైపుణ్యతచూసి ప్రేక్షకుల మన్ననలు పొందిన పూటుకూరు టీములోని శ్రీ సుబ్బారావుకు ప్రత్యేక బహుమతి నొసంగినారు

(పి. వి)

గుంటూరుజిల్లా గ్రంథాలయ మహాసభ

వేటపాలెం డిసెంబరు 23

1984 జనవరి 11, 12 తేదీలలో వేటపాలెంలో 27 వ గుంటూరుజిల్లా గ్రంథాలయ మహాసభ జరుగుతుంది జిల్లాలోని అన్ని గ్రంథాలయములు ప్రతినిధులను పంపాలని ఆహ్వాన సంఘం కోరుతున్నది. ప్రతినిధి రుసుము రూ 2 లు.

మహాసభతో పాటు పుస్తక ప్రదర్శనం గూడ ఏర్పాటు గావింపబడినది. ఇటీవలి మూడు సంవత్సరములలో ప్రచురింపబడిన పుస్తకములను ప్రదర్శనమునకు పంపవలసినదిగా గ్రంథకర్తలను, ప్రచురణ కర్తలను వారు కోరారు.

అదనపు భూమిశిస్తు చట్టం రద్దుచేయాలి బంజర్లను పంపిణీ చేయాలి

సత్యాగ్రహ సన్నాహానికై జిల్లా అఖిలపక్ష సదస్సు జరపాలని గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానాలు

గుంటూరు డిసెంబరు 29

అదనపు శిస్తు వ్యతిరేక సత్యాగ్రహ సందర్భంలో వివిధ రాజకీయ పక్షాలతో సంప్రదింపులు సాగించటానికి ముగ్గురుతో ఒక కమిటీని నియమిస్తూ గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానించింది

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం డిసెంబరు 27 28 తేదీలలో గుంటూరులో జరిగింది 40 మంది సభ్యులు హాజరయ్యారు.

అదనపు భూమి శి

రేడియో

బుధవారం, జనవరి 1
శక 1885 పుష్య 11

విజయవాడ

857.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని - వేంకటేశ్వర (వేంకట పార్వతీశ్వర కవుల రచనలనుండి); 6.55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 చతురంగం 7-30 వయోజనుల 8-00 ఆం. వా; 8-15 దేశభక్తి గేయాలు 8-30 హై. బడి; 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12 30 కార్మికుల కార్యక్రమం; 1-00 మహిళా సమాజం 1-30 సినీగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా; 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకార్యక్రమం 7 30 మ.రిలే 8-30 తి. రిలే; 8-40 శాస్త్రబృందం 8-05 ప్రస్తుతాంశం; 9-00 ఆం.వా; 9-10 ఇండియా అండ్ ది డ్రామగన్; 9-25 మ. జి. మా. ఉ. 9-30 ధి. రిలే; 9-45 సంగీతోత్సవం; 10-30 ఆం వా; 10-35 మ. రిలే; 11-00 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 ఆం: వా: 6-45 భక్తిరంజని - వేంకటేశ్వర (వేంకట పార్వతీశ్వర కవుల రచనలనుండి); 6 55 సూక్తిముక్తావళి; 7-00 తె వా; 7-15 అరబ్. అమృతవల్లి 7-45 బయాన్; 8-00 ఆం వా; 8-15 దేశభక్తి గీతాలు; బృందగానం 8-30 ఆంధ్రా కోకిల సోదరులు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు 1-00 మహిళా సమాజం; 1-30 బయాన్; 1-40 హిం వా 1-50 తె వా 2 00 హై బి రిలే 2 10 ఉ వా; 2-20 హై బి. రిలే; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం వా 6-15 ప్రస్తుతాంశం; 6-20 కన్నడ శ్రోతలకు 7 00 తె. వా; 7-15 అరబ్ ప్రదాన్; 7-30 హై. బి రిలే 8-30 ధి రిలే, 8-45 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9 00 ఆం వా; 9 15 ఉ. వా; 9-30 ధి. రిలే; నాగార్జునసాగర్, ఇండుబానహ్రిన్ (ఎండి); 10-15 హై బి రిలే; 10-30 ఆం వా; 10 35 హై. బి. రిలే; 11-00 సమాప్తి - జనగణమన.

కడప

252.1 మీ (1190 కి.హెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కి.హెర్ట్జ్)

సాయంత్రం 6-00 గంటల నుండి రాత్రి 9-30 గంటల వరకు (హైదరాబాద్ మాత్రమే)

39.43 మీ (8555 కి.హెర్ట్జ్)

ఉదయం: 6 30 హై ఎ. రిలే; 7.45 సమాప్తి

60 12 మీ (4990 కి.హెర్ట్జ్)

8-00 హై. ఎ. రిలే; 9 00 సమాప్తి.

42 02 మీ (7140 కి.హెర్ట్జ్)

మధ్యాహ్నం: 12-30 హై ఎ. రిలే; 2-00 అర్ అమృతవల్లి 2-30 సమాప్తి.

60 12 మీ (4990 కి.హెర్ట్జ్)

సాయంత్రం: 6-00 హై ఎ. రిలే; 6 20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 మ రిలే 8-55 హై. ఎ. రిలే 9-15 ఇండియా అండ్ ది డ్రామగన్; 9-25 విరామ సంగీతం; 9-30మ. రిలే; 11-00సమాప్తి-జనగణమన

మద్రాస్ - బి

211.3 మీ (1420 కి.హెర్ట్జ్)
30 98 మీ (4920 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-40 ఆం. వా; 6-45 మంగళ గానం; 7 00 తె వా; 7-15 వాద్యగోష్ఠి 7-30 మణి తిరువారూరు - రూపకం; 7-45 పెల్లెత్తె; 8-00 ఆం. వా; 8-15 సమాప్తి

211 3 మీ (1420 కి.హెర్ట్జ్)
41 90 మీ (7160 కి.హెర్ట్జ్)

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం; 12-30 సమాప్తి

1-00 కవులు; 1 30 ఆం వా; 1.40 గీతమంజరి; 1.50 తె వా; 2-00 సమాప్తి

211 3 మీ (1420 కి.హెర్ట్జ్)
60 98 మీ (4920 కి.హెర్ట్జ్)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం. వా, 6-05 మ ఎ. రిలే; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6 35 సంగీతోత్సవం; 7-00 తె వా; 7-15 బ్యాండ్ గానం; 7-30 సంగీతోత్సవం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం వా, 9-15 ఇండియా అండ్ ది డ్రామగన్; 9-30 ధి రిలే, 9-45 పాశ్చాత్య సంగీతం; 10-30 ఆం. వా; 10-35 సమాప్తి-జనగణమన

విశాఖపట్నానికి దగ్గరగావున్న పుల్కాపురం గ్రామంలో ఈనెల 25న జరిగిన విశాఖప్రాంతంలోని కార్మికులైన కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం జరిగింది. బాందూమహాసముద్రంలోనికి అమెరికన్ సప్తమ నౌకాదళాన్ని ప్రవేశించనివ్వడం మనదేశరక్షణకోద్దేశ్యకాదనిబుండించారు

దీనివల్ల నెహ్రూ ప్రభుత్వ వైఖరి అంతర్జాతీయ పరువుకు ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలని కూడా కోరారు (పి. పి)

వరంగల్ తాలూకాలో సత్యాగ్రహులుగా ఆరు వందల మంది నమోదు

వరంగల్ డిసెంబరు 27

వరంగల్ తాలూకాలో సుమారు 600 మంది ఆదనపు శిస్తు వ్యతిరేక సత్యాగ్రహంలో పాల్గొనటానికి తమ పేర్లను నమోదు చేయించుకొన్నారు

వరంగల్ తాలూకా వర్ధన్నపేట బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ జనరల్‌బాడీ సమావేశం కొండూరు గ్రామంలో డిసెంబరు 17 వ తేదీన జరిగింది. సమావేశానికి 100 మంది సభ్యులు సానుభూతిపరులు హాజరైనారు. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ తీగల సత్యనారాయణ గారు పాల్గొన్నారు. తర్వాత తడువరి సత్యాగ్రహం చేయాలని నిర్ణయించుకున్నారు. రెండు వందలమంది తమ పేర్లను నమోదు చేయమని బ్లాక్ పార్టీకి తెలిపారు. ఆత్రం కి వేల మందితో శ్రీ బాపబోయిన వెంకయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీమతి అచుట్ల కమలాదేవి (ఆలేరు శాసనసభ్యురాలు) శ్రీ తీగల సత్యనారాయణరావు, శ్రీ మోహన్ రావు (ఖమ్మపురం శాసనసభ్యులు), శ్రీ ఇస్మాయిల్‌గారలు ఉపన్యసించారు. తమ్మడపల్లి బుర్రకథ దళం వారిచే 'గొల్లసుద్దులు' వైజ్ఞానిక ప్రదర్శనలు వగైరాలతదుపరి సభ ముగిసింది.

వరంగల్ తాలూకా మడికొండప్రాంతం కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం 150 మందితో 17 న మడికొండలో జరిగింది. దీనికి రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ సర్వదేవభట్లు రామనారాయణగారు, హాజరయ్యారు. చర్చల తదుపరి ఆదనపుశిస్తు చట్టం, బందరు భూముల బదలాయింపు గురించి సత్యాగ్రహంచేయాలని నిర్ణయించారు. 200 మంది తమ పేర్లను సత్యాగ్రహులుగా నమోదు చేయమని కోరారు 18 న రాత్రి బహిరంగసభ జరిగింది. సభకు శ్రీరామనాథంగారు అధ్యక్షతవహించారు కాలుగువేలమంది హాజరయ్యారు శ్రీయుతులు తెన్నేటి, వానిలాల, పై వి. తె తీగల సత్యనారాయణరావు, పెండ్యాల రాఘవరావు గారులు మరియు వరంగల్‌జిల్లా ప్రఖ్యాత కవి శ్రీ కాళోజి నారాయణరావు మాట్లాడినవి తడువరి తమ్మడపల్లి బుర్రకథ దళంవారిచే 'గొల్లసుద్దులు', వైజ్ఞానిక ప్రదర్శనల తదుపరి సభ ముగిసింది.

వరంగల్‌తాలూకా నంగెం బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం 20 వ తేదీన వడ్లకొండగ్రామంలో 50 మందితో జరిగింది. శ్రీ సత్యనారాయణ హాజరయ్యారు చర్చల తదుపరి సత్యాగ్రహంచేసేటందుకు 100 మంది తమ పేర్లు నమోదు చేసుకోమని కోరారు. రాత్రి బహిరంగసభ 2 వేల మందితో జరిగింది. శ్రీయుతులు సత్యనారాయణ, మోహన్ రావు, గాండ్ల మల్లయ్య టూక్యా గారల ఉపన్యాసాల తదుపరి బుర్రకథ వైజ్ఞానిక ప్రదర్శనల తదుపరి సభ ముగిసింది.

పర్కాల తాలూకా కమ్యూనిస్టు సభ్యుల సానుభూతి పరుల సమావేశం 40 మందితో పర్కాలలో ఈ నెల 22 న జరిగింది. సమావేశానికి సత్యనారాయణ హాజరయ్యారు చర్చల తదుపరి 15 మంది తమ పేర్లు సత్యాగ్రహులుగా నమోదు చేశారు

వరంగల్ ఎట్టూరు కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం 30 మందితో జిల్లా పార్టీ కార్యాలయంలో ఇటీవల జరిగింది రాష్ట్రసమితి సభ్యులు శ్రీ సర్వదేవభట్ల రామనారాయణగారు హాజరయ్యారు చర్చల తదుపరి మెహంగాయిబిక్తా, బోనక్ కోయకూ అందోళన చేయాలని నిర్ణయించుకున్నారు (పి పి)

రాజోలుతాలూకాలో సత్యాగ్రహ సన్నాహం

మల్కాపురం, డిసెంబరు 27

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా విశ్వేశ్వరాయపురం కమ్యూనిస్టులా సమావేశం శ్రీ గుబ్బల శ్రీరాములుగారి అధ్యక్షతను జరిగింది

బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యుల శ్రీ తూపతి వెంకటనర్సయ్యగారు సభలో పాల్గొన్నారు సమావేశంలో కొందరు సభ్యులు సత్యాగ్రహంలో తమ పేర్లను నమోదుచేయించుకొన్నారు

శేకదానుపాలెం కమ్యూనిస్టులా సమావేశంలోకూడా మరికొందరు పేర్లిచ్చారు

సింగరాయకొండలో 'జనతా' నిలుపుదల

నెల్లూరు డిసెంబరు 28

నెల్లూరుజిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్‌లో జనవరి 1 వ తేదీనుండి మద్రాసు ఢిల్లీ జనతారైళ్లు ఆపుటకై నిర్ణయంజరిగింది.

సింగరాయ కొండస్టేషన్ నెల్లూరుజిల్లాలో మూడు తాలూకాలకు సంబంధించినది ఇప్పటికి టి గానీ జనతాగానీ యితర ముఖ్యమయిన ఎక్స్‌ప్రెస్ రైళ్లు బండ్లు ఇరువరకు ఆగుట లేదు దీనికొరకుచాలా కాలంగాఆందోళనచేస్తూ వచ్చారు ఈ విషయమై సెప్టెంబరులో పార్లమెంటు సభ్యులు శ్రీ జి యల్లమందారెడ్డి - కైల్సీ బోర్డు వారిని కలుసుకొని చర్చించి మెమోరాండం ఇచ్చారు వారు సవంబరులో శ్రీ యల్లమందా రెడ్డికి వుత్తరం వ్రాస్తూ 1 1 64 నుండి మద్రాసు ఢిల్లీ జనతా ఆగుతుంది ఏర్పాటు చేస్తున్నామనీ, మూడు నెలల వరకూ చూస్తామనీ దూర ప్రయాణం (240 కి. మీ) పైన టికెట్లు అద్దు కానియవల 'జనతా' ఆపటాన్ని రద్దుచేస్తామని తెలియజేశారు.

జగ్గయ్యపేట డిసెంబరు 27

జగ్గయ్యపేటలో పంచాయతీ నూతన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవము చేశారు సభకు శ్రీ వి ఆర్ జి కె ఎం. ప్రసాద్ అధ్యక్షత వహించారు

శ్రీ యమ్ ఆర్ అప్పారావుగారు వారి వక్తృత్వ ప్రారంభోత్సవం చేశారు. శాసన సభ్యులు శ్రీ గాలేటి వెంకట్రావుగారు కూడా మాట్లాడారు.

నూజివీడు తా॥లో శిస్తు బకాయిలపై తీవ్ర నిర్బంధం

ధాన్యం అమ్ముకొనేవరకు ఆగాలని రైతుసంఘ విజ్ఞప్తి

నూజివీడు డిసెంబరు 28

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ చలపాని జగన్నాధరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

నూజివీడు తాలూకాలో మూడు వంతులు గ్రామాలలో యీ సంవత్సరం వరిపంట పూర్తిగా పోయింది యకరాకు 2 లేక 3 బస్తాలకు మించి పంట వండలేదు కోతలకు ముందు రైతులు రిమిషన్ పిటిషన్‌లు పెట్టినా అధికారులు విచారించలేదు రైతాంగం తమ మనుగడను కాపాడుకోటానికే సతమత మవుతున్నారు గతంలో ఏనాడూ ఎదుగని ఆర్థిక దుస్థితి అనుభవిస్తున్నారు ఇట్టి విషాదకర పరిస్థితుల్లో రెవిన్యూ అధికారులు రైతాంగం నుండి బకాయిలు నిర్బంధంగా వసూలు చేయబూనుకోవటం గర్హనీయం బకాయిలు మొత్తం యీ తాలూకాలో 8 లక్షల రూపాయలుంది ఈ మొత్తాన్ని తక్షణం వసూలు చేసే నిమిత్తం ఉద్దరు అదనపు తహశీలుదార్లతో గూడిన అదనపు సిబ్బందిని నియమించారు ఈ అధికార్లందరు జిల్లాలకు పూనుకుంటారని తెలుస్తూంది. అనేక ప్రాంతాలలో రైతు బింకా కుప్పలు కొట్టలేదు కుప్పలు కొట్టినా వేలాది రైతులకు మిగులు శూన్యం. అందువలన రెవెన్యూ అధికారులు కుప్ప నూర్పుళ్ళు పూర్తయి ధాన్యం అమ్ముకునే వరకు ఆగటం న్యాయం అలాగాక తమకు పైనుండి వత్తిడి వస్తూందనే పేరుతో జప్తులకు సిద్ధపడ వసూళ్లకు పూనుకున్న పక్షంలో రైతాంగంలో అందోళన అణచిడి తీవ్ర రూపం తీసుకుంటుందని ఎచ్చరికలు విప మిస్తాయని హెచ్చరిస్తున్నాము రెవెన్యూ అధికారులు వాస్తవిక దృష్టితో వ్యవహరించ గలరని ఆశిస్తున్నాం. మంత్రుల దయతో తక్షణం యిలాంటి ప్రాంతాలు పర్యటించి, రైతాంగం దుర్భర ఎచ్చరికలను పరిశీలించమని, తమ నిర్బంధ వసూళ్ళ విధానాన్ని మార్చుకోవాలని కోరుతున్నాం

రైతుల ఫిర్యాదున్నా పట్వారీగా అదే వ్యక్తి నియామకం

వరంగల్ డిసెంబరు 28

వరంగల్‌జిల్లా ముల్గుతాలూకా అప్పాపురం బొకారం, మదనపల్లి జగ్గన్నగూడెం, వత్తిపల్లి అన్నంపల్లి గ్రామాలకు గుమాస్తా పట్వారీ శ్రీ నర్సయ్య బాలయిదు సంవత్సరాలనుంచి పనిచేస్తున్నాడు ఈ గ్రామాల రైతులు ఈ యన పందాలు పుచ్చుకుంటున్నాడనీ, రికార్డులు తప్పుగా వ్రాస్తున్నాడనీ రసీదులు ఇవ్వడనీ వగైరా ఆరోపణలతో ముల్గుర తహసీల్దారు కుమహజరు పెట్టుకొన్నారు సవంబరు 24 న రెవిన్యూ మంత్రికి, కలెక్టరుకు దాని కాపీలుపంపారు రికార్డును గల్లంతు చేశాడనే నేరంపై మహబూబ్‌అబాద్‌తాలూకా డిప్యూటీ కలెక్టరు ఈయనను లోగడ సస్పెండుచేసియున్నారు.

ఇతని అన్యాయాలను గురించి రైతుల ఆందోళన సాగుతున్నారు వెంటనే విచారణ జరిపి ఇతన్ని పదవినుంచి తొలగించాలని రైతులు కోరుతున్నారు (పి పి)

శ్రీకాకుళంజిల్లా తీరప్రాంతంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

కాశీబుగ్గ సమితి ప్రజా ప్రతినిధుల సభ ఖండన

ధర్మపురం డిసెంబరు 28

శ్రీకాకుళంజిల్లా కాశీబుగ్గ సమితికి చెందిన తీరప్రాంత సంక్షేమసంఘం అధ్వర్యాన బైఎల్లి గ్రామంలో సభ జరిగింది సభకు శ్రీ గురయ్య నాయుడుగారధ్యక్షత వహించారు పదిహేను గ్రామాలకు చెందిన పెద్దలు, ప్రజాసేవకులు ఈ సభకు హాజరైనారు

తీరప్రాంతాభివృద్ధానం ప్రాంతాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా జేసిన ప్రభుత్వవైఖరిని వక్తలు తీవ్రంగా నిరసించారు. ఈ ప్రాంతాభివృద్ధికి ఒక గొప్ప పథకాన్ని నిర్మించాలని వాక్కి చెప్పారు

సభలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు

జీడి కోటలు విస్తారంగాపున్న యీ ప్రాంతంలో జీడిపిక్కల పరిశ్రమను స్థాపించాలి

మత్స్య పారిశ్రామికులకు రక్షణ కల్పించి, మత్స్య పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం పూనుకోవాలి

పేద రైతాంగాన్ని నాశనం చేసే అధిక శిస్తులను తక్షణం తొలగించి రైతులపైబడ్డ భారాన్ని పెద్ద పెద్ద కోటీశ్వరులపైన ఎత్తేటట్టు చేయాలి అలా చేయనందే ప్రభుత్వం చెబుతున్న సోషలిజం చేకూరగలదు

వెనుకబడివున్న యీ ప్రాంతమనగల ఒక రోడ్డు నేటికి 22 సంవత్సరములనుండి

శ్రీ వై. గోపాలస్వామి

టీచర్సు యూనియన్ నూతన కార్యవర్గం

తాడేపల్లిగూడెం డిసెంబరు 28

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది దీర్ఘచర్చలనంతరం. వివిధ భావాలుగల ఉపాధ్యాయులు, అన్నితరగతులకు, జిల్లాలకు ప్రాతినిధ్యం వహించగల కార్యవర్గం ఏర్పాటుగాను సామరస్యం ఐక్యతా ప్రాతిపదికలతో ఈ ఎన్నికలు జరిగాయి

అధ్యక్షులు: శ్రీ డి ఎస్ సుబ్రహ్మణ్యం, ఎం ఎల్ సి కార్యదర్శి: శ్రీ ఏ. శ్రీరామమూర్తి ఎం ఎల్ సి ఉపాధ్యక్షులు: శ్రీ కె రాజబాబయ్య శ్రీ టి భీమసేనరావు సహాయ కార్యదర్శులు: శ్రీ వి పార్వతీశం, శ్రీ కె సుందరరాజారావు

రాష్ట్రం మొత్తం మీద సభలకు హాజరైన 2 వేల మందికి పైగా ప్రతినిధులు సమైక్యతా భావాన్ని ఈ ఎన్నికల ద్వారా ఏకగ్రీవంగా ప్రదర్శించారు వివిధ జిల్లా గిడ్డలనుంచి ఇద్దరు చొప్పున కార్యవర్గ సభ్యులను తీసుకొంటారు

మహాసభలను ఎత్తివేయ గోదావరిజిల్లాకు మహాసభలను ఆహ్వానించిన జిల్లా టీచర్సు గిల్డు అధ్యక్షులు శ్రీ చేత్రోలు లక్ష్మణరావు, కార్యదర్శి శ్రీ పి వి. సుబ్బరాజు, ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ వై గోపాలస్వామిగార్లకు ప్రతినిధులు అనేకమంది అభినందనలు తెలిపారు సభ ముగిసే ముందు ఉపాధ్యాయ కాసనసంఘపు సభ్యులకు అదర్శ ఉపాధ్యాయులుగా పేరుపొందిన బహుమతులు పొందిన ఉపాధ్యాయులకు మంత్రి శ్రీ జెన్నారెడ్డిగారి సమక్షంలో సన్మానం జరిగింది.

మహాసభలకు ప్రధానంగా ఉపాధ్యాయులు,

పాల్తేరులో బహిరంగసభ

పాయకరావుపేట, డిసెంబరు 26

విశాఖజిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని పాల్తేరుగ్రామంలో పెద్దబహిరంగ సభ జరిగింది సభకు శ్రీ డి అచ్యుతందొర గారు అధ్యక్షత వహించారు

కాసనసభ్యులు శ్రీ మండే పి శ్రీ యత్రి మాట్లాడుతూ అదనపు భూమిశిస్తు చట్టాన్ని పునసంహరింపజేయడానికి ప్రభుత్వ ఆదాయం పెరగడానికి ప్రతిపక్షం చేసిన సూచనలన్నిటిని ప్రభుత్వం ఎలా మార్గంగా వ్యతిరేకించిందీ వివరించారు

విశాఖజిల్లాలో అనేక తాలూకాల్లో వర్షాభావం వలన వరదలవలన పంటలు పూర్తిగా దెబ్బ తిని సామాన్య ప్రజలు కడుపు నిండింపులకు గురి అయినప్పటికి ప్రభుత్వంవారు ఆ పనులు యింకనవరకు ప్రారంభించక ఆలస్యం చేస్తూ చాక తిరిలను నేటివరకు గ్రామాల్లో పెట్టని ప్రభుత్వవిధానాలను అయన తీవ్రంగా విమర్శించారు

బ్లాకు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నర్సా అప్పారావుగారు ప్రసంగిస్తూ రైతాంగం అంతా అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా జరిగే సత్యాగ్రహ పోరాటాన్ని బలపరచాలని కోరారు

ఉండవల్లిలో బహిరంగసభ

ఉండవల్లి డిసెంబరు 26

గుంటూరు తాలూకా ఉండవలిలో గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈ నెల 21 న బహిరంగ సభజరిగింది. గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కళ్ళం ప్రకాశరెడ్డి నాయకులను వరదయం చేశారు. కాసనసభ సభ్యులు శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణగారు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులపట్ల వివిధమైన వైఖరి కలిగి యున్నదీ భూమిశిస్తు గత 16 సంవత్సరముల నుండి సర్‌ఛార్జి సెస్సులు ఏ విధముగా పెంచనదీ తెలిపారు ప్రతిపక్షం అదనపుశిస్తు రద్దుకై ఏ విధముగా కృషిచేసిందీ ఆయన వివరించారు.

తర్వాత బ్లాక్‌కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యగారుమాట్లాడినారు బహిరంగసభ తరువాత కోసూరి వున్నయ్యగారిచే అప్పునని తీర్థయాత్ర హరికథ చెప్పబడింది

విద్యాబిమానులు విరాళాలు యిచ్చారు వట్టను గోదావరిజిల్లా జిల్లా పరిషత్ నిధినుంచి సభ లకై వేయిరూపాయలను అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీరుగారు యిచ్చారు దాదాపు 600 రూపాయలుమించిన ప్రింటింగ్. పేపరు ఖర్చును వెంకట్రామాఅండుకో అధినాయకులు శ్రీ తుంగర వెంకట్రామయ్యగారు భరించి సభ లకు సహకరించారు (పి పి.)

కొత్తగూడెం డివిజన్‌లో అబ్కారీ కంట్రాక్టర్ల గుండా చర్యలు

అర్యా

ఖమ్మంజిల్లా కొత్తగూడెం డివిజనులో అబ్కారీ కంట్రాక్టర్లు గ్రామాలపై దాడులు చేసి ప్రజలను బీభత్సపరచటం, ఇందుకు స్థానిక అబ్కారీ అధికారులు వత్తాసు ఇవ్వటం చూస్తూంటే నైజాం కాలంనాటి రజాకార్ల గుండాదర్బలు గుర్తుకు వస్తున్నాయి ఈ ఖాంసాకాండ పలితంగా అనేకమంది స్త్రీలు అవమానాల పాలయ్యారు ప్రజలకు కాళ్ళు చేతులు విరిగాయి జల్మానాలుపడ్డాయి జైళ్ళకు పోవటమూ జరుగుచున్నది ముఖ్యంగా కొత్తగూడెం డివిజనులో అబ్కారీ కంట్రాక్టర్లుగా ప్రజలను బీభత్సం చేయటంలో ఎల్లగౌడు బాలగౌడు రామిరెడ్డిగార్ల మస్తాఖ్లు ప్రసిద్ధి కెక్కారు ఇందుకు నిదర్శనంగా గత సంవత్సరము నేను యింటిలో లేనిసందర్భములో నా కుటుంబమే దాడికి గురైంది విచారణ పేరుతో ఈ రోజువరకు అధికారులు కాలయాపన చేస్తున్నారేకాని నేరస్తులపై ఎటువంటి చర్య తీసుకోలేదంటే అడవిప్రాంతాలలో, మారుమూలల గ్రామాల్లో జీవించుచున్న సాధారణ పౌరుని పరిస్థితి ఎంత భయాందోళనగా ఉండో అర్థమవుతుంది.

ఈ అబ్కారీ కంట్రాక్టర్లు దుకాణముల నిర్వహణగాని, తల్లు సారా విక్రయముగాని చట్టబద్ధముగా నిర్వహిస్తున్నట్లు ఒక్కసమయం కూడా కానరాదు ఇందుకు అబ్కారీ అధికారులు ప్రత్యక్షంగానూ మిలాకతో అయ్యారో యీ చర్యలే ఇందుకు నిదర్శనం ఉదహరణకు కొత్తగూడెమే తీసికొందాము ఇక్కడికి బయటి గ్రామాలనుండి ప్రతిరోజూ లారీలపై సరుకులవస్తుంది. అధిక లాభాలకొరకై ఈ కంట్రాక్టరులు అమ్మోనియా మొదలగు పదార్థాలు నీళ్ళు కలిపి విక్రయించుతున్నారు అమ్మోనియా మొదలగు పదార్థాలు తమ అనుయాయిల ఇండ్లవద్ద దాచి ప్రతిరోజు యీ కార్యక్రమము జరుపు తున్నారు ఈ విషయం అబ్కారీ అధికారులకు తెల్పినప్పటికి నోరు మెదపటం జరుగదు ఇందువలన కార్మికులు అనేక వ్యాధులకు గురి అవుతున్నారు.

సారా దుకాణాలు తమకు లాభసాటిగా ఉండే ప్రదేశాలలో ప్రభుత్వ అనుమతి లేక పోయినప్పటికి స్థానిక అబ్కారీ అధికారుల సహకారంతో వీరు అనేకదుకాణములు నడుపుతున్నారు ఈ దుకాణాలలో ప్రభుత్వ అనుమతి పొందిన కొంత ప్రహణాలులేవు దుకాణాలచుట్టూ రహస్యంగాఉండే ఎదంగా కంపౌండు గోడలుగాని తడికెలుగాని లేవు ఇందువలన ఈ దుకాణాలు దురభ్యాసము ప్రోత్సహించే కేంద్రాలుగా తోర్పడుతున్నవి దుకాణములు 24 గంటలు నడుపుచున్నారు ఈ దుకాణములకు లేబరయోక్తు వర్తించట్లుగా నిర్వహించుచున్నారు స్థానికంగా లేబరు ఆఫీసర్లు వున్నప్పటికి వాళ్ళు ఎందుకు శ్రద్ధ వహించుటలేవో అర్థంకావటంలేదు

ఈ కంట్రాక్టర్లు సారాబట్టీలు పట్టుకునే పేరుతో కొంతమంది గూండాలను లారీలు కర్రలతో గ్రామాలకు తీసుకొని వెళ్ళటం గ్రామాలపై దాడులు చేయటం, కోయ లంబాడీ గ్రామాలు పరిసరాల్లో ఉన్నందున ముఖ్యంగా వారి ఇండ్లపై దాడులు లాఠీలతో తీవ్రంగా మోదటం, లంచాలు కాజేయటం, ఇండ్లలో పీ సామాన్లు దొరికినా తీసికొనిపోవటం జరుగుతున్నది ప్రజలు పీ నిముషమున అబ్కారీ గూండాలు దాడులు చేస్తారోనని ఆరచేతుల్లో ప్రాణం పెట్టుకొని జీవించటం జరుగుచున్నది ప్రతిరోజు గ్రామాలపై దాడులు ప్రజలను పట్టుకొని రావటం కొత్తగూడెం పట్టణంలో ఒక ప్రదర్శనంగా తయారైంది తమ ఇండ్లల్లో సామాన్లు బోయినవారు అధికారులకు ఎన్ని మహజర్లు ఇచ్చినప్పటికి ఎటువంటి చర్యా తీసికొనుట లేదు

ప్రభుత్వం వెంటనే యీ చట్ట వ్యతిరేక చర్యలను విచారించుకూ లాభాల పేరుతో కంట్రాక్టర్లు జరుపుచున్న అరాజక అశాంతి పరిస్థితులను అరికట్టగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
కె బుచ్చయ్య ఎం ఎల్ ఏ

నిడదవోలు - కాకినాడ ప్యాసింజర్‌ను ఎత్తివేయరాదు

అర్యా,

20-12-63 తేదీన తాడేపల్లి గూడెంనుండి కాకినాడ వరకు ఈ క్రింద నెంబర్లుగల లోకల్ ట్రైన్సు అమ్మకములు తెలుపమని స్టేషన్ మాస్టర్లకు టెలిగ్రాములు పంపారు దానికి కారణము అమ్మకం తక్కువగా వుంది రాబడి లేదు అనే సాకుతో వున్న ఐదు ఎత్తివేయ దానికి మాత్రమే వారు తీసివేయదలచిన బండ్ల నెం 421 తాడేపల్లిగూడెం-కాకినాడ 422 కాకినాడ-తాడేపల్లిగూడెం నెం 423 నిడదవోలు కాకినాడ నెం. 324 కాకినాడ - నిడదవోలు బండ్లు పై బండ్లలో 421 422 నెంబరు తీసివేసినందువల్ల ఎవరికీ యిబ్బంది లేదు అయితే ముఖ్యంగా 423 నెంబరుగల బండి ఉదయం నిడదవోలు నుండి గం 6-30 లకు బయలుదేరి 11 గంటలకు కాకినాడ చేరుతుంది ఈ బండిలో రాజమండ్రి దువ్వనుకు వెడుగు కూలీగాయలు రైల్వే వారికి ఇతర వ్యాపార పనులకు నరసాపురం దగ్గర నుండి వచ్చే ప్యాసింజరుకు అంతా వెడతారు, అలాగే రాజమండ్రి నుండి కాకినాడ వరకు గల స్టేషన్లనుండి వెళ్ళే ప్యాసింజరుకు ఈ 423 తప్పితే మధ్యాహ్నం 2½ గంటలకు 47 ప్యాసింజరు తప్ప గత్యంతరంలేదు తనుక 423 ప్యాసింజరు ఏ పరిస్థితిలోనూ ఎత్తివేయ దానికి వీలులేదని ప్రజలందరు అభిప్రాయ పడుతున్నారు ఎత్తివేత కార్యక్రమము జనవరి 1 నుండి అమలు జరుపుతారని అనుకొంటున్నారు కావున రైల్వే అధికారులు ప్రజల సౌకర్యము దృష్టిలో వుంచుకొని 423 ప్యాసింజరు యథాతథంగా నడుపుతారని ఆశిస్తున్నాను ఇట్లు

కుందుల వెంకట్రావు, మల్లవరం
కొప్పాడు తాలూకా.

జనగామ ఆస్పత్రిలో పెన్సిలిన్ ఇంజెక్షన్ కొరత

అర్యా

వరంగల్ జిల్లా జనగామ తాలూకా కర్పపల్లి గ్రామములో రెండుగ్రూపుల మధ్యతగాదా జరగటంలో కొంతమంది కమ్యూనిస్టు కార్యకర్తలకు గాయాలు తగిలినవి అందులోఒకరైన మినుకూరు వెంకట్రామ నర్సింహారెడ్డిగారు తలపై దెబ్బలుతగిలి పెద్ద గాయమై రాధనము యిండగా నేను డాక్టరును కలసి పెన్సిలిన్స్ ఏమైనాఅవసరముంటేమాదమనిచెప్పగా అసలు పెన్సిలిన్ ఇంజక్షనులు లేక రెండు రోజులు దాటినా ఇంతవరకు సంపలేదని అయన తెలియజేశారు

అసెంబ్లీలో ఆరోగ్యశాఖామంత్రిగా నువ్వుల అధ్వాన్నపరిస్థితి చర్చకు వచ్చినప్పుడు బడ్జెటులో కేటాయించిన మొత్తాలు మేరకు ఉపయోగించుటక ముందిగి పోతున్నవన్నారు వాస్తవంగా ఈరోజు అనేక మందుల కన్నా పెన్సిలిన్స్ చాల అవసరం. అలాంటి మందుకూడా జనగాంలాంటి ముఖ్యమైన అనుపత్రిలో లేకపోవడం దారుణం బడ్జెట్‌లో ఎంత పెద్దమొత్తాలు కేటాయించినా కంపెనీవారు సకాలంలో సప్లయి చేయకపోతే కేటాయించిన మొత్తం మురిగిపోక మరేమౌతుంది?

డాక్టర్లుంటే మందు లుండవు దవాఖానాలుంటే డాక్టర్లుండరు ఇదంతా అమోమయ

కాంగ్రెసు-కమ్యూనిస్టులఐక్యత దేశానికి ప్రమాదమని జనసంఘ నాయకుని ప్రసంగం

అహ్మదాబాద్ డిసెంబరు 29

కమ్యూనిస్టు - కాంగ్రెసు ఐక్యతవల్ల దేశానికి ఏర్పడ్డ ముప్పును తొలగించడానికి జాతీయశక్తులన్నీ ఐక్యం కావాలని భారతీయ జనసంఘ్ అధ్యక్షులు శ్రీ దేవప్రసాద్ ఘోష్ అన్నారు

'ఆనస్థం ఏమాత్రం తగదు కారు మేఘాలు రమ్ముకోకముందే మనం మేల్కొనాలి అని అన్నారు

కేంద్రీకృత కార్యాచరణకు ఆయన రెండు అంశాలుగల కార్యక్రమాన్ని సూచించారు

1 జాతీయ పార్టీలన్నీకలిసి శాసనసభలలోనూ బయటా కలిసి పనిచేయటం

2 కాంగ్రెసు విజయం పొందకుండా ఉండేందుకు ఈ పార్టీలు ఓట్లు చీలకుండా పరస్పర అంగీకారం కుదుర్చుకోవటం.

చైనాదురాక్రమణవల్లకమ్యూనిస్టులు ప్రజల నుండి చాలవరకు వేర్పడిపోయారని ఆయన అన్నారు ఇక వారు తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి నెహ్రూయే తమ రక్షకుడని ఆయనబట్టూ తిరుగుతున్నారని అన్నారు

నెహ్రూ కూడా ప్రజల దృష్టినుండి మరుగు పడకుండా వారిని ఎలాగయినా రక్షించడానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు

చైనా దురాక్రమణ విషయంలో నెహ్రూ కాలయాపనం చేస్తున్నారని ఆరోపించారు, గంభీరం ఉపన్యాసాలు మినహా చైనాను నవెక్కు గొట్టడంలో ఏమీ చురుకుదనం కనబడటంలేదని అన్నారు

1949లో కాశ్మీర్‌లో ఒకభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నప్పుడుపలేనే కాలంగడిస్తే చైనా ఆక్రమణ విషయాన్ని ప్రజలు మర్చిపోతారని ఆయన భావిస్తున్నారని అన్నారు

అక్రమిత కాశ్మీర్‌ను విముక్తి చేయాలనేది ప్రజావాంఛయినా నెహ్రూ ప్రభుత్వం ఆ పని చేయగలదని ప్రజలు ఆశించటంలేదు ఇక చేయగలిగిందల్లా మిగిలిన కాశ్మీర్‌ను దేశంలో విలీనం చేయటమేనని అన్నారు

గత సంవత్సరం జరిగిన సంప్రతింపులవల్ల తమ భవిష్యత్తు ఏమిటని కాశ్మీర్ ప్రజలు భయపడుతున్నారు అందువల్ల ఈ విషయంలో ఒక నిర్దిష్టమయిన అంతిమ నిర్ణయం అవసరం అన్నారు.

ప్రజాస్వామిక-సోషలిజంపై దుమ్మెత్తి పోయడానికి ఆయన ఎక్కువ కాలాన్ని వినియోగించారు

ప్రజాస్వామ్యం - సోషలిజం లో ఒకదాని పరనన మరొకటి ఉండలేదని ఆయన వాదించారు ప్రజాస్వామిక సోషలిజాన్ని గురించి ఎంతతక్కువ మాట్లాడితే అంతమంచిదన్నారు తూర్పు యూరప్‌దేశాలలో మాదిరి వ్యవస్థను నెలకొల్పాలని అనుకుంటే, ఆ విషయాన్ని నెహ్రూ, ఆయన అనుచరులు స్పష్టంగాచెప్పితే మంచిది అలా చెప్పటం గౌరవదాయకం కూడా

పంచవర్ష ప్రణాళికలు ఒక హంగుగా మాత్రం తయారయ్యాయి ప్రపంచం నాల్గు చెరగులనుండి అప్పులు తేవటం జరుగుతున్నది యావత్తు దేశ భవిష్యత్తును తాకట్టు పెట్టడం జరుగుతున్నది నిరుద్యోగం పెరుగుతున్నది ధనవంతులు మరింత ధనవంతులవుతుంటే పేదలు నిరుపేద లవుతున్నారు అని ఆయన అన్నారు

ఇందిరాగాంధి తిరుగుప్రయాణం

అడ్డిస్‌అబాబా డిసెంబరు 29

ఇథియోపియా దేశంలో నాలుగు రోజుల పాటు అధికార పర్యటన జరిపిన అనంతరం శ్రీమతి ఇందిరా గాంధి నేడు యిక్కడనుంచి స్వదేశం బయలుదేరారు

భారత్‌కు బయలుదేరే ముందు ఆమె ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీతో సంభాషించారు ఆమె పాత్రికేయులతో జరిపిన ఒక గోష్ఠిలో తన యీ సంభాషణలను ప్రస్తావించి భారత్-ఇథియోపియా దేశాలు రెండింటికి తరచుగా రాజకీయ సాంఘిక ఆర్థిక రంగాలన్నిటిలోనూ తరచు ఒకే రకమైన సమస్యలు ఎదురౌతున్నవని చెప్పారు.

ఆదేశంలో నివసిస్తున్న వేలాదిభారతీయులు ఇథియోపియా అభ్యుదయానికి తోడ్పడాలని ఆమె వాంఛను చెప్పారు

ఆమె యిక్కడ గడిపిన నాలుగు రోజుల్లోనూ మహాత్మా గాంధీ స్మారక అనువత్రినీ, హర్రార్ సైనిక ఎకాడమీ అనే సంస్థనూ భారత్ సహాయంతో అక్కాడ్ అనే చోట నిర్మించిన ఒక బొగ్గు మిల్లును సందర్శించారు

ఈ పర్యటనలో, భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి దినేష్ సింగ్ ఆమె వెంట వున్నారు.

శ్రీమతి గాంధీ ఆస్కార్, ఏడెన్ నగరాల గుండా ఢిల్లీ వస్తారు

మద్యనిషేధానికి సర్వోదయ సభ సమర్థన

సర్వోదయపురి, డిసెంబరు 20

మద్యపానంపై సంపూర్ణంగా నిషేధం అమలు జరగాలని యిటీవల హైద్రాబాద్‌లో జరిగిన మద్యపాన నిషేధ కార్యకర్తల సమావేశం చేసిన తీర్మానాన్ని ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న సర్వోదయసమ్మేళనం 15వవార్షిక సభ సమర్థించింది

గ్రామదాన్ భూదీ సహకార ఉద్యమాలను పంచాయతీ రాజ్య వ్యవస్థతో సమ్మిళితం చేయాలని సర్వసేవా సంఘం చేసిన మరో తీర్మానమును కూడా మహాసభ ఆమోదించింది

వివిధ రాష్ట్రాలలో కొన్ని ప్రత్యేకజిల్లాలను నిర్ణయించుకొని వాటిలో సర్వోదయ కార్యక్రమాలు అమలుజరిపి, ఫలితాలను అధ్యయనం చేయాలని మహాసభ నిర్ణయించింది

ఈ మహాసభలో పాల్గొంటున్న సర్వోదయ నాయకులు ఆచార్యవినోబాభావే జనవరి 2 వ తేదీన బయలుదేరి పాదయాత్రచేస్తూ ఏప్రిల్ 6 వ తేదీ వరకల్లా సేవాగ్రామ్ చేరాలని నిర్ణయించుకున్నారు

బర్మా విప్లవకారులకు క్షమాదానం గడువు

జనవరి చివరివరకూ పొడిగింపు

రంగూన్, డిసెంబరు 29

బర్మాలో రహస్య జీవితం గడుపుతున్న విప్లవకారులందరికీ తమ ప్రభుత్వం లోగడ ప్రకటించిన క్షమాదానం గడువును 1964 సంవత్సరం జనవరి 31 వ తేదీ వరకూ పొడిగిస్తూ ఎత్తివసమితి అధ్యక్షులు జనరల్ నెవిన్ నిన్న యిక్కడ ఒక ఉత్తర్వు జారీ చేశారు

గతంలో ప్రకటించిన క్షమాదానం వ్యవధి యీ సంవత్సరం జూలై మాసాంతానికే ముగిసింది

మైసూర్ విద్యార్థుల నిరాహార వ్రతం

బెంగుళూరు డిసెంబరు 29

తమ కోర్కెల సాధనకోసం రెండు రోజులుగా రాష్ట్ర శాసన సభాభవనముందు నిరాహారవ్రతం చేస్తున్న నల్గురు విద్యార్థుల తొలి జట్టు నేడు తమ దీక్షను విరమించింది

ఆ వెనువెంటనే మరో నలుగురు విద్యార్థుల రెండవజట్టు వారి స్థానంలో వచ్చిరింది

నగరంలోగా రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు యీనెల 12 వ తేదీ నుండి ఎమ్మె చేస్తున్నారు

ఉల్చి గ్రామంలో బహిరంగ సభ

ఒంగోలు, డిసెంబరు 27

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా పుల్చి గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యాన ఈ నెల 26న బహిరంగసభ జరిగింది బహిరంగ సభకు శ్రీ నన్నపనేని లక్ష్మీనారాయణ గారు అధ్యక్షత వహించారు శ్రీ అన్నమనేని రామస్వామి, శ్రీ సూదనగుంట శింగయ్య ఎం ఎల్ ఏ అమ్మనబ్రోలు తాలుకకమ్యూనిస్టు కమిటీ సభ్యులైన శ్రీ మన్నే వెంకటేశ్వర్లుగారు సర్వాగ్రహ పోరాటాన్ని అందరూ బలపర్చ గోరారు

సభానంతరం ప్రముఖబుర్రకథకులు నాజరు "పలనాటి యుద్ధం బుర్రకథ చెప్పారు

ఇటీవల ఒంగోలు తాలూకా ఉల్చి దేవరంపాడు గుండాయి పాలెంలో అమ్మనబ్రోలు కమ్యూనిస్టుపార్టీ కమిటీ సభ్యులైన శ్రీ మన్నే వెంకటేశ్వర్లుగారు శాఖ సమావేశాలు జరిపారు.

మొరాకో రాజుతో చైనా ప్రధాని చర్చలు

రాబాట్ డిసెంబరు 29

మొరాకోలో పర్యటిస్తున్న చైనా ప్రధాని చౌ-ఎన్-లై మొరాకోరాజు హసేన్‌ను నిన్న రెండు సార్లు కలుసుకొని సంప్రదింపులు జరిపారు

వారిరువురిమధ్య జరిగిన సంభాషణలస్వభావాన్ని గురించి అధికారులు ఏమీ చెప్పలేదు ఈసంభాషణలు సుమారు 3 గంటలపాటు జరిగాయి

ఈ చర్చలలో చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్-యీ మొరాకో ప్రధాని విదేశాంగమంత్రి ఇంకా యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి కొండపై విద్యార్థి శవం

విజయవాడలో దుర్ఘటన

విజయవాడ డిసెంబరు 29

ఇంద్రకీలాద్రి పర్వతంపై గల విఘ్నేశ్వరాలయంఆవరణలో చనిపోయి పడివున్న ఒక విద్యార్థి మృతదేహం నిన్న దేవాలయ అర్చకులు కనుగొనింది

ఈఆలయం కొత్తపేటలోని కొండపై భాలా ఎత్తునవుంది

ఈవిషయాన్ని ఈవేళ పోలీసులకు తెలియచేయగా దర్యాప్తు ప్రారంభించారు

మృతి చెందిన ఆ విద్యార్థి విజయవాడలోని ప్రభుత్వ కళాశాలలో పి యు సి చదువుతున్నాడని మంచి కబడీ ఆటగాడని తెలుస్తున్నది

విజయవాడకు 8 మైళ్ళ దూరమీ పానగల పెనమలూరు అతని స్వగ్రామమని, పేరు చేకూరి సత్యనారాయణ వరప్రసాద్ అని పోలీసులు గ్రహించారు అతను ప్రభుత్వ కళాశాలలో ఎ యు సి చదువుతున్నమాట వాస్తవమేనని కూడా గుర్తించారు వయస్సు 17 సంవత్సరాలు వుంటుంది

అతని ప్రక్కన ఎంబ్రిస్ సీసా ఒకటి పడి వుందని, అందువల్ల దీని ఆత్మహత్యగా అనుమానిస్తున్నామని పోలీసు అధికారి ఒకరు తెలియ జేశారు

ఈ వార్త తెలిసిన వెంటనే ఆ యువకుని తల్లి దండ్రులు బంధువులూ విజయవాడ వచ్చారు

సర్వోదయ ఉద్యమ భవితవ్యం

ఆచార్య వినోబా ఆశాభావం

సర్వోదయపురి డిసెంబరు 29

సర్వోదయ ఉద్యమం భారత దేశానికి మాత్రమే పరిమితం కాదనీ ప్రపంచ వ్యాప్తంగా, మానవు లందరి మధ్య ఉన్నతమైన సఖ్యసంబంధాలను సాధించడానికి కృషి చేయడంద్వారా ఆ ఉద్యమం ప్రపంచ మంతటినీ ఆకర్షించ గలదనీ ఆచార్య వినోబా భావే అఖిలభారత సర్వోదయ సమ్మేళన ముగింపు సందర్భంలో యీ రోజు ఇక్కడ యేర్పాటైన సభలో చెప్పారు.

సర్వోదయ ఉద్యమం అశయాలు ఆచరణ యోగ్యం కావనేవారు తమ తప్పు దిద్దుకుని త్వరలోనే గుర్తించగలరనీ, ప్రపంచమంతటా మానవ సమాజంలో నేడున్న అవలక్షణా లన్నింటినీ జయించ గల శక్తి ఆ ఒక్క ఉద్యమానికే కలదనీ ఆయన చెప్పారు

శ్రీనగర్‌లో పోలీసు కాల్పులు : 12 మంది అరెస్టు

శ్రీనగర్ డిసెంబరు 29

శ్రీనగర్‌లో ఏర్పడిన తీవ్ర వాతావరణంలో నిన్న రెండుచోట్ల పోలీసులు కాల్పులు జరిపినట్లు తత్ఫలితంగా యిరువురు పౌరులు మరణించినట్లు యీరోజు నగరంలో పుకార్లు చెలరేగాయి

ఈ సందర్భంలో నగరమంతా పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు ఆ రెస్టయిన వారిలో పాక్‌అనుకూల పొలిటికల్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు మొహియుద్దీన్ కారా అనేఆయనా షేక్ అబ్దుల్లా బంధువు ఒకరనూ కూడా వున్నట్లు తెలియ వచ్చింది

ప్రవక్త పవిత్రశిరోజు అదృశ్యమైనందుకు శోకసూచకంగా 70 80 వేలమంది ప్రజలు యీరోజు నగరవీధులలో రెండు ఊరేగింపులు జరిపారు

ఒక ఊరేగింపు వెంట నిన్నటి కాల్పుల్లో మరణించినట్లు చెప్పబడుతున్న ఒక వ్యక్తి శవాన్నుంచి మోసుకొని వెళ్ళారు ప్రదర్శకులు మత సంబంధమైన నినాదాలు యిస్తూ సాగిపోయారు

నగరంలో 144 వ సెక్షన్ అమల్లో ఉన్నా అధికారులు యీ రెండు ఊరేగింపులకు ప్రత్యేకంగా అనుమతినిచ్చారు

ఢిల్లీలో పదంతుల ఖండన

కాశ్మీర్‌లోని కిస్తావర్ అనేచోట జియారత్ బైనతోషా అనే మందిరదేవతాన్ని కొందరు నేలమట్టం చేశారంటూ ఢిల్లీలోవ్యాపించిన పుకార్లను కేంద్ర పౌరసంబంధాలశాఖ ఉన్నతాధికారి ఒకరు నేడు ఖండించారు

ఈ ఉద్యోగిని ప్రత్యేకంగా నిన్ననే అక్కడకు పంపారు ఆయన తిరిగి వచ్చి, కిస్తావర్‌లోని పవిత్రస్థలానికి ఎలాంటి హానీ జరగలేదనీ, అచ్చటి పరిస్థితి కూడా ప్రశాంతంగానే వుందనీ ప్రకటించారు

పంజాబుకు కేంద్రం గ్రాంటు

న్యూఢిల్లీ డిసెంబరు 29

1964-65 ఆర్థిక సంవత్సరంలో పంజాబు రాష్ట్రంలోమైనర్ ఇరిగేషన్ పనులనుఅమలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం 90 లక్షల రూపాయలను ఆరాష్ట్రానికిగ్రాంటుగాయిచ్చింది

ఇదివరకు కేటాయించిన 270 లక్షలు గాక దీనిని అదనంగా కేటాయించారు

మలేషియా సైన్యం: రెట్టింపుకుసన్నాహాలు

కౌలాలంపూర్ డిసెంబరు 29

మలేషియా సైనికబలాలను రెట్టింపుజేస్తూ ఆ ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలను నేడు రక్షణమంత్రి అబ్దుల్ రజాక్ పార్లమెంటుకు నివేదించారు

ఈ సంవత్సరం సైనిక ఖర్చులు రూ 23 కోటుకు పైగా అవుతుందని అందనా వేస్తున్నామనీ, అయితే ఇదే చివరి అందనా కాదని ఆయన అన్నారు

ఇండోనీషియా అమిత్ర వర్గాల దృష్ట్యా సైనిక బలాలపెంపుదల అవసర మయ్యిందని ఆయన ప్రభుత్వ చర్యను సమర్థించారు

విదేశీ సైనిక నిపుణులు ఇంకా అవసరమట!

మలేషియా సైన్యానికి చెందిన ఉన్నత అధికారులలో ఎక్కువమంది బ్రిటిష్ సైనికాధికారులు వున్నారనీ అయితే ఇంకా విదేశీ సైనిక ప్రవీణులుఅవసరమని ఆయనచెప్పారు

నూతనంగా ఏర్పాటవుతున్న దళాలకు ఆధునాతనమైనఆయుధాలుసమకూర్చుతున్నామని వివరించారు

సింగపూర్ బోర్నియో రాష్ట్రాలలోని ప్రాంతీయ రక్షణ దళాలనుకూడా ఎక్కువ చేస్తామని ఆయన అన్నారు

కాంగ్రెస్ కార్యవర్గం చర్చలు

భువనేశ్వర్ మహాసభ ముసాయిదాలపై

న్యూఢిల్లీ, డిసెంబరు 29

హైదరాబాద్‌లో ఏ ఐ సి సి ఆమోదించిన ప్రజాస్వామ్యం సోషలిజం అనే తీర్మానాన్ని నేడిక్కడ సమావేశమైన కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించటంపాటు చర్చించింది ఈ తీర్మానంపై లేవునూడా చర్చజరుగుతుంది తదనంతరం భువనేశ్వర్ వార్షిక సభలో ప్రవేశపెట్టే ముసాయిదా వ్రాస్తారు

సమావేశ ప్రారంభంలోనే కాంగ్రెస్ కొత్త అధ్యక్షులు శ్రీ కామరాజ్‌నాడార్ భువనేశ్వర్ మహాసభలు 44 గురు సభ్యులతో ఒక సారధ్య సంఘాన్ని ప్రతిపాదించారు

యీ కార్యవర్గం సమావేశంలోనే భువనేశ్వర్ మహాసభ చర్చనీయాంశాల జాబితా రూపొందించ బడుతుంది

ప్రజాస్వామ్యం, సోషలిజం తీర్మానంపై వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు ఆమోదించి ఎంపిన తీర్మానాలనూ సవరణలనూ నేడు చర్చించారు

ఈ చర్చలో పాల్గొన్న శ్రీ కామరాజ్‌నాడార్ యిలాంటి విషయాల్లో వివిధ వైఖరులు తగవని చెప్పినట్లు తెలియ వచ్చింది

కాంగ్రెస్ కార్యవర్గంలో ఖాళీ అయే 7స్థానాలకు ఎన్నిక జరిపించేందుకు సర్వాధికారి కారిగా శ్రీ శేషాన్ ను నియమించారు.

కాంబోడియాపై అంతర్జాతీయ సభ

దక్షిణ వియత్నాం పాల్గొనదట

సైగాన్ డిసెంబరు 29

కాంబోడియా అధినేత సిహనోక్ ప్రతిపాదించిన అంతర్జాతీయ మహాసభలో దక్షిణ వియత్నాం పాల్గొనదని నేడొక అధికార ప్రకటన వెలువడింది

కాంబోడియా ఆశించిన లక్ష్యాలు నెరవేరకపోగా ఆ మహాసభను కమ్యూనిస్టులు తమ స్వప్రయోజనాలకు వినియోగించు కుంటారని నేడు విడుదల చేసిన ఆ ప్రకటనలో ఉంది

కాంబోడియా ప్రతిపాదించబడుతున్న మహాసభలో దక్షిణ వియత్నాం పాల్గొనకపోయినా ఉభయదేశాల మధ్యగల సమస్యలను ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోడానికి తాను సిద్ధమని గతవారంలో కాంబోడియా విదేశాంగమంత్రి సైగాన్ వచ్చినప్పుడు తాను స్పష్టంచేసామని ప్రకటించింది.

కొలంబోలో చేతి బాంబుల ప్రేలుడు

కొలంబో డిసెంబర్ 29

కొలంబో కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే సందర్భంగా నిన్న రాత్రి నగర వీధుల్లోపేరిన పెద్ద జనసందోహంమధ్యఅకస్మాత్తుగా రెండు చేతిబాంబులు ప్రేలాయి

ఫలితంగా ఆ సమూహంలోని 12 గురికి తీవ్రగాయాలు తగిలాయి

గాయపడినవారిలో వత్రికలకు సంబంధించిన ఒక ఫొటోగ్రాఫర్‌కూడా ఉన్నాడు

కొలంబో కార్పొరేషన్‌కునిన్నమధ్యాహ్నం జరిగిన ఒక ఉపఎన్నికలో యునైటెడ్ నేషనల్‌పార్టీ అభ్యర్థి 40 ఓట్ల మెజారిటీతో నెగ్గారు ఈయనతో మరో ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు

సింహళ రేవు కార్మికుల సమ్మె

కొలంబో డిసెంబరు 29

కొలంబో రేవులో గత 55 రోజులుగా సమ్మె చేస్తున్న పనివారికి సానుభూతిగా వచ్చే మంగళవారంనాడు దేశమంతటా వివిధ రేవుల్లో పని చేస్తున్న తమ సభ్యులు 13 వేలమంది ఒక రోజు సమ్మె చేయాలని సిలోన్ మర్చెంట్ యూనియన్ నిన్న తీర్మానించింది

కార్మిక మంత్రి సమ్మెదారుల కోర్కెల గురించి ఒప్పందం కుదుర్చుకోవడానికి యింత వరకూ సంసిద్ధత చూపనందునే తాము విధంగా నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని, ఆ యూనియన్ నాయకులు ప్రకటించారు

తమకంటే హెచ్చు వేతనాలిచ్చి కొలంబో రేవులో శిక్షణనిచ్చిన పౌర ఉద్యోగులను వెంటనే తొలగించాలని డిమాండుచేస్తూ యీ రేవులోని ఉద్యోగులు 1900 మంది గత 55 రోజులుగా సమ్మెచేస్తున్న విషయం పాఠకులెరిగినదే.

కాంబోడియాకు చైనా ప్రథమ మిత్రుడు

సిహనోక్ ప్రకటన

పారిస్, డిసెంబరు 29

స్వతంత్ర తటస్థ కాంబోడియాకు చైనా ప్రప్రథమ స్నేహితుడని ఆ దేశ రాజ్యాధినేత సిహనోక్ అన్నారని నేడు చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఒక సిమెంటు ఫ్యాక్టరీ నిర్మించటంలో తమకు సహాయపడిన చైనా సాంకేతిక నిపుణులను సన్మానించడానికి ఏర్పాటయిన ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన అలా అన్నారని చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

దేశంలో బర్మా చైనా మిత్రులు సహాయం ఉన్నందున థాయిలాండ్ రక్షణ వియత్నాం అమెరికాలు తమపై దాడిచేయలేవని ఆయన చెప్పారని ఆ ప్రకటనలో వుంది.

చైనాయుద్ధోన్మాదదేశంకానీ లేకసామ్రాజ్యవాదదేశంకాదనీ అందువల్లనే చైనా - భారత సరిహద్దు సంఘర్షణసందర్భంలో ఏకపక్ష యుద్ధ విరమణచేసిందని చెప్పారని ఆ సంస్థ ప్రకటించింది

తన ఆర్థికవ్యవస్థను బలపరచు కొనేందుకు చైనా తమకు సహాయ పడుతుందని కూడా ఆయన చెప్పినట్లు ప్రకటించింది

కాంగోకు ఆఫ్రికా దేశాల సైన్యాలు

కాంగో ప్రభుత్వ వ్యతిరేకత

మాస్కో, డిసెంబరు 29

కాంగోలోని బరాస సైనిక బలగాలస్థానే ఆఫ్రికా దేశాల సైన్యాలను ప్రవేశపెట్టాలని ఐరా అధ్యక్షులు సుక్రమా యిటీవల చేసిన ప్రతిపాదనకు తమ ప్రభుత్వం సుముఖంగా లేదని మాస్కోలోని కాంగో రాయబార కార్యాలయ ఉన్నతాధికారి ఒకరు నేడు సోవియట్ విదేశాంగశాఖకు తెలియజేశారు

అధ్యక్షులు సుక్రమా చేస్తున్న ఈ ప్రతిపాదన నాగరక జాతుల సంప్రదాయాలకూ ఆఫ్రికన్ రాజ్యాల ప్రణాళికకు సైతం విరుద్ధంగా వుందని ఆయన అన్నారు

సోవియట్ ప్రధానికి ఆఫ్రికావిద్యార్థులలేఖ

కల్పితమని విదేశాంగశాఖ ఖండన

మాస్కో డిసెంబరు 29

సోవియట్ యూనియన్‌లో ఆఫ్రికాదేశాల విద్యార్థులు తమకు హెచ్చుగా రక్షిణ కల్పించాల్సిందని కోరుతూ సోవియట్ ప్రధానికి ఒక లేఖవ్రాశారనే వివరాలు ప్రచురిత పుకార్లను గురించి తమకు అలాంటి లేఖ విషయం యేదీ తెలియరాలేదని సోవియట్ విదేశాంగశాఖ అధికారి ఒకరు నేడిక్కడ చెప్పారు

ఈ నెల 18 వ తేదీన పూనా విద్యార్థి ఒకతను హత్య చేయబడ్డట్టు చెబుతున్న ఒక సంఘటనను పురస్కరించుకునే వారీ లేఖ వ్రాశారని పుకార్లు వ్యాపించాయి

అమెరికా పౌరహక్కుల బిల్లు విషయంలో జాగు

న్యూయార్క్ డిసెంబర్ 29

తమకు నాగరిక స్వేచ్ఛను కల్పించే పౌరహక్కుల బిల్లును ఆమోదించడం విషయంలో అమెరికా కాంగ్రెసు చేస్తున్న జాగువట్ల నీగ్రో ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడుతున్నదని రంగుశాతుల అభ్యుదయ సమితి కార్యదర్శి రాల్ విల్కిన్స్ నిన్న యిక్కడ ఒక ప్రకటన చేశారు

ఈ బిల్లు విషయంలో జరుగుతున్న జాప్యం పరిణామం నీగ్రో ప్రజలు కాంగ్రెస్‌పై పెట్టుకున్న ఆశలు త్వరితంగా సమసిపోతున్నవని అయిన అన్నారు

1963 లో నీగ్రో ప్రజలు నిర్వహించిన ఉద్యమాన్ని సమీక్షించుచూ ఆయన మాజీ అధ్యక్షులు కెన్నెడీ ప్రస్తుత అధ్యక్షులు జాన్సన్ ఉభయులూ తీసుకున్న గట్టి వైఖరిని అభినందించారు

కాంగ్రెసులోని వివిధ పార్టీలు నీగ్రో సమస్యతో చెలగాటమాడుతున్నవని ఆయన నిరసించారు

ఢిల్లీ రాష్ట్ర సహకార సంఘం లాభాలబాట

కాంగ్రెస్ నాయకుల భాగస్వామ్యం

ఢిల్లీ డిసెంబరు 29

భారత రాజధాని ఢిల్లీలో పౌరుల అవసరాలనిమిత్తం అమ్మడానికై పంచదార బెల్లంవంటి అత్యవసర వస్తువులను లోగడకంటె అత్యధికంగా సరఫరాచేసినా ఇంతకు ముందెన్నడూ లేనంత కొరతను ఇటీవల రాజధాని పౌరులు అనుభవించారు (రాజధాని కోటా నెలకు 60 వేల నుంచి 80 వేల బస్తాలకు పెంచబడింది)

సదుకులు నిర్వహించడం ఢిల్లీ వెలుపల ప్రాంతాలు ఈ వస్తువు దొంగరవాణా మరీ విపరీతంగా పెరిగిపోయింది దోకు వ్యాపారులు తదితర స్వప్రయోజనపరులు అత్యవసర వస్తువులో కృత్రిమంగా కొరతను సృష్టించి వాటి అమ్మకంపై విపరీతమైన లాభాలు సంపాదిస్తూ ఈ అవినీతిధోరణితో యథాప్రకారంగా కుదేలవుతున్నారు

అయితే ఢిల్లీ రాష్ట్ర కేంద్ర సహకారసంఘం బెల్లం అమ్మకంలో లాభాలచేటపై చేసిన అరోపణలు వాస్తవంగా దేశాన్నంతటిని కలవరపరిచింది ఈ సహకార డిపోకు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ నిరసన నాయకుడైన శ్రీ చౌదరి బ్రహ్మప్రకాష్(యం పి)నాయకుడుగాఉన్నాడు

1963 నవంబరులో క్వింటాల్ 13 రు 59లు ప్రకటిత ధరపై ఢిల్లీకి కేటాయించబడిన దాదాపు 1000 టన్నుల బెల్లం కోటాలో 300 టన్నులు ఈ సహకార సంఘానికి కేటాయించబడింది అయితే ఇది క్వింటాల్ 13 85 రూపాయల వంతున అమ్మబడింది

శ్రీ బ్రహ్మప్రకాష్ ఇటీవల లోక్‌సభలో చేసిన ప్రకటన ప్రకారం వ్యాపారపు ఎత్తుగడలో ఒక భాగంగానే ఈ ధర నిర్ణయించ బడింది ఎందువల్లనంటే అదే సమయంలో వేరొక నిండికేట్‌వారు బెల్లం క్వింటాల్ ధరను రు 67 ల వంతున అమ్మకం జరిగింది

ఈ సహకార డిపో అమ్మకం వ్యవహారం ఎంత అప్రతిష్ఠాకరంగా తయారయిందంటే ఈ సమస్యను పార్లమెంటులో వరసే వరసే ప్రస్తావనకు తెచ్చి దాన్ని చర్చించడం వరకూ వెళ్ళింది అలాగే ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ వారు యీ సమస్యను చర్చించింది వాస్తవంగా బెల్లం కొరతకోసాటు సహకార సంఘాలూ కాంగ్రెస్ నాయకులూ లాభాలు గడించడం ప్రజల మనస్సుల్లో పర్యాయ పదాలుగా తయారయినాయి

శ్రీ బ్రహ్మప్రకాష్‌నాయకత్వాన నడుస్తున్న ఈ సహకార డిపో ఒక సహకార సంఘం కావడం వల్ల ఈ డిపో సంపాదిస్తున్న లాభాలను ఎట్టిపట్టు జాతరుచేయకపోవడం జరుగుతుందా లేదా నలుగురిగిల కాంగ్రెస్ నాయకులు ఈ వ్యవహారంలో ఇరుక్కుపోయి ఉన్నందువల్ల ఈ విషయాన్ని పట్టించుకోనవలసిన ప్రజల రక్తహంసాలు పీల్చి వారి దుస్థితిపై లాభాలు సంపాదించడానికి ఒక సహకార సంఘం రూపొందించిన వ్యాపారపు ఎత్తుగడగనుక ఈ విషయాన్ని జాతరుచేయరా అనే ప్రశ్నలు సక్రమంగానే ఉదయించాయి

ధరల సూచీపట్టికలు తయారుచేసి తమ దుకాణాలముందు ప్రదర్శించనందుకు పాపం చిన్న వ్యాపారులు దేశరక్షణ నియమావళి క్రింద అరెస్టు చేయబడ్డారు ఈ సహకార సంఘమూ దానిని నడుపుతున్న కాంగ్రెస్ నాయకులను తప్పిస్తుంగానూ, అంటే అంత సట్లుగా చూస్తారా?

పార్లమెంటు సభ్యులూ ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులూ ఈ విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఈ సహకార సంఘాన్ని కూడా విచారిస్తే దానిపై న్యాయశాస్త్ర బద్ధమైనా వ్యవహారాలరీత్యా చర్యతీసుకొన వలసుంటుందో, దోషులను శిక్షించే విషయంలో కాంగ్రెస్ పెద్దలు రాజకీయంగాకాచ్చే ఒత్తిడిని అనుమతించబోమని విస్పష్టమయిన నిర్ధాన ప్రకటన జరగాలనీ వారంతా కోరుతున్నారు

ఈ విషయంలో ప్రతిపక్షాలు అన్నీ వీకంగా నిలబడ్డాయి. వారంతా కొందరు కాంగ్రెస్ వాదులతో కలసి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, ఆహార మంత్రిత్వశాఖ ఉపమంత్రి కేంద్ర హోంమంత్రి, అలాగే ఢిల్లీ చీఫ్ కమిషనర్‌లమధ్య తీవ్ర బేధాభిప్రాయాలు పొందగలిగారు

దానిపై ఒక కేసు కూడా పెట్టబడింది. అత్యవసర వస్తువుల చట్టంక్రింద ఈ కేసు దర్యాప్తునిమిత్తం స్పెషల్ పోలీసుకు అప్పగింపబడింది

అయితే దోషులపై ఇంతవరకు ఎలాంటి చర్యతీసుకోడానికి ఉద్రమించక పోవడం వల్ల పత్రికలలో ప్రకటించబడిన పేర్లనుబట్టి ఎవరైన ముఖ్యనేరస్తులను వదలివేయడం వల్ల ఇంతకు ముందు ప్రజలు వెలిబుచ్చిన అనుమానాలను అన్నింటిని ఈ కేసు నివృత్తి చేయలేకపోయింది

ఈ సహకార సంఘం బెల్లం అమ్మకం విషయంలో చేసిన పదవుమాలిన పని అంతా ఉల్లంఘనలు నేరాలు వైదుర్యాల ఆరోపణలతోపాటిన ఒక కళగా పుంది దరలను స్థిరీకరించి జేయడానికి కంకణం కట్టుకొన్న ఈ సహకారసంఘమే లాభార్జనకు అవినీతికర అక్రమప్రవర్తనకు దరల కృత్రిమ పెరుగుదలకు చీకటి వ్యాపారానికి పాల్పడి దోషులైనట్లు ఆరోపణకు గురి అయింది

ఉత్తర ప్రదేశ్‌లోని ముజఫర్ నగర్, బారట్‌లలో బెల్లాన్ని వాస్తవంగా క్వింటాల్ 13 40 నుంచి 52 రూపాయల మధ్య కొనడం జరిగింది అయితే రశీదులలోనూ రికార్డులలోనూ కొనుగోలు ధర రు 59 ల వరకు చూపబడింది. బెల్లం రవాణా సందర్భంగా క్వింటాల్ 13 ఏడు నుంచి ఎనిమిది రూపాయల వరకు లెక్కచూపబడ్డా ఈ రవాణా ఖర్చే కూడా వాస్తవం కాదు

ఈ సంఘం చేస్తున్న అక్రమాలను బట్టబయలు చేస్తూ దాని అవినీతికర పద్ధతులపై దాడి తీవ్రమయ్యేసరికి ఈ సంఘానికి సంబంధించిన అధికారులు సరస్పర విరుద్ధమయిన ప్రకటనలు చేయడం మొదలుపెట్టారు.

ఈ సంఘం అధ్యక్షులు శ్రీ బ్రహ్మ ప్రకాష్ (యం పి) డిసెంబరు 6 న లోక్‌సభలోనూ, డిసెంబరు 8 న పత్రికా గోష్ఠిలోనూ చేసిన ప్రకటనలలో బెల్లాన్ని ఎత్తుగడ రీత్యా ఎక్కువ ధరకు అమ్మడానికి హక్కు తనదేనని ప్రకటించగా, ఈ సంఘం డైరెక్టర్లలో ఒకరు ఢిల్లీ మునిసిప

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అబ్‌స్టాక్టు

ఎండోమెంట్సు-ఛారిటబుల్-కృష్ణాజిల్లా-విజయవాడ తాలూకా మరియు పట్టణములోని శ్రీ పాలేపల్లి శ్రీరాములుగారి ధర్మ రామానుజకూటం-అనే నిర్వహణ - చాందూమత మరియు దేవాదాయ ధర్మిక ధర్మత్వ చట్టం 19వ1 లోని అంశములు వర్తింపచేయుచు ప్రాదేశిక నోటిఫికేషను జారీ చెయబడినది

హోం (ఎండోమెంట్సు - I) శాఖ

జి వో యంయస్ నెం 2039 తేది 11-11-1963

దిగువ తెల్పిన విధముగా చదవడమైనది

1 డిప్యూటి కమిషనరు హెచ్ ఆర్ & సి. ఇ (ఆం) డిపార్టుమెంటు విజయవాడ వారినుండి - లెటర్ నెం 277/ఎ తేదీ 28-8-61

2 కమిషనర్ హెచ్ ఆర్ & సి ఇ (ఆం) డిపార్టుమెంటు వారినుండి- లెటర్ నెం 36461/ఎ6/ం తేదీ 18-8-61 మరియు 10-7-1963

3 రెవిన్యూబోర్డునుండి బి పి ఆర్ టి నెం 2963/61 తేదీ 20-7 61

4 కమిషనర్ హెచ్ ఆర్ & ఎ ఇ (ఆం) డిపార్టుమెంటు లెటరు నెం 3616/ఎ6 తేదీ 10-7-1963

ఆర్డరు

దిగువ తెలియజూపబడిన నోటిఫికేషను ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో ప్రకటించబడును

నోటిఫికేషను

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా విజయవాడ ఎన్నాంలోని శ్రీ పాలేపల్లి శ్రీరాములు గారి ధర్మరామానుజకూటం యొక్క ఛారిటబుల్ ఎండోమెంటు నిర్వహణలో దిగువ పెర్కొనబడిన విధముగా అక్రమాలు జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు తెలియ చేయుట వలనను

మరియు పైన తెలియపర్చబడిన ఛారిటబుల్ ఎండోమెంట్‌లో అవసవ్య నిర్వహణ జరిగినదని నమ్మదగిన సరియైన కారణములు ప్రభుత్వము కలిగియుండుట వలనను

మరియు పై ఛారిటబుల్ ఎండోమెంట్ సక్రమ నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) చాందూమత మరియు దేవాదాయ ధర్మకర్తృత్వ చట్టము 19వ1 (Act xix of 1951)లోని అంశములు నిబంధనలన్నియూ దానిక్రింద చేయబడిన రూల్సు అన్నియు అస్వయింపజేయుట అవసరమని భావించుట వలనను

మరియు పై యాక్టు యొక్క సెక్షను 3 యొక్క సబ్‌సెక్షను (1) ద్వారా సంక్రమించిన అధికారము వినియోగించి పై తెలియపర్చబడిన ఛారిటబుల్ ఎండోమెంటుకు పై చట్టములోని అంశములు నిబంధనలు దానిక్రింద చేయబడిన రూల్సునూ ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు వర్తింపచేయుటవలనను

కాబట్టి యిప్పుడు పైనచెప్పబడిన సబ్‌సెక్షన్ (1) యొక్క నిబంధనల ననుసరించి పై తెల్పబడిన ఛారిటబుల్ ఎండోమెంటుకు పై చట్టము దానిక్రింద చేయబడిన రూల్సును వర్తింపచేయుటకు అభ్యంతరములుగల వ్యక్తులు ఈ నోటిఫికేషను ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో ప్రకటించిన తేదీ నుండి రెండు మాసములలోగా వారి అభిప్రాయాలు తెలుపుకోవలయును

పై తెలియజూపబడిన గడువులోగా రెండవ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోం (ఎండోమెంట్సు) శాఖ, హైద్రాబాదువారికి చేరిన విజ్ఞాపనలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే పరిశీలింపబడును

(ఆంధ్రప్రదేశ్ గవర్నరువారిపేరున వారి ఉత్తరువుననుసరించి)

ఎ ఆర్ గోపాలన్,

ప్రభుత్వ సహాయ కార్యదర్శి

/ ట్రూకాపి /

షెడ్యూలు

1. దాతచే ఏర్పరచబడిన ట్రస్టీలు వారి జీవిత పర్యంతము ట్రస్టీలుగా వుండేటట్లు అయితే వారిలో ఎవరైనా మరణించినాగాని లేక ఏకారణముచేతనైనా ఖాళీ ఏర్పడినా అస్థానములను వున్న ట్రస్టీలో మెజారిటీ నిర్ణయాను సారము ఖాళీలను భర్తీ చేయవలయునని వీలునామా సూచిస్తుంది సంస్థానమునిచే నామినేట్ చేయబడిన మొదటి గ్రూపు ట్రస్టీలు తర్వాత పై సూచనప్రకారం దిగువ తెలియపర్చబడినవారు 1949లో ట్రస్టీలుగా అధికారంలోనికి వచ్చారు (1) ఎ సీతారామయ్య (2) పి రామమూర్తి (3) సి. హెచ్ కోటయ్య (4) యస్ జగన్నాథసింహం మరియు (5) యు. కృష్ణారావు. ఈ ట్రస్టీలు దర్మదాతయొక్క అభీష్టముల కనుగుణ్యంగా హుటం ఆస్తును అభివృద్ధి చేయలేదు వైష్ణవ స్థానములను దర్శించుటకు లోబడిన వైష్ణవ కార్యములు చేయలేదు ప్రజలలో వైష్ణవ పరిజ్ఞానము కలిగించుటకు నియమిత కాలములలో ఉపన్యాసములు ఏర్పాటు చేయుటకు పై ట్రస్టీలలో ఏ ఒక్కరూ ప్రయత్నించలేదు

2 పై తెలిపిన ట్రస్టీలందరూ 1949 లో అధికారములోనికి వచ్చిన తరువాత శ్రీ తొండి వెంకటేశ్వరుని గుమాస్తాగను రామానుజకూటంలో వంట చేయుటకు అప్పటికే విజయవాడ పట్టణములోని కొత్తపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయములో వంటమనిషిగావున్న శ్రీ ఎ శ్రీనివాసాచార్యులను వంటమనిషిగను నియమించినారు. ఈగుమస్తాకు 1200/- లు అక్రమ ఎనియోగం చేశారు అప్పటి ట్రస్టీబోర్డు సెక్రటరీగా వున్న దాత యొక్క కుమారుడు అయిన శ్రీ పాలేపల్లి సీతారామయ్యను వంటమనిషి బెదరించికొట్టాడు

3 ట్రస్టీలు వారికున్న మెజారిటీ బలముతో, 1949 లో, మరణ శాసనము వ్రాసినవారి సూచనలకు వ్యతిరేకముగాను దర్మదాత యొక్క కుమారుని యిష్టములేకపోయినా దానికి వ్యతిరేకముగాను, ట్రస్టీలకు వ్యతిరేకముగాను రామానుజకూటము యొక్క సొమ్ము కు 1000/- ను విష్ణుద్వైత సంఘమునకు దానముచేసినారు

4 నల్గురు ట్రస్టీలు (1) పాటిబండ్ల రామమూర్తి (2) ఉదయగిరి కృష్ణారావు (3) శివకోటి లక్ష్మీనరసింహం మరియు (4) చేబ్రోలు కోటయ్య, గుమాస్తా టి వెంకటేశ్వర్లుతోనూ వంటమనిషి ఆర్ శ్రీనివాసాచార్యులతోను ఒక గ్రూపుగా ఏర్పడి అప్పుడు ట్రస్టుబోర్డుకు సెక్రటరీగావున్న దర్మదాతయొక్క కుమారుడు పాలేపల్లి సీతారామయ్యగారి ఎరుక లేకుండానే వారిష్టమొచ్చినట్లు అనేక పనులు చేశారు

5 ఆ పరిస్థితులలో సంస్థానము కుమారుడు పి సీతారామయ్య గుమాస్తాను వంటమనిషిని ఉద్యోగమునుండి తీసివేసి వారి స్థానములో మరి యిద్దరిని నియమించి ప్రతివాదులు అనగా పై తెల్పిన నల్గురు ట్రస్టీలను వారి నిర్వహాంచే మేనేజిమెంటుతో కలుగజేసుకోకుండా సరియైన హద్దులో వుంచునట్లు ఎర్మనెంటు ఇంజక్షను జారీచేయవలసిందిగా విజయవాడ ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్‌కోర్టులో అర్జీ నెం O S No 762/1952 దాఖలు చేసారు

6 పై డిస్ట్రిక్టు మున్సిఫ్ 13—7—1955 న యిచ్చిన తీర్పులో వాది ప్రతివాదులు యిద్దరుకూడ కొంతవరకు అపరాధులే అనియు అయితే సంస్థానకుని కుమారుడు అయిన వాది హామీదారుగా తనకుండే అధికారాలను హక్కులను అతిగా ఎనియోగించుకోవటం జరగటం వల్ల మెజారిటీగావున్నవాడు అని అంగీకరించకపోవటంజరిగింది వాది వారికంటె ఎక్కువఅనురాగి ఆ ఎలితంగా రెండు పరస్పర విరుద్ధ మేనేజిమెంటు లుండుటవల్ల రామానుజకూటం నిర్వహణ ప్రస్తుతం చిక్కుల్లోను అయోమయంగానున్నది అన్నారు ఆ తర్వాత చివరకు ఇంజక్షన్ జారీచేయుటను తిరస్కరించి దావాను కొట్టివేసారు

7 అతర్వాత వెన్వెంటనే మెజారిటీగావున్న పార్టీ రామానుజకూటంను బంధ్కారముగా ఆక్రమించుకుంది అప్పుడు దర్మదాత కుమారుడు రామానుజకూటం పరియు దాని వంట సామగ్రి అంతా యిస్తింప వలసిందిగా పోలీసు అధికారులకు ఒక విటీషన్ జాయింట్ మేజిస్ట్రేటునకు మరో ఎటీషన్‌కు దాఖలు చేసుకున్నారు

8 పైన జరిగిన అన్ని అవవకతవక ఎనువల్ల రామానుజకూటమునకు చెప్పరానంత పెద్ద ఆర్థికనష్టం వాటిల్లినది

9 టి వెంకట నర్సయ్యవంతులు పి సీతారామయ్య టి వెంకటరత్నం గుండ శీతయ్య అనువారలు మొట్టమొదట ట్రస్టీలుగా నియమించబడి 1949 వరకు ఆ పదవులో వున్నారు ఆ తర్వాత ట్రస్టీలయిన పి రామమూర్తి పాలేపల్లి సీతారామయ్య ఉదయగిరి కృష్ణారావు శివకోటి లక్ష్మీనరసింహం, చేబ్రోలు కోటయ్య అనువారలు పై వారి నుండి ట్రస్టును స్వాధీనం చేసుకున్నప్పుడు 1949 వరకునున్న ఎటువంటి అక్కౌంట్లుకూడ తీసుకోలేదు

10 14 12 1900 న సబ్‌కోర్టు వారిచే నియమింపబడిన మేనేజింగ్‌ట్రస్టీ పై ట్రస్టీలయిన పి సీతారామయ్య పి రామమూర్తి చేబ్రోలు కోటయ్య శివకోటి లక్ష్మీనరసింహం ఉదయగిరి కృష్ణారావులు 14-12-1900 నుండి యిప్పటివరకు పై ట్రస్టులోవున్న వారివద్దనుండి అక్కౌంట్లు తీసుకోవటానికి వారిచే ఏమి చర్య తీసుకోలేదు

11 ప్రతి సంవత్సరం ఒక్కొక్కరి రామానుజకూటం యొక్క ఆదాయ వ్యయ లెక్కలు విజయవాడ పట్టణములో కొత్తపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిన ప్రజలు వినునంతటు రికార్డు పూర్వకమైన ఎట్టి ఆధారము లేదు కనీసం కోర్టు వారిచే 1900 లో మేనేజింగ్ ట్రస్టీగా నియమింపబడిన శ్రీ జి రాధాకృష్ణ అర్య అయినా అలా చేయటం జరగలేదు

12 1902 సంవత్సరం ప్రాంతములో ట్రస్టీ సొమ్ము దుర్వినియోగం చేసిన గుమాస్తా టి వెంకటేశ్వర్లు నుండి ఆ సొమ్ము తిరిగి రాబట్టు కొనుటకు ఏ ఒక్క ట్రస్టీయైనా ఉద్యమించలేదు

13 రామానుజ కూటం యొక్క వ్యవహారాలు 1900 నుండి 1900 వరకు చిన్నబోయి అధ్వాన్నముగా పోయాయి దర్మదాత కుమారుడు పి సీతారామయ్య ఒకవైపు - ఆయనకు వ్యతిరేకంగా ఎనిమిది నిరాకరణ చిట్ఠా పై సంతకం ట్రస్టీలు ఒకవైపుగా రెండు ఎక్కువ

లకోనియా నౌక మునక

లిస్బన్ డిశంబరు 29

అట్లాంటిక్ సముద్రంలో అగ్నిప్రమాదానికి గురియైన గ్రీకు నౌక లకోనియాకి బ్రాడ్‌రక తీసుకు వెళుతుండగా మునిగిపోయింది లిస్బన్‌కు 230 మైళ్ళ దూరంలో ఈ ఘటన జరిగింది

కనీసం 91 మంది ప్రయాణీకులు దక్కి పోయినట్టు అందిన వేళారు మరికొంతమంది జాడ తెలియటం లేదు

గుంటూరు కౌన్సిలర్ వైఖరికి సిబ్బంది నిరసన

గుంటూరు డిసెంబరు 29

గుంటూరు మున్సిపల్ ఉద్యోగులపైన ఎబ్బందిపైన మూకవుమ్మడిగా పాత్రధారా లేవీ లేకుండా అవినీతి ఆరోపణలు చేస్తూ పురపాలక సంఘ సమావేశంలో కౌన్సిలర్ శ్రీ చావలి సూర్యనారాయణ తీర్మానం ప్రతిపాదించినందుకు మున్సిపల్ ఉద్యోగులు ఎబ్బంది, మూలమంది నిన్న సాయంత్రం మున్సిపల్ ఆఫీసులో సమావేశపై తమ తీవ్ర నిరసన తెలియజర్చారు

ఈ సమావేశానికి శ్రీ యస్ రామలింగయ్య అధ్యక్షత వహించారు.

మున్సిపల్ ఎబ్బందిని కిందఎర్చాలన్న దురుద్దేశంతో శ్రీ చావలి సూర్యనారాయణ ఇట్టి దర్యకు తలపడ్డారనీ ఎబ్బంది జవాబు చెప్పుకోడానికికూడా వీలులేని కౌన్సిల్ సమావేశంలో రుజువులూ ఆధారాలూ లేకుండా అందరిమీదా ఎబ్బష్ట నేరారోపణలుచేసి అప్రతిష్ట కలిగించే ఇట్టి చర్యలను ఆపు చేయిందఎనందిగా మున్సిపల్ చైర్మన్నీ కమిషనరునూ ఈ సమావేశంవారు కోరారు ఎబ్బందికి పరుపు నష్టం కలిగించిన కౌన్సిలరు శ్రీ సూర్యనారాయణగారిపై చట్టరీత్యా చర్య తీసుకోడానికి అనుమతియివ్వవలసిందిగా కూడా పై అధికారులను కోరారు



The Great Marxist - Leninist N S KHRUSHCHOV on the Burning Problems Facing the World Today- World Peace and Progress of Mankind

THE NATIONAL LIBERATION MOVEMENT
96 Pages 10 nP
Analysis of the national liberation movement at the present state of its development showing the close connection between the anti colonial struggle and the world socialist system and the invaluable guidance and assistance rendered by socialist countries The author points out which way to go for the newly independent nations

TO AVERT WAR, OUR PRIME TASK
192 Pages 20 nP
A brilliant exposition of the balance of forces in the world today and how the Leninist principle of peaceful co existence answers the vital interests of all the peoples of the World.

IMPERIALISM - ENEMY OF THE PEOPLE, ENEMY OF PEACE
128 Pages 15 np
A telling exposure of the predatory nature of imperialism its striving to push the world to the brink of a thermonuclear catastrophe The author shows by lucid analysis that although the nature of imperialism has not changed its potentialities have been curtailed by the mighty forces of socialism capable of thwarting all attempts to push the world into an atomic holocaust

SOCIALISM & COMMUNISM
192 Pages 20 nP
Key problems of construction of communism consolidation of the position and achievement of socialism and peaceful competition of the two socio-economic systems

THE REVOLUTIONARY WORKING CLASS AND THE COMMUNIST MOVEMENT
128 Pages 15 nP.
A masterly analysis of the class struggle to day and the role of the Marxist Leninist Parties (now existing in almost ninety countries with a total membership of over 42 crores) in the battle to overthrow imperialist domination and triumph of socialism

FULL SET 80 nP

Ask your bookseller or get from

VISALAANDHRA PUBLISHING HOUSE
Machavaram Post, VIJAYAWADA - 4

VISALAANDHRA BOOK HOUSE
Sultan Bazaar HYDERABAD

ATMA RAM & SONS,
Ramkot HYDERABAD

N C B H (P) LTD,
6 Nallathambi Street- Mount Road MADRAS

Show Room 16/30 Mount Road MADRAS-2
Branches 10 West Tower Staeet MADURAI
19/27 Big Bazaar Street COIMBATORE

విరుద్ధ మేనేజిమెంటులు వున్నవి ఈ ఎబ్బందులో ట్రస్టీ తరపున వారిపరిపాలిచి వచ్చిన జనము, వారుచేసిన ఖర్చులు వగైరా అడిగి తీసుకోవడం క్రొత్తగా వచ్చిన మేనేజింగ్ ట్రస్టీ సరిపడాధ్యత కాని ఒక్కవిషయంలో కూడ ఆయన ఆ పద్ధతి అనుసరించలేదు

14 1915 నుండి 1950 వరకు సంబంధించిన రికార్డు 27 3-56 తేదీ అక్నాలెడ్జ్‌మెంటు క్రింద శ్రీ జి రాధాకృష్ణ ఆర్యకు స్పెషల్ ఆఫీసరు అప్పగించారు వాటికి సంబంధించిన లెక్కలు ఆడిట్ చేయించి పూర్వపు ట్రస్టీలు చేసిన వ్యయములు చూపి కోర్టువారికి రిపోర్టు చేయటంగాని లేక తానుగావారందరిపుండిగాని వేరువేరుగా ఒక్కొక్కరిపద్దనుండిగాని రావలసిన మొత్తములున్నచో రాబట్టుకొనుటకు తగిన ప్రయత్నములు చేయుట మేనేజింగ్‌ట్రస్టీ కనీస బాధ్యత కాని యీ విధముగా జరుగలేదు

15 పెయిటిల్లు పైభాగము దాదాపు శిథిలంచుచున్నప్పుడు 1949 నుండి 1955 వరకు ట్రస్టీలుగా వున్నవారు కొన్ని మొత్తములు వర్కింగ్ మీన్ గ్రాంట్ అయిన ఇనుము ఉక్కు కాడ దుర్వినియోగం చేశారు నిజముగా ఖర్చు చేయకపోయినా చేసినట్లు కొన్ని మొత్తములు చూపినారు లెస్సీస్ నుండి రహస్య పారితోషకములు రూపొందాయి వాటిని దుర్వినియోగంచేశారు

16 ప్రోగుచేయబడిన మొత్తములు దినవారీవ్యాంకులో మాత్రమే డిపాజిట్ చేయబడ్డారు అవిధముగా ట్రస్టు సొమ్ము నష్టము చేశారు.

17 అదెన్నియూ నిజమైనవికావు నామమాత్రమైనవి లేక తక్కువమొత్తములు

18 ట్రస్టీలు వారిలో వారికున్న స్పర్ధంతో కోర్టు వ్యవహారాలలో ట్రస్టు సొమ్ము పెద్దమొత్తములుగా ఖర్చుపెట్టారు

19 ట్రస్టు సొమ్ము దుర్వినియోగము చేశారని గుమాస్తా శ్రీ టి. వెంకటేశ్వర్లును పబ్లిక్ ట్రస్టులో కాగ్రత్తగా పనిచేయవలసినది పోయి తప్పుగా ప్రవర్తనతో నడచిన వంటమనిషి ఆర్ శ్రీనివాసాచార్యులను లోగడ ట్రస్టీ సెక్రటరీ తొలగించిన ఎమ్మటి ప్రస్తుత ట్రస్టీలు మరియు మేనేజింగ్ ట్రస్టీ ట్రస్టీలోని కలతలకు క్రొంత బాధ్యతగల పై యిద్దరిని తిరిగి కోర్టువారిద్వారా ఆ యా ఉద్యోగాలలో నియమించారు

20 కొంత సంవత్సరాలనుండి అద్దెలు విపరీతముగా పెరిగిపోయిన ఎలితంగా రామానుజ కూటం ఆస్తులున్న నెలకు రు 2000/-లు అద్దె తేరికగా వచ్చే అవకాశం వున్నదా హెచ్చు అద్దె డిమాండ్ చేయకుండానే పాతరేట్లు ప్రకారం నెలకు రు 800/-లకు మాత్రమే మేనేజింగ్ ట్రస్టీచే అద్దె కీయబడినవి

21 దర్మదాత బ్రతికియున్న కాలంలో రామానుజ కూటంలో ఆయన సంస్కృత వారాల నడుపుచూడేవారు. ఆ తర్వాత ట్రస్టీలచే పాఠాల రద్దుచేయబడింది తిరిగి పునఃప్రవర్తింపట జరిగలేదు

22 1910 నుండి 1962 వరకు రామానుజ కూటంయొక్క లెక్కలు ఆడిట్ చేయబడ్డ ఎడలనే ప్రస్తుత ట్రస్టీలు లైబిలిటీస్ సెటిల్ చేయబడినవి

సూపరింటెండెంట్

/ ట్రూకాపి /

చేనేత సంఘ కార్యవర్గ సమావేశం మంగళగిరిలో జనవరి 1 వ తేదీన

విజయవాడ డిసెంబరు 30

ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘ కార్యవర్గ సమావేశం మంగళగిరిలో జనవరి 1 వ తేదీన సమావేశమౌతున్న సందర్భంగా సంఘాధ్యక్షులు శ్రీ మెట్ల వీరయ్య కార్యదర్శి శ్రీకడుపు రాములుగార్లు క్రింది ప్రకటన చేశారు

చేనేత పరిశ్రమకు ఎయోగపడు అన్ని సెక్టర్ల నూళ్ళు ధరలూ వారంవారం పెరిగిపోతున్నవి అంతేగాక నూలుమిల్లు యజమానుల పేరాశవల్ల నాసిరకం నూళ్లు అయిదు చేసి మార్కెట్టులో విక్రయించి చేస్తున్నారు. ఈ కారణాలవలనా అనేకవిధాల ధరలు ఎడతెరపెడగుట వలనా చేనేతవారు తమకు వచ్చే కూలితగ్గిపోయి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు అంతేగాక నిత్యజీవిత వస్తువుల ధరలు పెరిగిన కారణంగా పేద మధ్య తరగతి ప్రజలు గుడ్డ కొనలేక బాధపడుతున్నారు ఈ ప్రభావం ఎప్పటికప్పుడే మార్కెట్టులో కన్పించుచున్నది

మూడవ ప్రణాళిక లక్ష్యంలో చేనేత రంగంలో తయారుచేయవలసిన బట్టనుగూర్చి కబుర్లుచెప్పే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ సమస్యలగూర్చి నోరు మెదపకపోవడం విచారకరం

ఈ పరిస్థితులనుగూర్చి యితర ముఖ్యమైన నిర్మాణ సమస్యలగూర్చి కేంద్ర చేనేత సెస్సు పిలిపీకరణగూర్చి మంగళగిరిలో జనవరి 1 వ తేదీన 9 గంటలకు జరగు ప్రదేశ్ చేనేత సంఘ కార్యవర్గ సమావేశంలో చర్చింపబడుతుంది ఎమోశకానికి ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీకరు హాజరవుతారు కావున కార్యవర్గ సభ్యులందరూ సమావేశ ప్రాముఖ్యమును గమనించి అప్పుడు తప్పకుండా హాజరుకావలసిందిగా కోరుచున్నాము

కైరాన్ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాటం

ఉధృతం చేయాలని పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయం

జలంధర్ డిసెంబరు 30

పంజాబు రాష్ట్రకమ్యూనిస్టుసమితికార్యదర్శివర్గ సమావేశం ఈ నెల 13 14 తేదీలలో జలంధర్‌లో జరిగింది కార్యదర్శివర్గ సభ్యులతో పాటు మాస్టరు హరిసింగ్ బోహన్ సింగ్ జోషులుకూడా రెండవ నాటి సమావేశానికి హాజరయ్యారు

ధరల నిరంతర పెరుగుదల పరిస్థితిని అదుపులో పెట్టడంలో రాష్ట్రప్రభుత్వ సంపూర్ణ వైఫల్యంపట్ల ఈ సమావేశం ప్రగాఢమైన ఆందోళన వెల్లడించింది అసంఖ్యాక బహిరంగ సభలు నిరసన ప్రదర్శనల ద్వారా రాష్ట్ర ప్రజానీకం ఈ పరిస్థితిపట్ల తమ వ్యతిరేకతను నిర్మాణయుతంగా వెల్లడించినట్లు ఈ సమావేశం సంతృప్తి ప్రకటించింది

ఈ సందర్భంగా ధరల నిరంతర పెరుగుదల పరిస్థితిని అరికట్టడంలో ఎటువంటి వైఫల్యానికి సంబంధించిన తక్షణ సమస్యపైనను చర్చించే నిమిత్తం శాసనసభ ప్రత్యేక సమావేశం జరపాలని రాష్ట్ర శాసనసభలో గల కమ్యూనిస్టు పక్షం డిమాండ్ చేసినందుకు కార్యదర్శివర్గ హర్షం తెలియజేసింది రాష్ట్ర శాసనసభలో అన్ని పక్షాలకు చెందిన 60 మంది సభ్యులు బలపరచిన ఈ డిమాండును ముఖ్యమంత్రి కైరాన్ తిరస్కరించినందుకు ఈ సమావేశం ఆయన వైఖరిని తీవ్రంగా గర్హించింది

ప్రభుత్వమే ఆహారధాన్యాలు తదితర జీవితావసర వస్తువుల వ్యాపారాన్ని నిర్వహించాలనే సమస్యపైనా నిత్యమూ పెరుగుతున్న ధరలను అదుపులో పెట్టాలనే సమస్యపైనా ఆందోళనోద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రభుత్వంచే సమర్థవంతమైన చర్యలు తీసుకొనేలా వొత్తిడి చేయడానికై ప్రజాభిప్రాయాన్ని పేరరించాలని కార్యదర్శివర్గం నిర్ణయించింది

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి, ఇటీవల చేర్పడ్డ ఎరికాలపైనా కార్యదర్శివర్గం సమీక్షచేస్తూ కాంగ్రెస్‌లో సంక్షోభం మరింత హెచ్చుగా పెరుగుతున్నట్లు గుర్తించింది రాష్ట్రంలో పెచ్చుపెరుగుతున్న అవినీతి, లంచగొండి తనానికి పరిపాలనలోనూ, కాంగ్రెస్‌సంస్థ వ్యవహారాలలోనూ ముఖ్యమంత్రి కైరాన్ అనుసరిస్తున్న అహంకార పూరితమైన విధానాలకూ రాష్ట్రంలో కొందరు వృద్ధ కాంగ్రెస్ నాయకులు తమ వ్యతిరేకతను ప్రకటిస్తున్నందుకు కార్యదర్శివర్గం హర్షం తెలియజేసింది.

అభివృద్ధినిరోధక శక్తులపాత్ర

అవినీతి లంచగొండితనం దుష్పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం తగదనే అభివృద్ధి నిరోధకశక్తులు, మతవాద పార్టీలతో రాష్ట్రంలో కొందరు తిరుగుబాటు కాంగ్రెసువాదులు చేతులు కలుపుతున్నారనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా కార్యదర్శివర్గం గమనించింది ప్రజలలో కైరాన్‌కు వ్యతిరేకంగా వ్యాపించి వున్న భావాలను తమస్థాయి ఎబ్లిక్ రంగాన్ని పటిష్టం చేయడంవంటి జాతీయ విధానాలను తలక్రిందులు చేయడంకోసం వాడుకోవాలని కొనజూస్తున్నారు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ధరల పెరుగుదలకు బాధ్యులైన దొంగ వ్యాపారులకూ వ్యతిరేకంగా పోరాడ్డానికి ఈ పార్టీలన్నీ ఒకే రంగంగా ముందుకు రాకపోవడంలో ప్రాధాన్యత లేకపోలేదు

తరుగుబాటు కాంగ్రెస్ వాదులలో అత్యధిక భాగమూ అలాగే కాంగ్రెస్ సంస్థలో ఉన్న ప్రజాతంత్ర కాంగ్రెస్ వాదులూ ఎన్ని అభివృద్ధి నిరోధక స్వతంత్రపార్టీ నాయకులైన మహాసీ చెప్పుచేతులో వర్తించే అభివృద్ధి నిరోధక మతవాద పార్టీలు అదే అటలో ఎర కాబోరని కార్యదర్శివర్గం తన అభిప్రాయం ప్రకటించింది

వారంతా ఒకవైపు జాతీయ విధానాలను నిర్భీతిగా బహిరంగంగా బలపరుస్తూ మరో వైపు గుప్త పెట్టుబడిదారీ విధానం ధరల పెరుగుదల వగైరాలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉండుచు వస్తారని భ్రాంతులను జాతీయం చేయాలని ప్రభుత్వమే అహార ధాన్యాల వ్యాపారం నిర్వహించాలని తదితర అభ్యుదయకర దర్యాలను చేపట్టాలని డిమాండ్ చేస్తారని కార్యదర్శివర్గం ఆశిస్తోంది ఈ విధంగా చేయడం ద్వారా వారు రాష్ట్ర రాజకీయాలలో నిష్కల్మషత్వంకోసం తాముజరిపే పోరాటాన్ని బలపరుతారని వేచేనవారు కాగలరని కార్యదర్శివర్గం భావిస్తుంది.

కైరాన్ ముఖ్యమంత్రిగా కొనసాగింపు

శ్రీ కైరాన్‌ను ముఖ్యమంత్రిగా కొనసాగనీయడం కాంగ్రెస్‌లో సంక్షోభం తీవ్రతరం కావడానికి రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక శక్తుల ప్రాబల్యం పెరగడానికి దోహదకారి అవుతున్నదన్న తన అభిప్రాయాన్ని కార్యదర్శివర్గం పునరుద్ఘాటించింది శ్రీ కైరాన్‌ను ఇంకా ఇలాగే ముఖ్యమంత్రిగా కొనసాగనీయడంవల్ల రాష్ట్రంలో అధ్యక్ష పరిపాలన తప్పదనే అపాంత నీయమైన ఎరికాలానికి సైతం దోహదమియ వచ్చని ఈ సమావేశం అభిప్రాయ పడింది.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం కనీసం ఈ దశలోనైనా మేల్కొని ముఖ్యమంత్రి ఎదు నుండి కైరాన్‌ను తొలగించి రాష్ట్రంలో పరిశుద్ధమైన, ఆరోగ్యకరమైన ప్రభుత్వాన్ని యేర్పాటు చేయగల దక్షతగల నాయకునికి పరిపాలనా బాధ్యతను అప్పగించవలుయదని కార్యదర్శి వర్గం ఆశిస్తోంది

ఇప్పటి కెప్పుడో జరగవలసి వున్న మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేసినందుకు ఈ సమావేశం ప్రభుత్వ వైఖరిని మరో తీర్మానములో నిశితంగా విమర్శించింది

మున్సిపల్ పరిపాలనా వ్యవహారాలు చూచే మంత్రివర్యులు ఈ ఎన్నికల వాయిదాపై చేసిన వాదనలు ప్రస్తుత దశలో కాంగ్రెసుపార్టీ ఎన్నికం తీర్పుకు నిలబడ్డానికి సిద్ధంగా లేకపోవడాన్ని కప్పిపుచ్చే సాకులుగా ఈ సమావేశం భావిస్తూ ఆ వాదనలను తిరస్కరించింది ప్రభుత్వం తన ఇష్టానుసారంగా స్థానికసంస్థల ఎన్నికలను వాయిదావేసే అధికారాన్ని కొత్త మున్సిపాలిటీలబిల్లు తొలగించాలని కార్యదర్శి వర్గం డిమాండ్ చేసింది

రష్యన్ నటుడు స్టానిస్లావ్‌స్కీ సంస్మరణ

హైద్రాబాద్ డిసెంబరు 30

మాస్కో ఆర్ట్ థియేటరుకు చెందిన ప్రఖ్యాత కళాకారుడు కాన్‌స్టాన్‌టిన్ స్టానిస్లావ్‌స్కీ 100 వ జన్మదినోత్సవం నేడిక్కడ అనేక సంస్కృతి సంఘాల ఆధ్వర్యాన జరిగింది ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ థియేటర్ అజరామర తరఙ్గాలు ఆంధ్ర ప్రదేశ్ సహా పలు రాష్ట్రాలు పగైరా సంస్థలు పాల్గొన్నాయి

అధ్యక్షత వహించిన శ్రీ ఫజల్ రహమాన్ స్టానిస్లావస్కీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. రష్యన్ నాటకరంగ ఆయన చేసిన సేవను శ్రీ అబ్బూరి రామకృష్ణారావు శ్లాఘించారు. శ్రీమతి లీలా మందరయ్య శ్రీ హెచ్ వి శర్మ శ్రీ యస్ గోపాలమూర్తి, శ్రీ యస్. ఆర్ మంత్రిగారలు ప్రసంగించారు

శ్రీ భక్షీ రాం అతిథులకు స్వాగతం చెప్పారు స్టనిస్లావస్కీ నటనా కౌశల్యాన్ని చూపించే ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది

అరబ్ శిఖరాగ్ర సమావేశం
జనవరి 13 న కైరోలో

కైరో డిసెంబరు 29

ఛోర్దాన్ నదీజలాలను మళ్ళించేందుకు ఇజ్రాయల్ చేస్తున్న ప్రయత్నాలపై చర్చలుజరిపేందుకు అరబ్‌దేశాల శిఖరాగ్ర సమావేశం జనవరి 13 న కైరోలోని అరబ్ లీగు కేంద్రకార్యాలయంలో జరగుతుందని నేడిక్కడ అధికార ప్రకటన చేశారు

అరబ్‌లీగు ఉపప్రధాన కార్యదర్శి నాఫత్ ఈ ప్రకటన చేశారు

జాక్‌పాట్‌విల్లిలో హోటల్ అగ్ని ప్రమాదానికి లోనుకావటంతో 27 మంది తనిపోయారు

మెషీన్ కత్తులు

(జర్మనీ సహకారంతో తయారుచేయబడినవి)

పేపర్ కటింగ్ కత్తులు - షీరింగ్ బ్లేడులు, పొగాకు & సిగరెట్ కత్తులు-బోర్డు మిల్ కత్తులు కర్ర & అగ్గిపెట్టె పరిశ్రమలకు వీనీర్ కత్తులు, పంచదార - టెక్స్‌టైల్-తోళ్ళ పరిశ్రమలకు కత్తులు మరియు

ప్రత్తి జిన్నింగ్ కత్తులు లభించును

దయచేసి సంప్రతించండి

లాల్ డీ ప్రైవేట్ లిమిటెడ్,

న్యూఢిల్లీ - 6.

Pratap L 63

మధురమైన, ఉత్తేజమునిచ్చు ఉత్తమమైన సారాయి, రుచి బాగా తెలిసిన వ్యక్తికి ఇష్టమైనది

బీహైవ్ బ్రాండి

BEEHIVE
THE ASSOC